సాక్షి 24|7 హైదరాబాద్
బుధవారం 23-8-2017

ఐ వాంట్.. రియల్ హ్యాపీనెస్



- హీరో విజయ్ దేవరకొండ

అర్జున్‌రెడ్డి...ఇప్పుడు సిటీలో ఈ మూవీ నేమ్..కాన్సెప్ట్..టీజర్..పోస్టర్స్ అన్నీ సెన్సేషనల్. దీనికి తోడు ఈ మూవీ హీరో విజయ్ దేవరకొండ ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో చేసిన కామెంట్స్ మరింత సంచలనం. అయితే ఇవన్నీ లైట్..జస్ట్ చిల్డ్ యార్...అంటూ విజయ్ ఓ అనాథ గృహంలో పిల్లలతో హాయిగా గడిపేశాడు. తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నాడు. తన ఇన్నర్ ఫీలింగ్స్‌ను బయటపెట్టాడు. అనాథ పిల్లల్ని ఆదరించడం, దిక్కూ మొక్కులేని వారికి అండగా ఉండడం తనకెంతో సంతృప్తినిస్తుందని.. అదే తనకు రియల్ హ్యాపీనెస్ అని చెప్పిన విజయ్ దేవరకొండతో 'సాక్షి' స్పెషల్ ఇంటర్వ్యూ...

- సెంటర్‌స్ప్రెడ్‌లో

ఆదిలాబాద్ పంపిస్తా!



జిల్లా కలెక్టర్ యోగితా రాణా

- పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు
- ఇంజినీరింగ్ పనులపై కలెక్టర్ అసహనం
- తీసుకున్న జీతానికి న్యాయం చేయాలని అధికారులకు తీవ్ర హెచ్చరిక

'నిధులున్నా పనులు చేపట్టేందుకు నిర్లక్ష్యం ఎందుకు?. మీ పనితీరు మార్చుకోండి. లేకుంటే ఆదిలాబాద్‌కు పంపిస్తా' అంటూ కలెక్టర్ యోగితా రాణా ఇంజినీర్లను హెచ్చరించారు. మంగళవారం సర్వశిక్షాభియాన్ ఇంజినీరింగ్ పనుల సమీక్షలో ఆమె అధికారుల పనితీరుపై తీవ్రంగా మండిపడ్డారు. 'తీసుకున్న జీతానికి న్యాయం చేయరా..' అంటూ నిలదీశారు. ఇష్టం లేకుంటే బదిలీ చేయించుకొని వెళ్లిపోండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో▸

ప్రక్షాళన!

- రెవెన్యూ శాఖపై కలెక్టర్ దృష్టి
- తహసీల్దారు ఆఫీసుల పనితీరుపై నిఘా
- ఇక బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలు
- ఆఫీస్ ద్వారానే పాలనా వ్యవహారాలు

6లో▸

మిస్‌మిస...

మిస్ ఇండియా 2017 ఆడిషన్స్ మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. సిటీకి చెందిన పలువురు యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో



ఇక బస్!



- సిటీలో ఆర్టీసీ బస్సుల 'ఉల్లంఘనల'పై ప్రత్యేక దృష్టి
- మొత్తం వెహికల్స్‌లో ఆర్టీసీ బస్సులు 0.07 శాతం
- ప్రమాదాల్లో వీటి వాటా 5.32 శాతం
- చెక్ పెట్టేందుకు పోలీసుల ప్రత్యేక దృష్టి
- గీత దాటితే ఉక్కుపాదం మోపుతున్న వైనం

సిటీలో రోడ్డు ప్రమాదాలు...ట్రాఫిక్ జామ్‌లు...వాహనదారుల ఉల్లంఘనలతో బేజారవుతున్న ప్రజలను సిటీ ఆర్టీసీ బస్సులు కూడా మరింత భయపెడుతున్నాయి. నిర్లక్ష్యపు డ్రైవింగ్...నియమాల అతిక్రమణలు యాక్సిడెంట్స్‌కు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ బస్సుల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు. గీతదాటితే ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. గడిచిన 20 నెలల కాలంలో 5872 కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలు విధించారు..

- వివరాలు 6లో▸

ప్రజల సహకారంతోనే నాలాల విస్తరణ

మేయర్ బొంతు రామ్మోహన్

గచ్చిబౌలి:

ప్రజల సహకారంతోనే నాలాల విస్తరణ సాధ్యమవుతుందని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఇందిరానగర్‌లో మంగళవారం ఆయన నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ముంపు నివారణ చర్యల్లో భాగంగా నాలాల విస్తరణ చేపట్టామని పేర్కొన్నారు. ఇందిరానగర్‌లో 15 అడుగుల మేర నాలా విస్తరణ చేపడితే చాలామంది నష్టపోయే అవకాశం ఉందని స్థానికులు మేయర్‌కు విన్నవించారు. అయితే ఉన్న నాలాను విస్తరించడమా? లేక రహదారి వెంబడి తీసుకెళ్లడమా? అనే అంశంపై స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో చర్చించి తనకు తెలియజేయాలని మేయర్ సూచించారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ కమిషనర్ హరిచందన, ఉప కమిషనర్ మమత, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, ఏసీపీ హరి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరానగర్ నాలాను పరిశీలిస్తున్న మేయర్

డ్రైనేజీ పరిశీలన..

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల పెట్రోల్ పంపు వద్ద ప్రధాన రోడ్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, వి.జగదీశ్వర్‌గౌడ్‌లతో కలిసి మేయర్ మంగళవారం పరిశీలించారు. నల్లగండ్ల హుడా కాలనీ భూగర్భ డ్రైనేజీని తెల్లాపూర్ పంచాయతీ వైపు మళ్లించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. దీనిపై తెల్లాపూర్ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డితోనూ చర్చించారు. డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ కమిషనర్ హరిచందన, డీసీ వి.మమత, ఈఈ సుదర్శన్, డీఈ కిష్టప్ప పాల్గొన్నారు.

రాజా బహదూర్ సేవలు చిరస్మరణీయం



వేంకటరామారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రఘుపతిరెడ్డి తదితరులు

కాచిగూడ: సమాజాభివృద్ధికి, విద్యా వ్యాప్తికి రాజా బహదూర్ వేంకటరామారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాజా బహదూర్ వేంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎడ్ల రఘుపతిరెడ్డి అన్నారు. రాజా బహదూర్ 149వ జయంతి సందర్భంగా మంగళవారం నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలోని వేంకటరామారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంకటరామారెడ్డి నగరంలో పేద విద్యార్థుల కోసం వసతి గృహాలు, మహిళా కళాశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డి, సొసైటీ కార్యదర్శి కుందవరం వెంకటరెడ్డి, ఎం.పాపారెడ్డి, రెడ్డి మహిళా హాస్టల్ కార్యదర్శి పి.స్వరూపారాణి, ఎస్.హనుమారెడ్డి, కె.మట్టారెడ్డి, ఎం.భారతి, ప్రొఫెసర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర

సుల్తాన్‌బజార్: ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్రను తిప్పికొట్టాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్స్ యూనియన్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ ఎస్‌వీవీఎస్ఆర్ శర్మ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మొండి బకాయిలు వసూలు చేసేందుకు కొత్త చట్టాలు చేయాలని కోరారు. బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బ్యాంకుల సంఘాలు ఇచ్చిన ఒక్కరోజు సమ్మె విజయవంతమైందని పేర్కొన్నారు. కోఠిలోని ఎస్‌బీఐ లోకల్ హెడ్ ఆఫీస్ కార్యాలయ ప్రాంగణంలో యూఎఫ్‌బీయూ ఇచ్చిన పిలుపు మేరకు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణతో ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో 10 లక్షల మంది ఉద్యోగులు సమ్మెకు దిగారని, 5వేల బ్రాంచీలు మూతపడ్డాయని చెప్పారు. మొండి బకాయిదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ బ్యాంకులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. కారుణ్య నియామకాలు పునరుద్ధరించాలని, బ్యాంక్ బోర్డులకు ఎంప్లాయ్ డైరెక్టర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్, రమేష్(ఏఐబీఈఏ), క్రాంతి, హర్షవర్ధన్, సుబ్రమణ్యం(ఏఐబీవోసీ), రాధాకృష్ణ (ఎన్‌సీబీఈ) శ్రీరామ్, జనార్దనాచారి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఈ కార్యక్రమానికి బి.ఎస్.రాంబాబు హాజరై ప్రసంగించారు.



మాట్లాడుతున్న శర్మ, సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు



సమ్మె ప్రభావంతో ఖాళీగా కోఠిలోని ఎస్‌బీఐ బ్యాంక్..

మసీదు స్థలాలు పరిరక్షిస్తాం

గోల్కొండ: మసీదు స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహ్మద్ సలీమ్ చెప్పారు. షేక్‌పేట్‌లో వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జాకు గురయ్యాయని, ఓయూ కాలనీలో మసీదుకు కేటాయించిన స్థలాన్ని కాలనీ హౌసింగ్ సొసైటీ విక్రయిస్తోందని స్థానిక ముస్లిం సంఘాల నాయకులు ఆరోపించారు. ఆయా సంఘాల నాయకులు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరిఫ్ సుల్తాన్ వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను మంగళవారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ... వక్ఫ్‌బోర్డు స్థలాలపై సర్వే నిర్వహిస్తున్నామని, కబ్జాకు గురైన వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు. మసీదు స్థలాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, స్థలం స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. జుల్ఫికర్, అమానుల్లా తదితరులున్నారు.



సలీమ్‌ను సత్కరిస్తున్న నాయకులు

సుప్రీం తీర్పుపై హర్షం

హిమాయత్‌నగర్: ట్రిపుల్ తలాక్ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము గౌరవిస్తున్నామని బాలల హక్కుల సంఘం ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు అచ్యుతరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... పురుషాధిక్యత దుర్మార్గానికి స్వస్తి చెప్పేలా దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చాలా మంది మహిళల్లో వెలుగు నింపిందన్నారు. ఆరు నెలల పాటు ఈ ట్రిపుల్ తలాక్‌పై నిషేధం విధించడాన్ని తమ సంఘం స్వాగతిస్తోందన్నారు.

రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి



మాట్లాడుతున్న చెన్నయ్య

ఖైరతాబాద్: ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ సాధ్యం కాదని ఢిల్లీ పెద్దలు తేల్చిచెప్పడం శుభపరిణామమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తోందని చెప్పారు. లక్డీకాపూల్‌లో మంగళవారం నిర్వహించిన మాలమహానాడు రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇకనైనా ఎమ్మార్పీఎస్ తమలో కలిసి రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్లను 25 శాతానికి పెంచాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, జి.రమేష్, ప్రమోద్, రాజ్‌కుమార్, నాగరాజ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి



ట్రోఫీ అందుకుంటున్న జనార్దన్‌రెడ్డి

అమీర్‌పేట: తల్లిదండ్రులు పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రయ్య సూచించారు. అమీర్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారం ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. 50 ఏళ్ల విభాగంలో పోటీపడి గెలిచిన జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి కూడా ఆయన చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. కమిషనర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారుడు చేతన్ ఆనంద్, కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, స్పోర్ట్స్ డైరెక్టర్ ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సహజ గణపయ్య జయహో..!

- 2 లక్షల విగ్రహాలకు రంగులు సిద్ధం
- ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం ఏర్పాట్లు
- హోంసైన్స్ కళాశాల వద్ద విగ్రహాల విక్రయాలు

సాక్షి,సిటీబ్యూరో: మహానగరం స్వచ్ఛత దిశగా పురోగమిస్తోంది. పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమిస్తోంది. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏటేటా పెరుగుతున్న మట్టివిగ్రహాలు, సహజమైన రంగుల వినియోగమే ఇందుకు నిదర్శనం. లక్షలాది మంది నగరవాసులు మట్టిలోని మహత్యాన్ని, ప్రకృతిలోని రంగులను మేళవించుకొని అందంగా ముస్తాబైన బొజ్జగణపయ్యనే ఆరాధిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, సింథటిక్ రంగుల స్థానంలో తొమ్మిదేళ్ల క్రితం సహజ రంగుల ఉద్యమంమొదలైంది. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఉద్యమ స్థాయిలో పర్యావరణ ప్రియమైన గణపయ్యల తయారీకి శ్రీకారం చుట్టాయి. సదస్సులు, అవగాహన కార్యక్రమాలు, చర్చలతో మొదలైన ఉద్యమం క్రమంగా రంగులు, విగ్రహాల తయారీ స్థాయికి ఎదిగింది. 2008లో 500 విగ్రహాలతో ప్రారంభించారు. 2014 నాటికి ఆ సంఖ్య 5000లకు చేరుకుంది. 2016లో సుమారు 66 వేల విగ్రహాలకు సహజమైన రంగులను అద్దారు. ఈ ఏడాది ఏకంగా 2 లక్షల విగ్రహాలకు సహజ రంగులు అందజేశారు. సహజ రంగులపై 'సాక్షి' ప్రత్యేక కథనం ఇది.


సహజ రంగుల గణపయ్య

ప్రకృతి గణపయ్యలకు జై....

భక్తకోటి ఇష్టదైవం బొజ్జగణపయ్య ఈ ఏడాది పర్యావరణ ప్రియమైన రంగులతో మరింత అందంగా కనువిందు చేయనున్నాడు. పూలు, పళ్లు, దుంపల నుంచి రూపొందించే ఆకర్షణీయమైన, సహజసిద్ధమైన రంగులతో కొలువుదీరనున్నాడు. ఈ సారి ఒక అడుగు నుంచి 6 అడుగుల ఎత్తు వరకు ఉన్న లక్ష విగ్రహాలకు సహజ రంగులను అద్దారు. అలాగే 8 ఇంచులు ఉన్న మరో లక్ష విగ్రహాలకు సైతం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఎకో గణేశ్ ప్రాజెక్టు సిద్ధం చేసి ఉంచారు. ఇప్పటికే 20 టన్నుల రంగులతో సహజ వినాయకులను తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. మరో 2 టన్నుల రంగులను విక్రయించేందుకు సిద్ధంగా ఉంచినట్లు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ గీతారెడ్డి 'సాక్షి'తో చెప్పారు.

ప్రమాదకరమైన రసాయనాల నుంచి జలవనరులను, పర్యావరణాన్ని పరిరక్షించే లక్ష్యంతో చేపట్టిన ఈ మహోద్యమంలో మట్టి విగ్రహాలను రూపొందించే సంస్థలు, వ్యక్తులు, భాగస్వాములుగా నిలిచారు. తెలుపు, నీలం, పసుపు, ఆకుపచ్చ, నారింజ, ఎరుపు, గులాబీ వంటి 9 ప్రాథమిక రంగులను తయారు చేశారు. వివిధ రకాల రంగుల కాంబినేషన్‌లతో మొత్తం 56 రకాల రంగుల్లో విగ్రహాలను అలంకరించుకోవచ్చు.

అందుబాటు ధరల్లో సహజ రంగులు....

నగరంలోని అన్ని ప్రాంతాల్లో సహజమైన రంగులను వినియోగదారులకు అందుబాటులో ఉంచనున్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు, సైఫాబాద్‌లోని హోంసైన్స్ కళాశాలలోనూ, ఎంపిక చేసిన హస్తకళా కేంద్రాలు, సూపర్‌మార్కెట్‌లలోనూ ఈ రంగులను విక్రయిస్తారు. ఒక లీటర్ రంగు ధర రూ.400 ఉంటుంది. బేసిక్ కోసం వినియోగించే తెలుపు రంగును రూ.100 కు లీటర్ చొప్పున విక్రయిస్తారు. నలుపు రంగును రూ.600 లీటర్‌గా విక్రయించనున్నారు. ధూల్‌పేట, ఎల్‌బీనగర్, నాగోల్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో తయారు చేసే విగ్రహాలకు కూడా సహజమైన రంగులను వినియోగించేందుకు కాలుష్య నియంత్రణ మండలి ప్రోత్సహిస్తోంది.


సహజ వినాయకుల ప్రతిమలు


వినాయక విగ్రహానికి రంగులు అద్దుతున్న విద్యార్థులు (ఫైల్)


రంగుల తయారీకి ఉపయోగించే పదార్థాలు

నగరంలో వినాయకుడు

నగరంలో ప్రధాన మండపాలు : సుమారు లక్ష
చిన్న, మధ్యతరహా విగ్రహాలు : సుమారు 8 లక్షలు
2016లో సహజ రంగులతో రూపొందించిన విగ్రహాలు : 66 వేలు
ఈ ఏడాది సహజ రంగులతో ఒక అడుగు నుంచి 6 అడుగుల వరకు విగ్రహాలు: ఒక లక్ష
8 ఇంచుల చిన్న విగ్రహాలు : ఒక లక్ష
మొత్తం విగ్రహాలు : 2 లక్షలు
తయారు చేసిన సహజ రంగులు : 22 టన్నులు
తెలుపు : 12 టన్నులు, **మిగతా రంగులు :** 10 టన్నులు
సైఫాబాద్ హోం సైన్స్ కళాశాల వద్ద విగ్రహాలను కూడా విక్రయిస్తారు.

సహజ రంగుల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెం :7331175251

నాణ్యత, ఆకర్షణ బాగుంటాయి



సింథటిక్ రంగులకు ఏ మాత్రం తీసిపోకుండా సహజ రంగులు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. విగ్రహాన్ని తమకు నచ్చిన రంగుల్లో అంద ంగా అలంకరించుకోవ చ్చు. సింథటిక్ కలర్స్ తక్కువగా విస్తరించుకుంటా యి. ఈ రంగులు ఎక్కువ విస్తరించుకుంటాయి. అందువల్ల 2 లీటర్ల రంగులతో 5 నుంచి 6 ఫీట్ల విగ్రహాన్ని అలంకరించవచ్చు. వేడుకలు పూర్తయ్యే వరకు రంగులు చెక్కు చెదరకుండా ఉండాయి. ఇళ్లల్లో ఏర్పా టు చేసే చిన్న విగ్రహాలకు ఎలాంటి ఇబ్బంది ఉండ దు. కానీ మండపాల్లో పెట్టే విగ్రహాలకు మాత్రం భారీ వర్షం పడ్డప్పుడు కొద్దిగా జాగ్రత్త తీసుకుంటే చాలు.

డాక్టర్ ఆర్.గీతారెడ్డి,
ఇన్వెస్టిగేటర్ ఆఫ్ ఎకో గణేశ్ ప్రాజెక్ట్,
ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

బీజేపీకి అనుకూల పవనాలు

ఎమ్మెల్సీ రాంచందర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

సుల్తాన్‌బజార్: రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి అనుకూల పవనాలు వీచనున్నాయని బీజేపీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జాంబాగ్‌లోని వీవీ ఫంక్షన్ హాల్‌లో బీజేవైఎం నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న రాంచందర్‌రావు మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీకి మంచిరోజులు రానున్నాయన్నారు.వచ్చే ఎన్నికల్లో నగరంలోని 15 సీట్లలో 10 సీట్లు కైవసం చేసుకుంటామన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని సైతం కైవసం చేసుకుంటామన్నారు.

1980లో యువమోర్చ ఏర్పడిందని, అందులో పనిచేసిన నాయకులు నేడు అగ్ర నాయకులుగా ఉన్నారన్నారు. దేశంలోని యువతకు మంచి మార్గదర్శకం చేసేది బీజేపీయే అన్నారు. టీఆర్ఎస్ పార్టీ దొంగబుజ్జగింపుల్లో కాంగ్రెస్‌ను మించిపోయిందని విమర్శించారు. కులాలను విడగొట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయం చేస్తున్నారని రాంచందర్‌రావు ఆరోపించారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌లోథ మాట్లాడుతూ... భారతదేశలో 14 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, 15వ రాష్ట్రంగా తెలంగాణలో అధికారం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పాతబస్తీని ఇద్దరు మినీ పాకిస్తాన్‌గా మార్చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ముస్లింలకు వ్యతిరేకంకాదని, భారత్‌మాతకు జై కొట్టని దేశద్రోహులకు మాత్రమే వ్యతిరేకమన్నారు. సమావేశంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రాంచందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, గౌతమ్‌రావు, జితేంద్ర, రామకృష్ణ, నగర అధ్యక్షుడు వినయ్, సిటీ మీడియా సెల్ ఇన్‌చార్జి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అవినీతి, డ్రగ్స్, ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజులు లాంటి అంశాలపై చేసిన తీర్మానంపై ప్రతిజ్ఞ చేశారు.

సిద్దిపేట మహాజన సమాజం అభ్యర్థిగా శ్రీరాముల శ్రీనివాస్



శ్రీనివాస్ భార్య, టీమార్స్, మహాజన సమాజం బాధ్యులు

కుషాయిగూడ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహాజన సమాజం తరపున శ్రీరాముల శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్‌ను సిద్దిపేట అభ్యర్థిగా నిలిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని మహాజన సమాజం రాష్ట్ర కో–కన్వీనర్ బత్తుల సిద్దేశ్వర్, తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ జాన్‌వెస్లీ ప్రకటించారు. చర్లపల్లి జైల్‌లో ఉన్న శ్రీరాముల శ్రీనివాస్‌ను ములాఖత్ ద్వారా కలిసేందుకు అతని భార్య నవ్యతో కలిసి మంగళవారం జైల్‌కు వచ్చారు. జైల్ అధికారులు శ్రీనివాస్ భార్యకు మాత్రమే ములాఖత్ అవకాశం కల్పించడంతో వారు వెనుదిరిగారు. గద్దర్ కూడా వస్తున్నారన్న సమాచారంతో మీడియా జైల్ వద్దకు చేరుకుంది. అయితే, చివరి నిమిషంలో గద్దర్ రాక రద్దయినట్టు తెలిసింది. ఈ సందర్భంగా బత్తుల సిద్దేశ్వర్, జాన్‌వెస్లీ జైల్ ఆవరణలో మాట్లాడుతూ.. అంబేద్కర్, పూలే ఆలోచనల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అణగారిన వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించి మహాజన సమాజాన్ని స్థాపించామన్నారు. ప్రభుత్వం కుట్రపూరితంగా పాత కేసు తిరగతోడి శ్రీనివాస్‌ను తిరిగి జైల్‌కు పంపిందని ఆరోపించారు. వీరి వెంట టీమార్స్, తెలంగాణ మహాజన సమాజం ప్రతినిధులు గోపాల్, రవీందర్, అబ్బాస్ తదితరులు ఉన్నారు.

'రామానందతీర్థ' కమిటీ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా సురభి వాణిదేవి



సనత్‌నగర్: బేగంపేట బ్రాహ్మణవాడిలోని స్వామి రామానందతీర్థ మెమోరియల్ కమిటీ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సురభి వాణిదేవి నియమితులయ్యారు. నెల రోజుల క్రితం కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పీవీఆర్‌కే ప్రసాద్ హఠాన్మరణం చెందడంతో మంగళవారం సాయంత్రం కమిటీ సభ్యులు అత్యవసరంగా సమావేశమై పీవీఆర్‌కే ప్రసాద్‌కు నివాళులర్పించారు. అనంతరం సభ్యులందరి ఏకాభిప్రాయంతో వాణిదేవి తాత్కాలిక చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.



■ లెక్చరర్స్‌కు శిక్షణ: నీట్, జెఇఇ - మెయిన్స్ లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ & ప్రిన్స్‌పాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం: 9885526890, facultypoint@gmail.com [H-691460]

■ **Medical courses for SSC or INTER** Pass/Fail join job guaranteed and recongnized by telangana governament: DMLT, Nursing, Optometry, Physiotheraphy, Operation theatre, Rediography Tech and SSC/ INTER One sitting, Degree (BA, B.Com General/Computers, BBA, B.Sc), VGR College. Ph: 9000191555, 64628555, 8712312337 [H-785089]

SPOKEN ENGLISH

■ **30 Days Free Spoken English** Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

■ **English Fluency Trining & Job** Interview Training 100% Assurance @ Vega's. Ph: 9248481331. Just 2900/- only. Dilsukhnagar & Nallakunta. [H-691022]



FLAT FOR SALE

■ **SFT 2,800/లకే ఇంటర్నేషనల్** Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■ **Indp. Duplex హౌస్ HMDA Lay** out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [H-691020]

■ గండి మైసమ్మ దగ్గర గాగిల్లాపూర్‌లో గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండ్లను ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్‌తో 150 చ॥గజాల ప్లాట్స్ & 2 BHK Indp. 70%. బ్యాంక్ లోన్స్. 9494100200. [HA-1696]

■ **Indp. House, 210 Sq.Yds,** 95lac, hasthinapuram, s-w cnr @7337058451 [HA-2872]

■ **Shamirpet 2 BHK House for Sale** Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 9505666778, 9010453456. [H-693348]

■ **Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar** Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

LAND FOR SALE

■ ఉచితం. వినాయక చవితి సందర్భంగా AVM వెంచర్స్ వారి సువర్ణావకాశం. Hyd. లో న్యూ ఫార్మాసిటీకి దగ్గరలో 1 ఎకరం కేవలం 10 లక్షలు. ఇది తీసుకున్న వారికి 200 గ॥ ప్లాటు సైదరాబాద్ లిమిట్స్‌లో ఉచితంగా ఇవ్వబడును. 9493166709, 8897495566. [HA-2076]

PLOT FOR SALE

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ సిద్దిపేట్ జిల్లా వర్గల్‌లో కోమటిపల్లి 1st కమాన్ హైవే నుండి దేవస్థానం వెళ్ళే రోడ్‌లో ప్లాటింగ్ చేసిన స్థలం సొత్/ ఈస్ట్ ఫేస్ 2 రోడ్స్‌లో 2250 గ॥ మొత్తం అమ్మబడును. ఫోన్: 9908315760, 7702510312. [H-693934]

■ ECIL, నాగారంలో 368 Sq.Yds N/F ప్లాటు కలదు. మరియు యాదాద్రి, సురేంద్రపురి మెయిన్ రోడ్‌కి 500 మీ॥ దూరంలో 5999/- Per Sq.yd ప్లాట్లు కలవు. ఫోన్: 7207272888, 9182261844 [H-693431]

■ ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 57 వేలకే. 5 వేలకే బుకింగ్ & 4000×13 నె॥. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి. ఫోన్: 9346887779. [HA-5826]

■ 99,000/-లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గం॥ 1.49 వేలకే షాద్‌నగర్, మోమిన్‌పేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, 7 వేలకే బుకింగ్ & 7000X20 నె॥. 9542671999 [HA-5827]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌లైన్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5825]

■ **Adibatla HMDA** అప్రూవ్ **All** డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ లైన్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 నిం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ విజయవాడ బెంజ్ సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99493 73454 [B-385]

■ **Thimmapur Open Plot for Sale, Sujeevan** Group, Jayalakshmi Nagar, Mallapur (V), Rate: 2999/- per Sq.Yd. Plot Size: 150, 300, 450, 600, 750, 1000, Site Visit: 9133890666, 7997853399. [H-693349]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691453]



FOR SALE

■ శ్రీ ఎలక్ట్రానిక్స్ LED, TV's, Laptops, Smart Phones, AC, Brand New అమ్మబడును, కొనబడును. ఫోన్: 9581957182. [H-691363]

■ ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవైనా అమ్మబడును/ కొనబడును. వివరాలకై సంప్రదించండి: 9985014638. [H-691359]

■ శ్రీ శక్తి గణపతి ఎలక్ట్రానిక్స్ LED T.V.లు మొబైల్ ఫోన్లు, A/C, ఫ్రిజ్‌లు, I ఫోన్లు, బ్రాండ్ న్యూ కొనబడును. సంప్ర: 7207607746. [HA-366]

■ శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ LED T.V లు మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

ASTROLOGY



■ బ్రహ్మనాడి 8,700 సంవత్సరాలు నాటి యోగుల భాష ఆధారంగా మీ బొటనవేలు చూసి పరిష్కారాలు చెప్పబడును. ఆవుల సోమశేఖర రెడ్డి, బసంత్‌నగర్, కాచిగూడ 'X'రోడ్. 9848372482 [HA-48324]

■ ఓం శక్తి జ్యోతిష్యం - సమస్య పూజాలి - ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం. ముఖం, చేయిచూసి జ్యోతిష్యం చెప్పను. టెంపుల్ బస్టాప్. KPHB. 9848163144. [HA-2125]

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693865]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693234]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥- 82978 55042. [R-265]

■ బిజినెస్‌లో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టాలని అనుకున్నవాళ్ళకు మంచి అవకాశం, ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం సంప్రదించండి. 7799600099. [H-691073]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. DSNR: 9550075465 [H-691407]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డేటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఆర్థిక స్వేచ్ఛ పొందుతూ & విదేశీ ప్రయాణం ఉచితం (Age: 25+) వివరాలకై 9390327842, 7013775609 [H-693970]

■ **Exports** కోసం క్యాండిల్స్ కావలెను మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ చేస్తూ మీరు చేసిన క్యాండిల్స్ మేమే కొంటాం, శిక్షణ ఫీజు: 500/- ఫోన్: 8008043415/7075998425 [H-693346]

■ మా వ్యాపార అభివృద్ధి కొరకు కొలట్రాల్ కొరకు బిల్డింగ్ ప్రాపర్టీ కావలెను, నోటరీ ప్రాపర్టీ, తాకట్టువున్న ప్రాపర్టీ తీసుకోబడును. Ph: 9505026109 [H-691015]

■ **Investment Opportunity in** Digital Health Care and Media with Very Good ROI. Contact Serious Investors only. Ph: 9032064466. [H-693565]

■ **Self Employment Training for** UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

CHITS & DEPOSITS

■ కపిల్ & శ్రీరామ్ చిట్స్ 1L-50L వరకు చిట్స్ న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2000/- వర్త్ గిఫ్ట్ కలదు. & బిజినెస్, పర్సనల్ లోన్స్. 9948208005/8523823075 [H-691558]

■ అక్షర చిట్స్‌లో 5,10,15, 25, 50 లక్షల న్యూ & వేకెంట్ చిట్స్ కలవు. కావల్సిన వారు T.S. Rao ABNను సంప్ర॥ గలరు. Ph: 8179948281, 7331159546. [HA-48015]

HEALTH CARE



■ మీ ఇంట్లో మందు త్రాగుటకు బానిసై ఉన్నారా? త్రాగుట మానండి, త్రాగే వారికి తెలియకుండా మాన్పించండి. హోమియో మందు (ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు) సంప్ర: 8099380993. [HA-5830]

HOME NEEDS



PEST CONTROL

■ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు, బొద్దింకలు నివారించే సంస్థ 5 సం॥ గ్యారంటీ. ఫోన్: 9059989604, 7981533849. [HA-499]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, KM MANJU KUMARI R/o. F.No. 7,** Sree Alivelu Residency, Jyothi Colony, Trimulgherry, Sec-bad-15. Changed my name as MANJU ROHATGI W/o. AMIT ROHATGI after marriage. for all Records. [HA-48420]

■ **I, J.Swapna R/o. 33-4/6/B, P.No. 9,** R.K.Puram, Sec-bad-500056. Changed my name as S.SWAPNA W/o. S.RAJU for all Records. [HA-48422]

■ **I, BANDA VASANTHA LAKSHMI** W/o. B.K.S PRASAD Tarnaka, Hyd. Changed my name from BHANDAKAVI VASANTHA to BANDA VASANTHA LAKSHMI after Marriage. [HA-48414]

■ **I, R.CHARAN RAJ R/o. 33-4/6/B,** P.No.9, R.K.Puram, Sec-bad-500056. Changed my name as R.CHARAN S/o. S.RAJU for all Records. [HA-48423]

OLD AGE HOME

■ మదర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోం నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్న వారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24గం॥ డా॥,నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపీ సేవలు అందించబడును. బెడ్ పేషెంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. 9248580427, 9676335813. [HA-1134]

■ కల్పన హోంకేర్ & ఓల్డేజ్‌హోం వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయడానికి వంటచేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. 7093153555, 7032769777. [H-693622]



■ వెబ్‌డిజైనర్స్ & MS Office & ఇంటర్నెట్ కాన్సెప్ట్స్ కావలెను. నిజాంపేట్. సంప్ర: 040-48524666. foodbowlshyd@gmail.com [H-691364]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G, All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691412]

■ డైరెక్ట్ జాబ్స్: DSA బ్యాంక్ ఏజెన్సీలకై తెలుగు/ ఇంగ్లీష్/ హిందీ కా॥సెం॥ టెలీకా॥, రిసెప్ష॥, డేటా ఎంట్రీ, కలెక్ష॥, పికె॥ M/F, F/Exp./ P/F టైం, జీ: 14K-20K, Qly:10-PG. ఫోన్:7013471935, 9000618685 [H-691559]

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో అనుభవం ఉన్న లేడీ టెలీకాలర్స్. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. M/F కావలెను. Q: ఇంటర్ - డిగ్రీ, Sal: 8-20K, Cont: 9550621003, 9848882734. [H-693871]

■ వెంటనే కావలెను. సనత్‌నగర్‌లో D- మార్ట్ దగ్గర ఎలక్ట్రానిక్స్ కం॥లో పనిచేయుటకు హెల్పర్స్ అర్జెంట్‌గా కావలెను. జీతం: 8,000/- to 12,000/-+ ESI + PF. ఫోన్: 9550436067, 9704994918. [HA-7860]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగం చేయుటకు పెద్దగా మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన M.M లు, G.M. లు, A.G.M. లు కా॥ ఫిక్స్‌డ్ సాలరీ. 15 వేలు+ఇంసెంటివ్స్ (నో టార్గెట్) Age: 20-30 సం॥ Qly: 10th, ఇంటర్, డిగ్రీ. 7893393129 [HA-6895]

■ ప్రముఖ అడ్వర్టైజింగ్ కంపెనీలో MAX బొలెరో Vehicle నడుపుటకు డ్రైవర్ కావలెను మరియు అదే కంపెనీలో పనిచేయుటకు సూపర్ వైజర్ కావలెను. జీతం: అనుభవంను బట్టి. ఆఫీస్: బోడుప్పల్. 7093770738. [H-693785]

■ ప్రముఖ కాల్‌సెంటర్లకై M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్. జీ: 14-20K. Q:10th-P.G, D/N. సంప్ర: 7337243721. [H-691029]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, డిఆ॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691560]

■ **MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F** స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693238]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691074]

■ అర్జెంటుగా ప్రైవేట్ బ్యాంకులకై **Female Q:-** 10 to PG, జీ: 8K-16K, No Target Home Based works, Daily, weakly payments. జీ: 8K-30K. Ph: 9160864845 [H-691028]

■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్లకై M/F స్టాఫ్. Q:10th-P.G., జీ:10-18,000/- Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479. [H-691410]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900. P/F టైం రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7997777254, 9666847563. [H-693980]

■ మియాపూర్, మదీనాగూడ, కొత్త, బాలానగర్, బాచుపల్లి ఏరియాలకై సెక్యూరిటీ సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కా॥. జీ: 8-12వేలు. రూం ఫ్రీ. కన్సల్టెన్సీ కాదు. 7993293604, 9000405638. [HA-9258]

WANTED

■ కట్టన్స్ షాపులో పనిచేయుటకు గర్ల్స్ & లేడీస్ కావలెను. టైమింగ్స్: 10AM - 6.30PM, జీతం: 5000/– సన్‌డే హాలీ డే. పాన్ బజార్, సికింద్రాబాద్. ఫోన్: 9985152179, 040–66142179. [H-693297]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. 5 & 3 స్టార్ హోటల్స్, సినిమా షూటింగ్స్, ఫంక్షన్స్‌కు క్యాటరింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. డైలీ 300-600, జీ: 15000/– రూం+ వసతి+ భోజనం ఫ్రీ. 9391154732. [H-693926]

■ ప్రముఖ కంపెనీ కూకట్‌పల్లి నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. జీతము+ ఇన్సెంటివ్స్. Contact: 9533186962. [HA-962]

■ సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూపర్ వైజర్స్, హౌస్‌కీపింగ్, హెల్పర్స్, లేడీ గార్డ్స్ కావలెను. ఉప్పల్, హాబ్సిగూడ, నాచారం, L.B.నగర్, బోడుప్పల్ ఏరియాలలో కావలెను. జోస్ఫిన్ సెక్యూరిటీ సర్వీసెస్. 7032210459. [H-693429]

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-693976]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మాదాపూర్, పంజాగుట్ట, జూబ్లిహిల్స్, కావెరీహిల్స్, ఏరియాలో కావలెను. చదువు SSC, జీతం: 10,000/–. ఫోన్:69996992, 7675980623, 7675980619. [HA-6101]

■ స్పాట్ జాయినింగ్ జీ॥ 18000 MNC & Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. Q: 10th to PG. All ఏరియాస్ Age: 20-35. Ph: 9177282460, 9553374370. [HA-48390]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265. [C-617247]

■ ప్రముఖ బ్యాంక్ (DSA) MNC కం॥లలో జాబ్స్ 10th (inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16వేలు పైన 9866687141/ 9676880208. [HA-368]

■ S.R. నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18–30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్ పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848. [HA-16499]

■ చదువున్నా/ లేకున్నా ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ చూపించబడును. నర్సింగ్ కేర్, పేషెంట్‌కేర్ కొరకు స్త్రీ/పు॥ కావలెను. జీ: 8000–16వేల వరకు. ఉచిత వ॥! భో॥. ఫోన్: 9010137634, 9966310431. [HA-7049]

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దే ఉంటూ పార్ట్‌టైం పోస్టల్ కవర్స్ పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. weakly Payments. సెల్ : 70329 51147. [R-840241]

■ Only 1 Day స్పాట్ జాయినింగ్! బాలానగర్, L.B.నగర్, హయత్‌నగర్, కాజిపల్లి, చింతల్ ఏరియాల్లో హెల్పర్స్, ప్యాకర్స్, సూపర్‌వైజర్స్ కా॥ జీ॥ 11–18K. రూం+మీల్స్+బస్ సౌకర్యం. 7799450346. [H-691366]

■ క్లీనర్ & హెల్పర్ అత్తాపూర్‌లోని గెస్ట్ హౌస్‌లో పనిచేయుటకు కావలెను. 7000/– జీతం+వసతి+భోజనం సదుపాయం. ఫోన్:9866217486/8686823570 [H-693184]

■ ఇంట్లో ఉండి ఇంటి పని, వంట పని, వృద్ధులను చూసుకొనుటకు ఆడవాళ్ళు కావలెను. 4 hrs, 10 hrs, 24 hrs. హిందీ, తెలుగు వచ్చి ఉండాలి. జీ: 8,500/– 14,000/– ఫ్రీ వసతి+ భో॥. ఫోన్: 8712913051, 9849752330. [H-693437]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691030]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల JP Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కావలెను. జీతం: 7000 + 3000 +Insetives ద్విచక్ర వాహనం తప్పని సరిగా కలిగి యుండవలెను. అ:10th–డిగ్రీ. Ph: 86398 44648 [G-597459]

■ ప్రముఖ కం॥ తెలంగాణలో బ్రాంచి ప్రారంభం చేయుటకు బ్రాంచి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ కా॥ M/F, 18-32 Y, Q:12th-P.G., జీ: ట్రైనింగ్‌లో 8K-10, తరువాత 25K-30K+ వసతి+ ప్రమోషన్ (L.B.నగర్). 9032309872, 9182506076. [H-691075]

■ వచ్చిన రోజున Joing NBFC Bank లో పని చేయుటకు Qly: Degree, MBA, M/F, Recp., Computer Operator, Office Boy, House Keeping కావలెను. 7386207179, 7794849837. [H-691461]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9–20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-2127]

■ దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రముఖ ఆఫీస్‌లో పని చేయడానికి అనుభవంగల లేడీ టెలీకాలర్స్ కావలెను. అకామిడేషన్ కూడా కల్పించబడును. ఫోన్:9063230058, 9063230059. [H-691562]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ KMR రియల్టర్స్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ టీమ్ లీడర్స్ కావలెను & MM, CMM, BDO కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ కమీషన్. ఫోన్: 9963384139. [H-691654]

■ కారు డ్రైవర్లు కావలెను. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. అనుభవం: 3సం॥ కలిగి ఉండాలి. మంచి జీతం ఇవ్వబడును. 9966620387, 9182167856. [H-693787]

■ Urgently Req: for Delivery Boy's & Ware houses Jobs Slry: 8K Ëto 15K, ctc+ PF+ESIC+ Petrol+ Mobile+ incentives. Ph: 9390043131, 9014543131, 7211189684. [H-691603]

■ Swiggy is Hiring Part/ Full Time Delivery Executives in Hyd. Earn upto 20K PM, DL/ Bike/ RC/ PAN Card/ ID Proof Documents. Required. Walk-in Mon-Sat 10 AM to 6PM. Ph: 040-30911265. [HA-7276]

■ Wanted Good Looking Fresh/ Exp. Receptionist, Computer knowledge, Telugu & English Must Masabtank. Ph: 9885193855, 7993149930. [HA-9256]

■ Wanted Area Reporters 100 No's PRO's: 50No's Marketing Exe 200 No's Inter Pass/Fail Sal: Upto 20000/- + T.A. M/s. Infomedia, Ph: 9441953377, 040-40131133. [HA-532]

■ Urgently Required Telecallers (Telugu) & Field Excutives. Good Salary+Ince., Direct Joining. P.No.508, Topaz Building, Panjagutta. Ph: 9177138323, 9550108315 [H-693621]

■ Wanted Accountant having 3-4 yrs of experience in Tally interested Candidates. Please forward your Resume: accthyd999 @gmail.com, Ph: 9492429285/ 7095024285 [H-691068]

■ Wanted Lady Receptionist, Fluent in English, Hindi, Telugu. Salary: 6500 to 8500/-, Contact: LB Nagar, Kothapet, Near Karachi Bakery. Ph:7993615323 [H-693190]

WANTED TEACHER

■ Sub: Physics, Biology & Maths for 8th 9th & 10th (English Medium) Maggi High School Add:- Balajinagar, Nr. Army Dental College, Jawahar Nagar. 8686509484, 9573141220. [H-839299]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

స్వైన్‌కు ఆధునిక చికిత్స

- 'గాంధీ' డిజాస్టర్ వార్డులో మరిన్ని సదుపాయాలు
- అదనంగా మరో 15 పడకలు, 6 వెంటిలేటర్లు
- నాలుగువేల మాస్కులు సిద్ధం



గాంధీ ఆస్పత్రి డిజాస్టర్ వార్డు

గాంధీ ఆస్పత్రి: స్వైన్‌ఫ్లూ మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి డిజాస్టర్ వార్డులో మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పించి, స్వైన్‌ఫ్లూ బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. గాంధీ ఆస్పత్రి ప్రధాన భవనం 8వ అంతస్తులో ఉన్న స్వైన్‌ఫ్లూ వార్డును ఫల్మనాలజీ విభాగానికి కేటాయించారు. అవుట్ పేషెంట్ విభాగం పైఅంతస్తులో ఉన్న అత్యవసర ల్యాబోరేటరీని ఇన్‌పేషెంట్ విభాగం 4 వ అంతస్తుకు తరలించి అక్కడ సెంట్రల్ ల్యాబోరేటరీని ఏర్పాటు చేశారు. డిజాస్టర్‌వార్డులో ప్రస్తుతం 20 పడకలు అందుబాటులో ఉన్నాయి. తరలించిన అత్యవసర ల్యాబోరేటరీ స్థలాన్ని డిజాస్టర్‌వార్డుకు అనుసంధానం చేసి అదనంగా మరో 15 పడకలు ఏర్పాటు చేయనున్నారు. దీంతో డిజాస్టర్‌వార్డులో మొత్తం 35 పడకలు అందుబాటులోకి వస్తాయి. డిజాస్టర్‌వార్డులో మందులు, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా నర్సింగ్, డాక్టర్ స్టేషన్లు, మందుల స్టోరేజీ హాలు ఏర్పాటు చేస్తున్నారు. నూతనంగా ఆరు వెంటిలేటర్లు కొనుగోలు చేయడంతో మొత్తం 10 వెంటిలేటర్లు అందుబాటులోకి వచ్చాయి. అక్సిజెన్, శాంక్షన్‌పోర్టులు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. స్వైన్‌ఫ్లూ నోడల్ కేంద్రమైన గాంధీ ఆస్పత్రికి స్వైన్‌ఫ్లూ రోగుల తాకిడి పెరగడంతో మరిన్ని అదనపు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నోడల్ అధికారి డాక్టర్ ఎం. నరేందర్ తెలిపారు. డిజాస్టర్ వార్డులో నిరంతరం సేవలు అందించేందుకు అదనపు సిబ్బంది కోసం డీఎంఈకి లేఖ రాసామన్నారు. నెలరోజుల్లో పూర్తిస్థాయి హంగులతో డిజాస్టర్ వార్డు అందుబాటులోకి వస్తుందన్నారు.

రెడీగా నాలుగు వేల మాస్కులు..

గాంధీ ఆస్పత్రిలో ఎన్95 రకానికి చెందిన నాలుగు వేల మాస్కులను అందుబాటులోకి ఉంచామని స్వైన్‌ఫ్లూ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్ వివరించారు. 60 స్వైన్‌ఫ్లూ వాక్సిన్లతోపాటు జనరల్ మాస్కులు, డ్రగ్స్, సిరప్‌లు సిద్ధం చేశామన్నారు. బాధితుల నుంచి సేకరించిన నమూనాలు పూణేలోని అత్యాధునిక ల్యాబోరేటరీకి పంపించామని, నివేదిక ఆధారంగా స్వైన్‌ఫ్లూ వైరస్‌ను మరింత సమర్ధవంతంగా ఎదుర్కొంటామన్నారు.

గాంధీలో 8 మంది స్వైన్‌ఫ్లూ రోగులు..

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి డిజాస్టర్ వార్డులో 8 మంది స్వైన్‌ఫ్లూ రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారు. మరో 4 నుంచి నమూనాలు సేకరించి నిర్ధారణ పరీక్షలకు పంపించారు. ఈ ఏడాది గాంధీ ఆస్పత్రిలో 177 స్వైన్‌ఫ్లూ కేసులు నమోదులో కాగా వీరిలో 137 మంది డిశ్చార్జి అయ్యారు. 32 మరణాలు సంభవించాయి. 8 మంది చికిత్స పొందుతున్నారని నోడల్ అధికారి నరేందర్ తెలిపారు.

ఏసీ బస్సు.. ఎప్పుడూ లేటు!



సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ నుంచి దూరప్రాంతాలకు రాకపోకలు సాగించే ఏసీ బస్సులు ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. గంటల తరబడి ఆలస్యంగా నడుస్తూ ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. అత్యవసర పనులపై హైదరాబాద్‌కు వచ్చేవారు, నగరం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు సకాలంలో గమ్య స్థానాలకు చేరుకోలేక పోతున్నారు. బస్సుల రాకపోకల్లో జాప్యంపై మంగళవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి బెంగళూర్ వెళ్లాల్సిన రాజధాని(1297) మంగళవారం ఉదయం 6 గంటలకు ప్లాట్‌ఫామ్‌పైకి రావాల్సి ఉండగా.. ఏకంగా గంటన్నరకు పైగా ఆలస్యంతో ఉదయం 7:45కి ప్లాటఫామ్‌కు చేరుకుంది. ఎంజీబీఎస్ నుంచి ఆదిలాబాద్ వెళ్లాల్సిన గరుడ (1137) ఉదయం 7 గంటలకు ప్లాట్‌ఫామ్‌కు చేరుకోవాల్సి ఉండగా 40 నిమిషాలు ఆలస్యంగా 7:40కి రావడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. తరచూ ఇలాగే ఆలస్యంగా నడుస్తున్నాయని పలువురు మండిపడ్డారు. బస్సుల ఆలస్యంపై ఆర్టీసీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం?

చట్టాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న షేక్ మదర్

మాసబ్‌ట్యాంక్: ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదర్ అన్నారు. బండ్లగూడలోని అరోరా లా కళాశాలలో మంగళవారం నిర్వహించిన 'న్యాయ విజ్ఞాన సదస్సు, చట్టాలపై అవగాహన సదస్సు' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు, మహిళలు, సీనియర్ సిటిజన్స్ కోర్టులో కేసులు వేసేందుకు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే ఉచితంగా న్యాయవాదులను నియమించి కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీల కేసుల్లోనూ న్యాయవాదులను ఉచితంగా నియమించడం జరుగుతోందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సత్యనారాయణరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, పీఎస్ శర్మ, శ్యామలాదేవి, చంద్రకళ, విజయలక్ష్మీ, కళాశాల ప్రిన్సిపల్ సుజన, నర్సింహా, కీర్తి నజియా, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

29న కలెక్టరేట్ ఎదుట ధర్నా

మాసబ్‌ట్యాంక్: టీఆర్ఎస్ హయాంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎంఎన్ శ్రీనివాసరావు అన్నారు. దోమలగూడలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం కేవలం శంకుస్థాపనలకే పరిమితమైందని విమర్శించారు. కీలకమైన కేసులను విచారణ పేరుతో వాటిని నీరుగారుస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పి.సాయిబాబా, బజరంగ్ శర్మ, రమేష్, బీఎన్ రెడ్డి, బద్రినాథ్, ప్రదీప్‌చౌదరి, కిషోర్‌కుమార్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడో వేతన సవరణ అమలు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

పంజగుట్ట: ఏడో యూజీసీ వేతన సవరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఆరో వేతన స్కేలులో ఎన్నో అవకతవకలున్నాయని ఆరోపించారు. కొత్త వేతన స్కేలు అమలులో వందశాతం ఆర్థిక చేయూతను కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. వేతన స్కేలు కాంట్రాక్ట్, గెస్ట్ అధ్యాపకులకు కూడా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం నాయకులు యాదయ్య, డాక్టర్ కిశోర్‌కుమార్, గిరిధర్, గీతాలక్ష్మీ పట్నాయక్, ప్రవీణ్‌కుమార్, సూర్యనారాయణ, మధుసుధన్, భారతి, రాధిక, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌కు పంపిస్తా!

- ఇంజినీరింగ్ విభాగం అధికారులకు కలెక్టర్ హెచ్చరిక
- సర్వశిక్షా అభియాన్‌పై సమీక్ష

సాక్షి, సిటీబ్యూరో: 'ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. పనులు చేపట్టేందుకు నిర్లక్ష్యమెందుకు..? కాలపరిమితి అంటూ లేదా..? ప్రతి పనికి ఏదో ఒక సాకు. అలసత్వం ప్రదర్శిస్తే ఆదిలాబాద్ జిల్లాకు పంపిస్తా' అని జిల్లా కలెక్టర్ యోగితా రాణా ఇంజనీర్లను హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వశిక్షాభియాన్ ఇంజనీరింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె 'పనితీరు మార్చుకోలేకపోతే బదిలీ చేసుకొని వెళ్లిపోండి..లేక నిర్లక్ష్యం వీడి పనిచేయండి. నెలసరి తీసుకున్న జీతానికి న్యాయం చేయాల్సిన అవసరం లేదా..? పని విషయంలో వెనక్కి తగేది లేదు. పనితీరు మారాల్సిందే' అంటూ అసహనం వ్యక్తం చేశారు. కనీసం లక్ష నుంచి రెండు లక్షల వ్యయంతో చేపట్టే చిన్న చిన్న పనులను కూడా టెండర్ల సాకుతో పూర్తిచేయకపోవడం ఇంజనీర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సివిల్ పనులు నిర్ణీత గడువులోగా పాలసీ ప్రకారం పూర్తి చేయాలని, ప్రతి పనికి టెండర్ల ఖరారు...పరిపాలన మంజూరు వంటి కారణాలతో కాలయాపన చేస్తే ఇకపై సహించేది లేదని ఖరాకండిగా చెప్పారు. ఇకపై ఆయా పనులకు అగ్రిమెంట్ చేసుకునే ముందు వాటిని ఎంత వ్యవధిలో పూర్తి చేస్తారో ఖచ్చితంగా పేర్కొని పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు టెండర్లు ఆహ్వానించని పనులకు వెంటనే టెండర్లు పిలవాలన్నారు. 144 అదనపు గదుల పనులు సెప్టెంబర్ 10లోగా పూర్తిచేయాలని కలెక్టర్ యోగితా సూచించారు. పూర్తయిన పనికి ఫొటోగ్రాఫ్స్ పొందుపర్చాలని, కోర్టు కేసులు కారణంగా ఏవైనా పనులు ఆగిన పక్షంలో వాటి వివరాలను సంబంధిత తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించిన పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళా వందనానికి సూచించారు ఈ సమావేశంలో డీఈవో , ఎస్ఎస్ఏ ఈఈ సాంబయ్య, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ యోగితా రాణా

ప్రక్షాళన..!

- రెవెన్యూ శాఖపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి
- అధికారులు, సిబ్బంది పనితీరుపై నిరంతర పర్యవేక్షణ

సాక్షి, సిటీబ్యూరో: జిల్లా రెవెన్యూ విభాగం ప్రక్షాళనకు రంగం సిద్ధమవుతోంది. అధికారులు..సిబ్బంది పనితీరు మెరుగుపర్చి...తగిన దిశా నిర్దేశాలు చేసేందుకు కసరత్తు ప్రారంభమైంది. సమర్థవంతమైన సేవలతో పాటు ప్రజల్లో రెవెన్యూ శాఖ గౌరవం మరింత ఇనుమడింపజేయడమే లక్ష్యంగా కలెక్టర్ యోగితా రాణా ప్రత్యేక కార్యాచరణకు పూనుకుంటున్నారని తెలిసింది. పని చేయని సిబ్బందితో పనిచేయించడం, పని చేసే వారిని గుర్తించి ప్రోత్సహించే దిశగా ఆమె అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూ బకాసురులపై వేటు వేసేందుకు..దీర్ఘకాలిక పెండింగ్ కోర్టు కేసులు ప్రతిష్టాత్మకంగా తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఈ–ఆఫీస్ ద్వారా పాలన వ్యవహారాలు సాగే విధంగా చర్యలు చేపడుతున్నారు.

యంత్రాంగంలో గుబులు..

కలెక్టర్ యోగితా రాణా పాలన పగ్గాలు చేపట్టడంతో రెవెన్యూ యంత్రాంగంలో గుబులు పట్టుకుంది. ఊహించినట్లే రెవెన్యూ శాఖపై ఆమె దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రెవెన్యూ శాఖ అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి మయంగా మారింది. దళారులు అడ్డాగా తయారైంది. ప్రస్తుతం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్లను లూప్‌లైన్‌కు పంపించడంతో పాటు దీర్ఘకాలికంగా తిష్టవేసిన సిబ్బందిపై బదిలీ వేటు వేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొత్త కలెక్టర్ తొలి రోజే ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారులతో సమీక్షకు షెడ్యూలు ఖరారు చేసినప్పటికీ ఎంసీహెచ్ఆర్డీలో సమావేశం వల్ల వాయిదా పడింది. కాగా, రెవెన్యూ శాఖపై తొలి అస్త్రంగా అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగు కోసం ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా జిల్లాలోని 16 మండలాలు, రెండు డివిజన్ రెవెన్యూ కార్యాలయాల్లో సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేశారు. దీంతో సిబ్బంది సమయపాలన పాటించే విధంగా కట్టడి చేసినట్లయింది. ఇప్పటికే కొన్ని తహసీల్దార్ ఆఫీసుల్లో బయోమెట్రిక్ హాజరు విధానం అమలవుతోంది. రెండు రోజుల క్రితం జరిగిన ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి సతీష్ చంద్ర తహసీల్దార్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని, యంత్రాలు చెడిపోయి ఉంటే తక్షణమే రిపేర్లు చేపట్టి పరికరాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.

పనితీరుపై సమీక్షలు..

మండల రెవెన్యూ విభాగాల పనితీరుపై సమీక్షలకు రంగం సిద్ధమవుతోంది. ప్రతివారం సాక్షాత్తు కలెక్టర్ యోగితా రాణా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజావాణి ఫిర్యాదులు, సమస్యల పురోగతిని, పనితీరును సమీక్షించనున్నారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సైతం సరిచేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించిన విషయం విదితమే. కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో దాదాపు 80 శాతం మండలాలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలే ఉంటాయి. దీంతో ఆయా తహసీల్దార్లు ప్రత్యేక దృష్టిసారించి సమస్యల పరిష్కారం కోసం కసరత్తు చేయాల్సిందే.

కారు ఇంజన్‌లోకి పాము

ఖైరతాబాద్: కారు ఇంజన్‌లోకి పాము దూరింది. ఈ సంఘటన ఖైరతాబాద్‌లో మంగళవారం సాయంత్రం జరిగింది. వోడాఫోన్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్న ఎ.ఎస్.చౌదరి బిజినెస్ పని మీద ఏపీ 28 డీయూ 3121 అనే నంబర్ గల కారులో రైల్వేగేట్ సమీపంలోని ఒక మొబైల్ షాప్‌కు వచ్చారు. ఈ సమయంలో కారు ముందు ఇంజన్ భాగంలో పాము ఉన్నట్లు గుర్తించిన స్థానికులు చౌదరికి తెలపారు. వెంటనే ఆయన ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీకి సమాచారం అందించారు. సొసైటీ నుంచి వచ్చిన మహ్మద్ అస్లాం, మెకానిక్ సాయంతో ఇంజిన్ కింది భాగంలో ఉన్న పాము పిల్లను బయటకు తీశారు. ఇంజిన్‌లోకి పాము ఎలా వెళ్లిందో తెలియదని చౌదరి తెలిపారు.





వెంకయ్యనాయుడుకు వీడ్కోలు పలుకుతున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్



మండలి స్పీకర్ స్వామిగౌడ్

ఉపరాష్ట్రపతికి వీడ్కోలు

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఒకరోజు పర్యటన ముగించుకుని మంగళవారం నగరం నుంచి ఢిల్లీకి బయలుదేరారు. బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర మంత్రులు పలువురు వీడ్కోలు పలికారు.

\- సాక్షి, సిటీబ్యూరో

ఇక బస్!

సాక్షి, సిటీబ్యూరో: రాజధానిలో తిరుగుతున్న వాహనాల్లో ఆర్టీసీ బస్సుల వాటా 0.07 శాతం. ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో వీటి షేర్ 5.32 శాతం. నగర ట్రాఫిక్ పోలీసుల గణాంకాలు చెప్తున్న వాస్తవాలు ఇవి. ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లతో పోలిస్తే ఆర్టీసీ వారు సుశిక్షితులు. అయినప్పటికీ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటంలో వీరే ముందుంటున్నారు. ఇదే ఒక్కోసారి ఎదుటివారి ఉసురు తీస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గడిచిన 20 నెలల కాలంలో 5872 కేసులు నమోదు చేసి, రూ.21,84,350 జరిమానా విధించారు.

ప్రమాదకారకాల్లో నాలుగో స్థానం...

నగర ట్రాఫిక్ విభాగం అధికారులు ప్రమాదకారకాలుగా మారుతున్న వాహనాలకు సంబంధించి ప్రతి ఏడాదీ జాబితా రూపొందిస్తారు. ఇందులో ద్విచక్ర వాహనాల నుంచి గుర్తుతెలియని వాహనాల వరకు 15 కేటగిరీలు ఉన్నాయి. ఈ పట్టికలో ఆర్టీసీ బస్సులు నాలుగో స్థానాన్ని ఆక్రమించాయి. తొలి మూడు స్థానాల్లో ద్విచక్ర, త్రిచక్ర తేలికపాటి వాహనాలు ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు మొత్తం 1389 ప్రమాదాలో చోటు చేసుకోగా... ఆర్టీసీ బస్సుల వల్ల జరిగినవి 74 ఉన్నాయి. చివరకు అత్యంత ర్యాష్‌గా ప్రయాణిస్తాయని భావించే డీసీఎంల కంటే ఆర్టీసీ బస్సులు దాదాపు నాలుగింతల ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

రెండు రకాలుగా వడ్డింపు...

సిటీలో ఆటోల తరవాత ఆ స్థాయిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించేది ఆర్టీసీ బస్సులే అన్నది పోలీసు అధికారుల మాట. వీటివల్లే అనేక చోట్ల ఇబ్బందులు వస్తున్నాయన్నది ఇప్పటికే అనేకసార్లు చర్చనీయాంశమైంది. ఆర్టీసీ డ్రైవర్లు పాల్పడుతున్న ఉల్లంఘనల్లో బస్–బేల్లో పార్క్ చేయకపోవడం, స్టాప్ లైన్ క్రాసింగ్, సిగ్నల్ జంపింగ్, స్పీడ్ టర్నింగ్‌లే ఎక్కువగా ఉంటున్నాయి. ఇవే ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ బస్సులు పాల్పడుతున్న ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఓ పక్క స్పాట్ చలాన్, మరోపక్క ఈ–చలాన్ రూపంలో వడ్డిస్తున్నారు.

ఉల్లంఘనులతోనే కట్టిస్తున్నారు...

ఆర్టీసీ బస్సుల వల్ల జరుగుతున్న ఉల్లంఘనలు, ప్రమాదాలు, పెండింగ్ ఈ–చలాన్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ విభాగం అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టీసీ డ్రైవర్లలో అవగాహన పెంచడానికి సంయుక్త కమిటీలు సైతం ఏర్పాటు చేశారు. ఎడ్యుకేషన్ మెటీరియల్ తయారు చేసి డిపోల వారిగా డ్రైవర్లకు పంపిణీ చేస్తూ అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. మరోపక్క ఆర్టీసీ బస్సులపై విధించిన జరిమానాలను పక్కాగా వసూలు చేస్తున్నారు. డిపోల వారీగా జరిమానా మొత్తాన్ని చెల్లిస్తున్న అధికారులు... దాన్ని ఉల్లంఘనకు కారకులైన డ్రైవర్ల జీతం నుంచి కట్ చేస్తున్నారు.

ఇవీ గణాంకాలు:

- సిటీలో మొత్తం వాహనాలు: 50.58 లక్షలు
- ఆర్టీసీ బస్సుల సంఖ్య: 3700 (0.07 శాతం)
- జూలై వరకు రోడ్డు ప్రమాదాలు: 1389
- ఆర్టీసీ బస్సుల వల్ల జరిగినవి: 74 (5.32 శాతం)
- 20 నెలల్లో ఆర్టీసీ బస్సులపై జారీ అయిన చలాన్లు: 5872, జరిమానా: రూ.21,84,350.

సాక్షి మేడ్చల్

హైదరాబాద్

బుధవారం | ఆగస్టు | 23 | 2017



న్యూస్ బాక్స్

నేడు 104 వైద్యసేవలు

ఘట్‌కేసర్ టౌన్ : ఘట్‌కేసర్ క్లస్టర్ కీసర మండలంలోని రాజీవ్‌గృకల్ప, ఆహ్మాద్ గూడలో బుధవారం 104 వైద్యసేవలు అందిం చనున్నట్లు జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం

ఘట్‌కేసర్ : జాతీయ సేవ పథకం ద్వారా విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని పొందడానికి అవకాశం ఉందని రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కోట వెంకటేష్ అన్నారు. మండలంలోని అనురాగ్ విద్యాసంస్థల్లో మంగళవారం నూతన ఎన్‌ఎస్‌ఎస్ విభాగాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల కంటే సమాజంలోనే ఎక్కువ విజ్ఞానం ఉందన్నారు. సమాజాన్ని దగ్గరగా చూసి అక్కడి సమస్యలపై అవగాహన కల్గించుకోవడానికి ఎన్‌ఎస్‌ఎస్ దోహదపడు తుందన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సమ్ములాల్, అనురాగ్ విద్యాసంస్థల ప్రొగ్రాం అధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్ల ఐక్యత అవసరం

ఘట్‌కేసర్: ఫొటోగ్రాపర్లంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని ఫొటోగ్రాఫర్ల సంఘం మండలాధ్యక్షుడు మీసాల సత్యం అన్నారు. మండలంలోని ఘణాపూర్‌లో మంగళవారం ఫొటో గ్రాఫర్ల మండల సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, వెంకటేష్, ఉదయ్,విజయ్, శేఖర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి, జ్ఞాన్ కుమార్,వినోద్, రవీందర్‌రెడ్డి, రహీం, అరవింద్‌తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ధర్నా పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న తపస్ నాయకులు

మేడ్చల్: సెప్టెంబర్ 1 న ఉపాధ్యాయులు తలపెట్టిన సాముహిక సెలవులు, ధర్నా కార్యక్రమ పోస్టర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నాయకులు మంగళవారం గిర్మాపూర్ పాఠశాలలో విడుదల చేశారు. ధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలని జిల్లా తపస్ అధ్యక్షుడు గడప నవీన్ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

'కాళేశ్వరం'తో చెరువులకు శోభ





కాళేశ్వరం ప్రాజెక్టనిర్మాణం పై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న కలెక్టర్ ఎంవీరెడ్డి, మేడ్చల్ఎమ్మెల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డి,హాజరైన రైతులు

శామీర్‌పేట్ : మేడ్చల్‌లోని అన్ని చెరువులు నింపుతామని ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట్‌లోని తుర్కపల్లిలో గల బా లాజీ ఫంక్షన్ హాల్లో మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మేడ్చల్, శామీ ర్‌పేట్ మండల ప్రజాప్రాయ సేకరణకార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమానికి కలెక్టర్ ఎంవీ రెడ్డి, అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కాళేశ్వరం నుంచి శామీర్‌పేట్ పెద్ద చెరువుతో పాటు మిగితా గ్రామాల్లోని అన్ని చెరువులకు నీళ్లఅందించే భాగంలో వచ్చే లాభాలు, సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిండంతో పాటు ప్రజల అభిప్రాయాలు సేకరించి నివేదిక తయారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్రంలోని 13 జిల్లాలోని 18.26 లక్షల ఎకరాల భూమిని సాగులోనికి తెచ్చేందుకు గోదావరి, ప్రాణహిత నదుల సంగమం కేంద్రం దిగువన కాశేశ్వరం దగ్గర మేడిగడ్డ గ్రామం వద్ద ఆనకట్టను, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కుఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించేందుకు మేడిగడ్డ, ఎల్లం పల్లి మధ్యలో మరో రెండు ఆనకట్టలను(ఒకటి సుందిళ్ల, మరొకటి అన్నారం) వద్ద ఆనకట్టలను నిర్మాణాలు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించామన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం 7 లింకులుగా విభజించామన్నారు. సాగునీటి అవసరాల నిమిత్తం నీటిని మళ్లించడం కొరకు గ్రావిటీ కాలువలు, సొరంగాలు ఎత్తిపోతలు జలాశయాల వ్యవస్థను తగిన సామర్థ్యంతో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థలో వరుసగా 1531 కిలో మీటర్లు, 203 కిలోమీటర్లు, 98 కిలోమీటర్లు పొడవుతో కాలువలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రతిపాదనకు చిన్న చిన్న మార్పులను సూచిస్తూ సంపూర్ణ మద్దతు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్ ఎంవీ రెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టనష్టాలను పరిగణలోనికి తీసుకుని రైతులు, మత్స్యకారులు, వివిధ కులాల పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతరలు వారి పూర్తి స్థాయి అభిప్రాయాలు తీసుకుని పూర్తి నివేదిక పంపిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మద్దతు తెలిపిన శామీర్‌పేట్, మేడ్చల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యక్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎస్‌సీ,కొండపోచమ్మ ప్రాజెక్ట్ ఈఈ వేణు,మండల ప్రతేక అధికారి కౌటిల్యారెడ్డి, ఇరిగేషన్ ఈఈ భీం ప్రసాద్, ఆర్డీఓ హన్మంతరెడ్డి, జేసీ ధర్మారెడ్డి,పంచాయతీ రాజ్ అధికారి సురేశ్‌మోహన్, పొలీషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కవిత, ఎంపీపీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, రైతు సేవాసహకార సంఘం చైర్మన్‌వంగాపెంటారెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఏడీఏ(వ్యవసాయశాఖ)శోభారాణి,జడ్పీటీసీ బాలేష్, తుర్కపల్లి సర్పంచి నీరుడి క్రిష్ణ, ఎంపీటీసీ జహంగీర్,వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు, రైతుసంఘాల నాయకులు, మత్స్య సంఘం నాయకులు, వివిధ కుల వృత్తుల వారు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవులతోనే మనిషి మనుగడ



భారీ మొక్కను నాటుతున్న ఎమ్మెల్సీ ప్రభాకర్

ఘట్‌కేసర్‌టౌన్ : మనిషి మనుగడకు అడవులే ప్రధానమని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఓఆర్ఆర్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల పీఏల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంచడానికి ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపడుతోందని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కలను అందజేస్తున్నామని, వాటిని కుటుంబ సభ్యుల్లా పెంచాలని సూచించారు. ఎమ్మెల్యే, మంత్రుల పీఏల ఆధ్వర్యంలో మొక్కలను నాట డం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, కందుల కుమార్‌ముదిరాజ్ మంత్రులు, ఎమ్మెల్యేల పీఏలు సంపత్‌కుమార్, సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజి రెడ్డి, శ్రావణ్, రాఘవేంద్ర, పీఎన్ నాయుడు, ప్రకాష్, వంశీ, రాజేష్, సుభాన్‌రెడ్డి పాల్గొన్నారు.

'మల్లారెడ్డి'లో ఉషారుగా ఫ్రెషర్స్ డే



ఫ్రెషర్స్ డే లో విద్యార్థినుల నృత్యాలు

మేడ్చల్ రూరల్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల 16 వ్యస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డేను మంగళవారం ఘనంగా ని ర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఫ్యాషన్ షో ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి , డీన్ ధనుంజయ, ఆచార్యులు రాజేశ్వరన్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ కోసం ఇంటర్వ్యూ

ఘట్‌కేసర్ టౌన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందే నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శోభ తెలిపారు. పది ఆ పై చదివిన 18–26 సంవత్సరాలలోపు వారు అర్హులని, శిక్షణా కాలంలో ఉచిత వసతితో పాటు, భోజనం, యూనిఫాంలను అందజేస్తారన్నారు.

ఘనంగా కాంగ్రెస్ మండలాద్యక్షుడి జన్మదినం



చైల్డ్ గైడెన్స్ సెంటర్‌లో నోట్‌బుక్స్‌ను అందజేస్తున్న మహేష్‌గౌడ్

ఘట్‌కేసర్‌టౌన్: కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ గైడెన్స్ సెంటర్‌లోని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు చాక్‌లెట్లను అంద జేశారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మైనారిటీ సెల్ మండలాధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూమ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎంపాల సుధాక ర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మె రుగు నరేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్, దేవేందర్ ముదిరాజ్, బండ్ల గూ డ నాగేష్‌గౌడ్, నరేందర్ రమేష్, అ క్బర్, అబుబుద్దీన్, బబ్లు పాల్గొన్నారు.

హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

చందా దందాలను సహించం

సాక్షి, సిటీబ్యూరో:

కమిషనర్ మహేందర్‌రెడ్డి

- గణేష్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు
- సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు



సిటీ పోలీసులకు అత్యంత కీలక ఘట్టంగా భావించే గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో అధికారులు అత్యంత అప్రమత్తమయ్యారు. గణేష్ ఉత్సవ కమిటీతో పాటు మండప నిర్వాహకులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. చందాల వసూళ్ల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బందోబస్తు చర్యల్లో నిర్లక్ష్యానికి తావివ్వద్దని, సున్నిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీసులు నిర్దేశించిన ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. అత్యంత సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలు ఎక్కువగా ఉన్న దక్షిణ, పశ్చిమ, తూర్పు మండలంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు నిఘా, గస్తీ పెంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగర వ్యాప్తంగా తనిఖీలు, సోదాలు నిర్వహించాలన్నారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా టపాసులు కాల్చడంపై ఆంక్షలు విధించారు. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చడాన్ని నిషేధిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ఏమరుపాటు, నిర్లక్ష్యానికి తావిచ్చినా ఉపేక్షించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. మరోపక్క పోలీసుస్టేషన్లు, డివిజన్ల వారిగా ఉన్న సిబ్బంది, అవసరమైన అదనపు బలగాలకు సంబంధించి పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. ఉత్సవాలు ప్రడడారంభమయ్యేలోపు మరిన్ని విడతల్లో ఈ తరహా సమావేశాలు నిర్వహించనున్నారు. టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచ్, డిటెక్టివ్ విభాగం, సిటీ సెక్యూరిటీ వింగ్ తదితర విభాగాలకు చెందిన పోలీసులు నిర్వర్తించాల్సిన విధులను ఎప్పటికప్పుడు నిర్దేశిస్తున్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసిన తరవాత ఉత్సవాలు జరిగే పన్నెండు రోజులూ ఆ ప్రాంతాలను బాంబు స్క్వాడ్ నిపుణులు, డాగ్ స్క్వాడ్ ప్రతి రోజూ రెండు సార్లు చొప్పున తనిఖీ చేయనున్నాయి. గణేష్ ఉత్సవాలకు చందాల వసూలు పేరుతో ఎవరైనా దౌర్జన్యాలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

కేసు..తిరకాసు

- బైక్ చోరీ కేసులో పోలీసుల తత్సారం
- పరిధుల పేరుతో వివాదం
- నెల రోజులుగా కేసు నమోదు చేయని వైనం



బైక్‌ను చోరీ చేస్తున్న దొంగ

రాంగోపాల్‌పేట్: నగర పోలీసు వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళుతున్నట్లు ముఖ్యమంత్రి నుంచి పోలీసు బాస్‌ల వరకు ఊదరగొడుతూనే ఉన్నారు. అయితే క్షేత్రస్థాయి అధికారులు మాత్రం అందుకు తగినట్లుగా స్పందించడం లేదు. ఒక బైక్ చోరీకి గురై 35 రోజులు గడిచినా పరిధుల పేరుతో రెండు పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు బాధితుడిని తిప్పుకుంటూనే ఉన్నారు. సదరు దొంగ మాత్రం చోరీ చేసిన వాహనంపైనే దర్జాగా తిరుగుతూ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. కేసు రిజిష్టర్ చేయకపోగా బాధితుడినే దొంగగా అనుమానిస్తు న్నారు. వివరాల్లోకి వెళితే....లాలాపేట్‌కు చెందిన శివ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ఓ స్టాల్‌లో పనిచేస్తున్నాడు. జూలై 16న అతను 10 నంబర్ ప్లాట్ ఫాం సమీపంలోని రైల్వే స్టాఫ్ ఫ్రీ పార్కింగ్‌లో తన పల్సర్ బైక్‌ను (టీఎస్ 03ఈబీ 8307)పార్కింగ్ చేశాడు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అతడి బైక్ ను ఎత్తుకెళ్లాడు. ఈ విషయం సీసీ టీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డయ్యి ంది. దీంతో బాధితుడు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్ల గా అది తమ పరిధిలోకి రాదని గోపాలపురం పోలీసులకు ఫిర్యా దు చేయాలని సూచించారు. బాధితుడు గోపాలపురం డీఎస్సై శంకర్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయగా అది తమ పరిధి కాదని చెప్పాడు. దీంతో అతను రెండు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతుండగా గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేయబోమని వివరాలు తీసుకుని, బండి దొరికితే ఇచ్చేస్తామని చెప్పారు. ఎఫ్ఐఆర్ మాత్రం నమోదు చేయలేదు.

దొంగిలించిన వాహనంపై స్నాచింగ్‌లు

దొంగిలించిన వాహనంపై దొంగ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. ఈ నెల 21న లాలాగూడ పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ మహిళ నడుచుకుంటూ వెళుతుండగా సదరు వాహనంపై వచ్చిన వ్యక్తి ఆమె మెడలో గొలుసు లాక్కుని పోయాడు. వాహనం నంబర్ ఆధారంగా లాలాగూడ పోలీసులు శివను పిలిపించి నీవే చైన్ స్నాచింగ్ చేశామని చెప్పడంతో అతను ఆందోళనకు గురయ్యాడు. అసలే బైక్ పోగొట్టుకుని బాధపడుతున్న అతడిని స్టేషన్‌కు పిలిపించి నిందితుడి లాగా ఫోటోలు తీసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

వేధింపులకు పాల్పడుతున్న యువకుడి రిమాండ్

లింగోజిగూడ: ప్రేమ పేరుతో బాలికను వేధిస్తున్న ఓ యువకుడిని ఎల్‌బీనగర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ నర్సింహ్మా కథనం ప్రకారం.. ఎన్టీఆర్‌నగర్ ఫేజ్–2కు చెందిన బాలికను భరత్‌నగర్‌కు చెందిన యాకుబ్ గత ఏడాదిగా ప్రేమపేరుతో వేధిస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలఎని వెంటపడుతుండటంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు దొంగల అరెస్టు

రూ.4లక్షల సొత్తు స్వాధీనం...



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ భుజంగరావు



స్వాధీనం చేసుకున్న బైక్‌లు

కేపీహెచ్‌బీకాలనీ: వరుస చోరీలకు పాల్పడుతూ తప్పించుకుతిరుగుతున్న ఇద్దరు జేబుదొంగలు, ఒక గజ దొంగను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ. నాలుగు లక్షల విలువైన బంగారు ఆభరణాలు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కూకట్‌పల్లి ఏసీపీ భుజంగరావు, సీఐ కుషాల్కర్, డీఐ బాలక్రిష్ణ మంగళవారం వివరాలు వెల్లడించారు. స్థానిక క్రైమ్ పోలీసులు రాత్రి వేళల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా కేపీహెచ్‌బీకాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మందాల ఇంద్రసేనారెడ్డి, సయ్యద్ తాజుద్దీన్, షేక్‌బాబాలను అదుపులోకి తీసుకునికి విచారించగా ఇంద్రసేనారెడ్డిని గజ దొంగగా గుర్తించారు. అతడిపై కూకట్‌పల్లి, మియాపూర్, ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ల పథిలో పలు చోరీ కేసులు ఉన్నట్లు తెలిపారు. గత ఫిబ్రవరిలో బాలానగర్ పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా ఇటీవలే బయటికి వచ్చాడన్నారు. అతడి నుంచి రూ.3.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నాలుగు బైక్‌లు, ఒక టీవీ, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. బస్సుల్లో ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు, పర్సులను దొంగిలిస్తున్న సయ్యద్ తాజుద్దీన్‌పై ఐదు కేసులు ఉన్నట్లు తెలిపారు. అతడి నుంచి రూ.35వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. బ్యాగ్‌లు, పర్సులు, నగదు దొంగిలించే షేక్ బాబాపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు నమోదుకాగా అతని వద్ద నుంచి రూ. 10వేలు స్వాధీనం చేసుని రిమాండ్‌కు తరలించారు. దొంగలను అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు. ఒక కానిస్టేబుల్, హోంగార్డులకు రివార్డులను అందజేసినట్లు పేర్కొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు జైలు

అమీర్‌పేట: భార్య బలవన్మరణానికి కారకుడైన భర్తకు నాంపల్లి ఏడవ మెట్రో పాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఐదేళ్ల జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. బోరబండ బంజారానగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్, బోజగుట్టకు చెందిన శ్రావణి దంపతులు. మద్యా నికి బానిసైన ప్రవీణ్ తరచూ తాగివచ్చి భార్యను శారీరకంగా, మానసికంగా హింసిం చేవాడు. అతడి వేధింపులు భరించలేక 2014 మే 31న ఆమె నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తీవ్రంగా గాయపడిన శ్రావణి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందింది. నిందితుడు కుమార్‌పై ఎస్ఆర్‌నగర్ పోలీసు లు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

ఇద్దరు దొంగల అరెస్టు

60 తులాల బంగారం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

అడ్డగుట్ట: రైళ్లలో ప్రయాణికుల దృష్టి మరల్చి బంగార ఆభరణాలు ఎత్తుకెళుతున్న ఇద్దరు వ్యక్తులను జీఆర్‌పీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రైల్వే ఇన్‌చార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. హర్యానాకు చెందిన రోషన్ లాల్, రణధీర్ అనే వ్యక్తులు రద్దీగా ఉండే రైళ్లలో ప్రయాణికులను టార్గెట్ చేసుకుంటారు. సిగ్నల్స్ వద్ద రైలు ఆగగానే మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు లాక్కొని దూకి పరారయ్యేవారు. దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో మరో ఇద్దరితో కలిసి దొంగతనం చేసి పారిపోయారు. నిజామాబాద్‌లో చోరీసొత్తును అమ్మేందుకు ప్రయత్నిస్తున్న రోషల్, రణధీర్‌లను నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 60 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు, పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ప్రేమ విఫలమై.. విద్యార్థి ఆత్మహత్య

లింగోజిగూడ: యువతి తన ప్రేమను నిరాకరించిందని వనస్థాపానికిలోనైన బీటెక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్‌కు చెందిన సాయికిరణ్(20) ఎల్‌బీనగర్ మసీదు గల్లీలో తన స్నేహితులతో కలిసి ఉంటుటూ, మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. అతను ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. సదరు యువతి అతని ప్రేమను తిరస్కరించడంతో మనస్థాపానికి లోనైన సాయికిరణ్ సోమవారం అర్ధరాత్రి ఇంటిపై ఉన్న స్టోర్ రూంలోకి వెళ్లి ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం దీనిని గుర్తించిన స్నేహితులు నారాయణగూడలో ఉంటున్న అతడి సోదరుడికి సమాచారం అందించారు. అతను సంఘటనాస్థలానికి చేరుకుని మృతుడి బ్యాగుల్లో గాలించగా ప్రేమ విషయం వెల్లడయ్యింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహ్మా తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం

నిందితులపై కేసు నమోదు

లింగోజిగూడ: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను నమ్మించి మోసం చేసిన వ్యక్తులపై ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఓ వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. ఎస్ఐ నర్సింహ్మా కథనం ప్రకారం... కర్మన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన సుమతికి గత ఏడాది మీర్‌పేట లెనిన్‌నగర్‌కు చెందిన సుధాకర్ పరిచయమయ్యాడు. తనకు తెలిసిన మోహన్‌రావు అనే వ్యక్తికి ముఖ్యమంత్రి దగ్గరి బంధువని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాడని నమ్మించి సుమతికి అతడిని పరిచయం చేశాడు. అనంతరం మోహన్‌రావు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమెను నమ్మించి నాగోలు స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో రెండు సార్లు కలిసి రూ.9లక్షలు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోగా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. సుధాకర్, మోహన్‌రావు, నగేష్, వినోద్, శరత్‌తో పాటు మరో వ్యక్తి తన వద్ద డబ్బులు కాజేసినట్లు గుర్తించిన బాధితురాలు ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సుధాకర్ అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నారు.

ఆరుగురికి జైలు

కాచిగూడ: వివిధ కేసుల్లో ఆరుగురు వ్యక్తులకు న్యాయస్థానం 3రోజుల జైలు శిక్ష విధించినట్లు కాచిగూడ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ, హోంగార్డు పట్ల దురుసుగా వ్యవహరించి విధులకు అటంకం కల్పించిన చత్రినాక శివగంగానగర్ ప్రాంతానికి చెందిన ప్రేమ్‌దాస్, శ్రీహరి,, మద్యం మత్తులో పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న గోల్నాక ప్రాంతానికి చెందిన వెంకటేష్, కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన శివశంకర్,, నింబోలిఅడ్డకు చెందిన సాయిప్రసాద్, ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనానికి ప్రయతి ్నంచిన ఫలక్‌నుమా మహ్మద్ అబ్దుల్ హాఫీజ్‌లను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం




అభిషేక్ ఠాగూర్, ఆకాష్ మృతదేహాలు

నాచారం: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఓల్డ్ మల్లాపూర్‌కు చెందిన అభిషేక్ ఠాగూర్(19) మెకానిక్‌గా పని చేసేవాడు. పిట్టలబస్తీకి చెందిన తన స్నేహితుడు ఆకాష్ (12)తో కలిసి మంగళవారం బైక్‌పై మల్లాపూర్ ప్రధాన రోడ్డు మీదుగా వెళుతుండగా మోడి ఆపార్టు మెంట్ సమీపంలో మినీలారీని ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నిస్తూ డివైడర్‌కు ఢీ కొని కిందపడ్డారు. లారీ వెనక చక్రం అభిషేక్ మీదుగా వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.తీవ్రంగా గాయపడిన ఆకాశ్‌ను నాచారం ప్రసాద్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ లక్ష్మణ్ అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాశావికం

కూతుళ్లతో కలిసి కోడలికి వాతలు పెట్టిన అత్త

గోల్కొండ : తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఓ అత్త గర్భవతి అయిన కోడలికి వాతలు పెట్టిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగికి చెంగిన వహీదా ఫాతిమాకు, లంగర్‌హౌజ్ హాషమ్ నగర్‌కు చెందిన ఆజమ్ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కాగా వహీదా ఫాతిమా ప్రస్తుతం గర్భవతి. వారు అక్బర్‌పురాలో ఆజమ్ తల్లి ఖమర్ ఇంట్లో ఉంటున్నారు. వహీదా ఫాతిమా ఆ ఇంటిని తన పేరున రాయాలని కోరుతుండటంతో అత్తా కోడళ్ల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి వహీదా అత్తా ఖమర్ ఆడపడులు యాస్మి, యూసుఫా, మరిది హమీద్ తదితరులు అక్బర్‌పురాలో ఒంటరిగా ఉన్న వహీదా వద్దకు వచ్చారు. ఆజమ్‌కు విడాకులు ఇవ్వాలని లేని పక్షంలో అంతు చూస్తామని బెదిరించారు. వారి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఖమర్ తమ కూతుళ్లతో కలిసి ఇనుప రాడ్డును కాల్చి వహీదా కాళ్లు, చేతులపై వాతలు పెట్టింది. బాధితురాలు లంగర్‌హౌజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వహీదా ఇల్లు గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున కేసును గోల్కొండ పీఎస్‌కు బదిలీ చేశారు.

రెండేళ్ల చిన్నారిపై లైంగికదాడి

పహాడీషరీఫ్: రెండేళ్ల చిన్నారిపై ఓ యువకుడు లైంగికదాడికి పాల్పడిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటకు చెందిన దంపతులు తుక్కుగూడలోని ఓ థియేటర్‌లో పని చేస్తున్నారు. వారికి ఒక కుమార్తె ఉంది. అదే థియేటర్‌లో పని చేస్తున్న నాగర్‌కర్నూల్‌కు చెందిన నర్సింహ్మ(19) అనే యువకుడు ఈ నెల 13న చిన్నారిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలికకు రక్తస్రావం కావడంతో గుర్తించిన తల్లిదండ్రులు నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా లైంగికదాడి జరిగినట్లు వైద్యులు పేర్కొన్నారు. పోలీసులు నిందితుడిపై నిర్భయ, అత్యాచారం కేసులు నమోదు చేశారు.

గ్రాంట్ల పేరుతో 'టెండర్'

- ప్రభుత్వ రంగ సంస్థ నుంచి రూ.5.5 లక్షలు స్వాహా
- నిందితుడిని అరెస్టు చేసిన సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు



సీసీఎస్ స్లగ్...

సాక్షి, సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ ఇప్పిస్తానంటూ ప్రభుత్వ రంగ సంస్థకు రూ.5.5 లక్షల టోకరా వేసిన నిందితుడిని సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన అంజద్ సోహైల్ అహ్మద్ ఢిల్లీ కేంద్రంగా ఈ మోసానికి పాల్పడ్డాడని, అతడిపై గుజరాత్‌లోనూ కేసులు ఉన్నట్లు డీసీపీ అవినాష్ మహంతి మంగళవారం తెలిపారు. అంజద్ ఆన్‌లైన్‌లో టెండర్247. కామ్ పేరుతో వెబ్‌సైట్ ఏర్పాటు చేశాడు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మానవ వనరుల అభివృద్ధి సంస్థకు (హెచ్ఆర్డీ) తాము అనుబంధంగా పని చేస్తున్నామని, తమ వద్ద రిజిస్టర్ చేసుకుంటే వివిధ టెండర్ల సమాచారంతో పాటు గ్రాంట్లు సైతం ఇప్పిస్తామంటూ ప్రచారం చేసుకున్నాడు. దీనికి ఆకర్షితులైన బంజారాహిల్స్‌లోని ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.శ్రీనివాస్ రఘు తన సంస్థ తరపున రూ.17 వేలు చెల్లించి రిజిస్టర్ చేసుకున్నాడు. హెచ్ఆర్డీ ఆధీనంలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ అందించే గ్రాంట్‌కు సంబంధించిన టెండర్లు ఉన్నాయంటూ అంజద్ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచాడు. దీంతో తెలంగాణ, ఏపీలకు ఉమ్మడిగా పని చేస్తున్న ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ (ఏపీపీసీ) ఈఎండీ కింద రూ.లక్ష చెల్లించేందుకు సిద్ధమై అంజద్‌ను సంప్రదించింది. తన భార్య బ్యాంకు ఖాతా వివరాలు ఇచ్చిన నిందితుడు అందులో నగదు జమ చేయించుకున్నాడు. రాష్ట్రంలోని సిద్దిపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్ జిల్లా కేంద్ర పథకాల అమలుకు సంబంధించిన టెండర్ ఏపీపీసీకే దక్కిందని నమ్మించి రూ.2.27 కోట్లు పొందడానికి రూ.4.44 లక్షలు గ్యారెంటీగా చెల్లించాలని చెప్పాడు. దీంతో ఏపీపీసీ తరపున శ్రీనివాస్ ఆ మొత్తాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రాబ్యాంక్ నుంచి నిఫ్ట్ పద్ధతిలో అంజద్ చెప్పిన ఖాతాలోకి జమ చేశాడు. అయితే ఈ ఖాతాపై అనుమానం వ్యక్తం చేస్తూ బ్యాంకు అధికారులు ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్‌కు ఈ-మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వడంతో దీనిపై ఆరా తీసిన ఏపీపీసీ అధికారులు జరిగిన మోసం తెలుసుకుని సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసీపీ కేసీఎస్ రఘువీర్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ జి.శంకర్‌రాజు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్న నేపథ్యంలో ఇలాంటి నేరాలే చేసిన ఆరోపణలపై అంజద్‌ను గుజరాత్‌లోని అడాల్జ్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో అక్కడికి వెళ్లిన బృందం నిందితుడిని పీటీ వారెంట్‌పై అరెస్టు చేసి సిటీకి తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించింది.

26, 27 తేదీల్లో ఆగస్టు ఫెస్ట్



పంజగుట్ట: హైదరాబాద్ నగరం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, ఎన్నో కొత్త పరిశ్రమలు నగరానికి వస్తున్నాయని ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ నెల 26, 27వ తేదీల్లో గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి)లో నిర్వహించనున్న 'ది ఆగస్టు ఫీస్ట్' కరపత్రాన్ని, పోస్టర్‌ను ఆయన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాలా కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లలో నగరంలో సుమారు 2500 పైగా కొత్త పరిశ్రమలు వచ్చాయన్నారు. హైదరాబాద్‌కు సామర్థ్యం మేరకు ఇంకా రావల్సి ఉన్నట్లు తెలిపారురు. గత ఐదేల్లుగా నిర్వహిస్తున్న ఆగస్టు ఫీస్ట్ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనకరంగా ఉందని, ఈ సంవత్సరం కూడా కొత్త పరిశ్రమల రంగంలో స్టార్టప్ చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా వ్యాపారంలోకి రావాలనుకునే వారు ఒకచోట చేరి నిపుణుల అనుభవాలను పంచుకోవచ్చునన్నారు. గుత్తా జ్వాల మాట్లాడుతూ .. క్రీడలతో ఫిట్‌గా ఉండడమే కాకుండా వారి మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుందన్నారు. క్రీడల్లో రాణించాలనుకునే వారికి, క్రీడా రంగంలో వ్యాపారం చేయాలనుకునే వారికి ఈ ఫీస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న స్పోర్ట్ కార్నీవాల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు ఫీస్ట్ కో-ఫౌండర్ ఆది వేమూరు మాట్లాడుతూ.. 2013లో ఆగస్టు ఫీస్ట్ ప్రారంభించామని, అప్పుడు 500 మంది రాగా 2016లో 10000 మంది కొత్తగా పారిశ్రామిక రంగంలోకి రావాలనుకునే వారు ఫీస్ట్‌ను ఉపయోగించుకున్నట్లు తెలిపారు.

ఆయుధాలకు యునిక్ కోడ్

- వివరాలు సేకరించాలని రాచకొండ సీపీ ఆదేశం
- డాటాను ఎన్‌డీఏఎల్‌లో నిక్షిప్తం చేయనున్న అధికారులు

సాక్షి, సిటీబ్యూరో: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో సాయుధులు ధరించే ఆయుధాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య(యునిక్ కోడ్)ను కేటాయించనున్నారు. ఇతర ప్రాంతాల్లో నేరం జరిగిన సందర్భాలతో పాటు ఇతర నగరాలకు వెళ్లినప్పుడు అక్కడి పోలీసులు చేసిన దాడుల్లో ఆయుధాలతో వ్యక్తులు పట్టుబడుతుండటం...వీరికి ఆయుధ లైసెన్స్ ఉందా అని తెలుసుకునేందుకు చాలా సమయం తీసుకుంటుండడంతో ఆయా కేసుల్లో పురోగతి ఉండటం లేదు. పోలీసు దాడుల్లో పట్టుబడిన వారికి ఆయుధ లైసెన్స్ ఉన్నా వారి చెరలోనే కొంతకాలం పాటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఈ అవరోధాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం రాచకొండ పోలీసులు నేషనల్ డేటాబేస్ ఆన్ ఆర్మ్స్ లైసెన్స్(ఎన్‌డీఏఎల్)లో నిక్షిప్తం చేసేందుకు సాయుధుల వివరాలను పొందుపరిచేందుకు వారి డేటాను సేకరించాలని పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు సేకరించిన పూర్తి సమాచారాన్ని పంపడంతో పాటు మరికొంత మంది ఉంటే వారి ఆయుధాల సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ డేటాను ఎన్‌డీఏఎల్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా ఆయుధ యజమానులకు 'ఆధార్' నంబర్ మాదిరిగానే విశిష్ట గుర్తింపు సంఖ్యను కేంద్రం జారీ చేయనుంది. దీనిని ఆయుధదారులకు తెలపడంతో వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన సమయాల్లో ఒకవేళ పోలీసులు పట్టుకున్నా లైసెన్స్ కోడ్ నంబర్ చెబితే ఆన్‌లైన్‌లోనే చెక్‌చేసి సజావుగా ఉంటే వదిలిపెట్టే అవకాశముంది. చాలా నేరాల్లో సాయుధులను గుర్తించడంలో ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

మర్యాదపూర్వక భేటీ



శ్రీలంకకు చెందిన డాక్టర్ చందనా జయవర్ధనేతో సమావేశమైన విశ్వవిద్యాలయం అధికారులు

రాజేంద్రనగర్: శ్రీలంకకు చెందిన పెరడీనియా విశ్వవిద్యాలయం, వ్యవసాయ విస్తరణ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చందనా జయవర్ధనే మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వి.ప్రవీణ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ విద్యారంగంలో కలిసి పని చేయడానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. ఫిబ్రవరిలో శ్రీలంకలో విస్తరణ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఫ్యాకల్టీ పరస్పర మార్పిడి అవకాశాలపై చర్చించారు. రెండు విశ్వవిద్యాలయాలకు చెందిన యూజీ, పీజీ విద్యార్థులు కోర్సు వర్కు, పరిశోధనకు సంబంధించిన సహకారం అందించనున్నామన్నారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య వివిధ అంశాలకు సంబంధించి ఎంఓయూపై చర్చించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ కె.ఆనంద్‌సింగ్, డాక్టర్ వెంకురెడ్డి, డాక్టర్ ఎం.ఎస్. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాటలో సర్వం కోల్పోయి..

వ్యక్తి ఆత్మహత్య



గంగిరాజు మృతదేహం

బంజారాహిల్స్: పేకాటలో డబ్బులు పోగొట్టుకొని దివాళా తీసిన ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గంగిరాజు(35) జూబ్లీహిల్స్ రోడ్ నెం. 66లోని ఓ ప్లాట్‌లో వాచ్‌మెన్‌గా పని చేసేవాడు. రెండేళ్ల క్రితం పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న అతను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో మద్యానికి బానిసగా మారిన అతను జీవితంపై విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం సమీపంలోని పార్కులో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కన్న కొడుకు కిడ్నాప్‌నకు యత్నం

నిందితుడి అరెస్ట్

మల్కాజిగిరి: పోషించడం చేతకాక కుమారుడిని అత్తమామల వద్ద వదిలిపెట్టిన ఓ తండ్రి మామ పింఛన్ డబ్బుల కోసం కన్న కొడుకునే కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. మల్కాజిగిరి పోలీసులు కోర్టు ఆదేశాలతో నిందితుడిని అరెస్టు చేశారు.ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం...నేరెడ్‌మెట్‌కు చెందిన కిషోర్, గౌతంనగర్‌కు చెందిన సంధ్యారాణి దంపతులకు కుమారుడు అనంతసాయి(8)ఉన్నాడు. చిన్నతనంలోనే కుమారుడిని పెంచలేమని వారు అనంతసాయిని తాత వెంకటాచారి, అమ్మమ్మ పద్మావతి వద్ద వదిలిపెట్టారు. కిషోర్ విశ్రాంత ఉద్యోగి వెంకటారి వద్దకు వచ్చి తరచూ డబ్బులు తీసుకెళ్లేవాడు. తన అవసరాలకు డబ్బులు ఇవ్వడం లేదన్న కోపంతో కొడుకును తనకు ఇచ్చేయాలని అత్తమామలపై ఒత్తిడి చేయడంతో గత ఏడాది వెంకటాచారి కోర్టును ఆశ్రయించాడు. ఈ ఏడాది మే నెలలో కోర్టు వెంకటాచారి గార్డియన్‌గా ఉంటూ మనవడిని పెంచుకోవచ్చునని ఆదేశాలు ఇచ్చింది. అయితే జూన్ 30న కిషోర్ వెంకటాచారి ఇంటి కి వచ్చి కొడుకును ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీనిపై వెంకటాచారి కోర్టులో ఫిర్యాదు చేయడంతో కిషోర్‌ను అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో మంగళవారం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మిస్టర్ అండ్ మిస్..



ప్రముఖ ఫిల్మ్ అకాడమీ గ్లిట్టర్స్ ఆధ్వర్యంలో మిస్టర్ అండ్ మిస్ ఇండియా-2017 ఆడిషన్స్ మంగళవారం సెక్రటేరియట్ వద్ద గల అమృత కాజిల్ హోటల్‌లో ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎంపికలు సిటీతో పాటు దేశంలో అన్ని ప్రధాన నగరాల్లో నిర్వహించారు. పలువురు యువతలు ఇందులో తమ ప్రతిభను పరీక్షించుకున్నారు. ఫైనల్స్‌ను ఈనెల 24న ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. - సాక్షి, సిటీబ్యూరో





హుస్సేన్ సాగర్‌లో ఆనంద విహారం

షికారు.. హుషారు..



భాగ్యనగరానికి కంఠాభరణంగా భాసిల్లుతున్న ట్యాంక్‌బండ్ అందాలు పర్యాటకులను ఫిదా చేస్తున్నాయి. సాగర్ అలలపై షికారు చేయమంటున్నాయి. భాగమతి విందుకు సిద్ధమంటోంది. ఖైరున్నిసా పార్టీ చేసుకోమంటోంది. భగీరథి బుద్ధుడి చరిత్రను చెబుతానంటోంది. వీరంతా ఎవరనుకుంటున్నారా..! హుస్సేన్ సాగర్‌లో షికారు చేసే బోట్లు.. అలలపై ఆనందాలను పంచే ఏర్పాట్లు. హైదరాబాదులో 'సాగర్ షికారు'ను పర్యాటకులు ఇష్టపడుతున్నారు. దీంతో టీఎస్‌టీడీసీ అధునాతన బోట్లను తిప్పుతోంది. వీటిలో ఓక్కో బోటుకు ఓ ప్రత్యేకత ఉంది.

- సాక్షి,సిటీబ్యూరో

ఖైరున్నీసా

క్రూయిజ్ ఎంటర్‌టైన్‌మెంట్ బోటు

సీటింగ్: 100

వినియోగం: వివాహనంతరం నిర్వహించే విందులకు

ప్రత్యేకత: ఏసీ రెస్టారెంట్, ఏసీ డైనింగ్ హాల్

చార్జి: రూ.15 వేలు

సమయం: రాత్రి 9 నుంచి 11 గంటల వరకు

- ప్రతి రెండు గంటలకు రూ.8 వేలు (ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు)
- సాయంత్రం 6 నుంచి 9 వరకు డ్యాన్స్, అండ్ సాంగ్స్ వంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరికి రూ.100 చెల్లించాలి. పిల్లలకు రూ.70 ఛార్జి చేస్తారు. దాదాపు 40 నిమిషాలు సాగర్ అందాలను చుట్టిరావొచ్చు.





తారామతి

మెకనైజ్డ్ బోటు

సీటింగ్: 50

వినియోగం: బుద్ధవిగ్రహం వీక్షణ

ప్రత్యేకత: మంచి సీటింగ్ సౌకర్యం

చార్జి: రూ.55, పిల్లకు రూ.35.



భగీరథి

మెకనైజ్డ్ బోటు

సీటింగ్: 150

వినియోగం: శని, ఆదివారాలు తిరిగే ఈ బోటులో బుద్ధవిగ్రహం వద్దకు వెళ్లి రావొచ్చు. సెలవు రోజులు, పర్యాటకులు రద్దీగా ఉన్నప్పుడు ఉపయోగిస్తారు.

ప్రత్యేకత: ఒక్కొక్కరికి ఒక్కొక్క సీటింగ్

చార్జి: రూ.55, పిల్లలకు రూ.35.



పాన్‌టూన్

మెకనైజ్డ్ బోటు

సీటింగ్: 80

వినియోగం: బుద్ధవిగ్రహం వద్దకు వెళ్లి రావొచ్చు.

ప్రత్యేకత: ఒక్కొక్కరికి సెపరేట్ సీటు ఉంటుంది. పార్టీలకు కూడా ఉపయోగించుకోవచ్చు. పార్టీలకు రూ.6 వేలు అద్దె తీసుకుంటారు.

టికెట్ చార్జి: రూ.55.





డీలక్స్ బోట్లు

మొత్తం 3

ఒక్కోదానిలో సీటింగ్: 12

చార్జి: రూ.700

సమయం: ప్రతి 15 నిమిషాలకు ఒకట్రిప్పు. దీనికి టైమింగ్ లేదు. స్నేహితులు, కుటుంబాలు కలిసి పార్టీలకు ఉపయోగించుకొవచ్చు. గంటలకు రూ.4 వేలు, రెండు గంటలకు రూ.6 వేలు చార్జి చేస్తారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు అందుబాటులో ఉంటాయి.

పర్యాటకులు ఏమంటున్నారు..

- బుకింగ్ సెంటర్ ఒక్కటే ఉండడంతో శని, ఆదివారాల్లో టికెట్లకు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది.
- అడ్వెంచర్ స్పోర్ట్స్, రాక్ క్లైంబింగ్, రివర్ క్రాస్‌సింగ్, జిప్‌ప్లే, రోప్‌వే, సస్పెన్షన్ బిడ్జిలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, లవ్ హైదరాబాద్, సంజీవయ్య పార్కు, స్నో-వరల్డ్, పీపుల్స్‌ప్లాజాల్లో మరిన్ని పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వాటన్నింటినీ ఒక సర్కిల్‌లోకి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలి.

భాగమతి

క్రూయిజ్ బోటు

సీటింగ్: 80

వినియోగం: వివిధ రకాల విందు వినోదాలకు, సరదాలకి..

ప్రత్యేకత: ఏసీ రెస్టారెంట్, ఏసీ డైనింగ్ హాల్. మ్యూజిక్ సిస్టమ్

బోటు అద్దె: రాత్రి 9 నుంచి 11 గంటల వరకు రూ.10 వేలు.

- ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు, ప్రతి రెండు గంటలకు రూ.6 వేలు. అదనపు సమయం తీసుకుటే ప్రతి గంటలకు రూ.2500 చెల్లించాలి.
- (ఉదయం.. సాయంత్రం సమయంలో సాధారణ టికెట్‌తో దీంట్లో షికారు చేయవచ్చు. ఒక్కొక్కరికి రూ.100 చెల్లించాలి. పిల్లలకు రూ.70. దాదాపు 40 నిమిషాలు సాగర్ అందాలను తిలకించి రావొచ్చు)





రూ.కోటిన్నరతో కొత్త బోట్లు



టీఎస్‌టీడీసీకి లుంబినీ పార్కు బోటింగ్ పాయింట్ మంచి పేరు తెస్తోంది. కోటిన్నరతో 150 మంది కూర్చొనే రెండు బోట్లు త్వరలో వస్తాయి. నవరంబర్‌లో వీటిని ప్రవేశపెడతాం. హుస్సేన్ సాగర్ చుట్టూ మోనోరైలు కూడా తీసుకొస్తాం.

- పేర్వారం రాములు, టీఎస్‌టీడీసీ చైర్మన్

ఆదాయం బాగుంది..



హుస్సేన్‌సాగర్‌లో బోటింగ్‌కు అనూహ్య స్పందన వస్తోంది. మే నెలోనే రూ.కోటి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది జనవరి 1న రూ. 6.8 లక్షల ఆదాయం వచ్చింది. మంచి ఆదాయం సెంటర్‌గా దీన్ని గుర్తించాం.

- మనోహర్, ఈడీ, టీఎస్‌టీడీసీ

పెరుగుతున్న విదేశీయులు



ఏటికేడాదీ విదేశీ పర్యాటకులు పెరుగుతున్నారు. బుద్ధుని చుట్టూ బోటింగ్ రౌండ్స్‌ను ఎంజయ్ చేస్తున్నారు. ఈ మధ్య జాతీయ జెండాను చూడ్డం ప్రత్యేక అనుభూతిగా మారింది.

- సత్యనారాయణ, బోటు డ్రైవర్

అంకితభావం గల సిబ్బంది



హుస్సేన్ సాగర్ బోటింగ్ పాయింట్‌లో 56 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. సెలవు దినాల్లో పర్యాటకులు ఎక్కువగా ఉంటారు. ఆ సమయంలో మా సెలవులు రద్దు చేసుకొని పనిచేస్తాం. డ్రైవర్లకు 15 ఏళ్ల అనుభవం ఉంది. 17 మంది డ్రైవర్లు బోట్లను నడుపుతారు.

- వై. రాజలింగం, అసిస్టెంట్ మేనేజర్

బోటింగ్ వేళలు..

ఉదయం 9 నుంచి
రాత్రి 9 గంటల వరకు

డైరెక్ట్‌గా బుకింగ్ కోసం..

హుస్సేన్‌సాగర్ బోటింగ్ యూనిట్ అసిస్టెంట్ మేనేజర్లను **9666677535**, **9948391752** నెంబర్లలో సంప్రదించవచ్చు.



సర్వ్‌నీడి అనాధాశ్రమంలోని పిల్లలతో విజయ్

ఆ విలువలే నడిపిస్తున్నాయ్..

విజయ్ దేవరకొండ

'అర్జున్ రెడ్డి'.. సిటీలో ఎక్కడ చూసినా ఇప్పుడు ఇదే చర్చ. ఒక్క పోస్టర్‌తో సినీ హీట్‌ను పెంచేసింది. 'పెళ్లిచూపులు' చిత్రంలో క్యూట్ లుక్‌తో ఆకట్టుకున్న విజయ్ దేవరకొండ.. షార్ట్ టెంపర్ మెడికో 'అర్జున్ రెడ్డి'గా కనిపించనున్నాడు. కానీ రియల్ లైఫ్‌లో మాత్రం తాను కంప్లీట్ బీయింగ్ హ్యూమన్ అంటున్నాడు. మంగళవారం సికింద్రాబాద్‌లోని 'సర్వ్ నీడి' అనాధాశ్రమానికి వచ్చి.. అక్కడి పిల్లలతో సరదాగా ఆటలాడుతూ తన చిన్నప్పటి జ్ఞాపకాలను 'సాక్షి'తో పంచుకున్నాడు. ఆ వివరాలు విజయ్ మాటల్లోనే.. - సాక్షి, సిటీబ్యూరో

'నేను చిన్నప్పటి నుంచి కార్పొరేట్ స్కూల్‌లో చదివాను. అక్కడ ఓ పద్ధతైన క్రమశిక్షణ అలవాటు చేశారు. అంతేకాదు.. స్టూడెంట్స్ అందరినీ అప్పుడప్పుడు అనాధాశ్రమాలకు, ఓల్డేజ్ హోమ్స్‌కు తీసుకెళ్లి అక్కడి పరిస్థితులు చెప్పేవారు. వారు అక్కడ ఎందుకున్నారో వివరించేవారు. మానవ విలువలు గొప్పదనాన్ని అక్కడే నేర్చుకున్నాను.

అవయవ దానం చేశా..

చిన్నప్పుడు నేర్చుకున్న విలువలు ఇప్పటికీ నన్ను నడిపిస్తున్నాయి. నేను నా కళ్లను, అవయవాలను కూడా దానంగా రాసిచ్చాను. నాకు సాధారణ జీవన విధానం గడపడమంటే చాలా ఇష్టం. ప్రస్తుతం నన్ను ఏదో అసంతృప్తి వెంటాడుతోంది. అందుకే షూటింగ్ లేని రోజు ఇలా ఈ ఆర్ఫన్ హోమ్ పిల్లలతో గడిపేందుకు వచ్చాను. ఇక్కడి పరిస్థితులు నాకు బాగా నచ్చాయి. సర్వ్ నీడి ఆర్ఫన్ హోమ్‌నే ఎందుకు ఎంచుకున్నానంటే కొన్ని నెలలుగా నేను ఫేస్‌బుక్‌లో 'ఎవ్రీడే అన్నదాత' ప్రాజెక్ట్ గురించి చూస్తున్నాను. ప్రతిరోజు వందల మందికి అన్నదానం చేయడం ఆశ్చర్యమనిపించింది. వృద్ధులకు, మెంటల్లీ చాలెంజ్డ్ హోమ్స్, బెగ్గర్స్‌కు మంచి భోజనం పెట్టడం నాకు బాగా నచ్చింది.

ఈరోజు చాలా స్పెషల్

నాకు చిన్నతనం నుంచి ఆకలి అంటే ఏంటో తెలియకుండా పెరిగాను. ఈ అదృష్టాన్ని నా పేరెంట్స్ ద్వారా ఆ దేవుడు నాకిచ్చాడు. ఈ సంస్థ ఫౌండర్ గౌతమ్ కుమార్ చేస్తున్న పనులు చూసి చాల సంతోషం కలిగింది. చిన్న పిల్లలు, అనాధలు.. అందులోనూ ఆకలి విలువ తెలిసి, ప్రేమ, ఆప్యాయతలను కోసం చూసే పిల్లలంటే నాకు ఏదో తెలియని ఫీలింగ్. అది కూడా ఒక కారణమేమో ఈ రోజు ఇలా ఈ స్పెషల్ హోమ్ పిల్లలతో కలిసి భోజనం చేయడం. ఇక్కడ గడిపిన కొద్దిసేపు కొత్త అనుభూతినిచ్చాయి. ఎప్పుడూ మేకప్, ప్యాకప్‌తో బిజీగా ఉండే నాకు ఈరోజు చాలా స్పెషల్. సమయం దొరికినప్పుడల్లా ఇలాంటి హోమ్స్‌కి వచ్చి రియల్ హ్యాపీనెస్ పొందుతా' అంటూ ముంగించాడు.


ఒక్కడితో మొదలై..

యువతగా ఉన్నప్పుడే సమాజానికి మనవంతుగా ఎంతోకొంత సేవ చేయాలి. నా ఒక్కడితో మొదలైన 'సర్వ్‌నీడి' అనాధాశ్రమానికి ప్రస్తుతం మన నగరం నుంచే కాకుండా, అమెరికా, ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల నుంచి కూడా స్పాన్సర్స్ ఉన్నారు.

- గౌతమ్, సర్వ్ నీడి ఫౌండర్




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి





మొక్కల పరిరక్షణకు అధిక నిధులు అవసరం

కీసరటౌన్ : హరితహారం పథకం కింద, మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు తీయటానికి, ట్రీగార్డుల ఏర్పాటుకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాకు ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్‌ను కోరారు. మంగళవారం సచివా లయం నుంచి హరితహారం కార్యక్రమంపై, రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రజత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని



హరితహారం కార్యక్రమంపై రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ రజత్‌కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డి, జిల్లా అధికారులు

అధిగమించాలని కోరారు. దీనిపై కలెక్టర్ ఎంవీ రెడ్డి స్పందిస్తూ, మేడ్చల్ జిల్లా హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నందున మొక్కలు నాటడానికి, గుంతలు తీయటానికి, ట్రీగార్డుల ఏర్పాటుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున, నిధులు కూడా ఎక్కువగా కేటాయించాలని కోరారు. జిల్లాలో 40లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటి వరకు 22లక్షల్లు నాటామని కలెక్టర్ వివరిస్తూ, నాటిన మొక్కల్లో ఇప్పటి వరకు 73శాతం జియోట్యాగింగ్ పూర్తి చేశామన్నారు. మిషన్ ద్వారా చేపట్టిన గుంతలు తీసే కార్యక్రమానికి, అలాగే మిగితా వాటికి ఈజీఎస్ చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా హెచ్ఎండీఏ,జీహెచ్ఎంసీ ఏరియాలో మెగాసైట్లలో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో మొక్కలు నాటే విధంగా చూడాలని కూడా కలెక్టర్ కోరారు. పార్కుల అభివృద్ధి కూడా హెచ్ఎండీఏనే చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ, డీపీవో సురేష్‌కుమార్, డీఆర్‌డీవో కౌటిల్యాలు పాల్గొన్నారు.

శాంతియుతంగా నవరాత్రి ఉత్సవాలు

ఏసీపీ అందె శ్రీనివాస్‌రావు

సుభాష్‌నగర్: వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని పేట్‌బషీరాబాద్ ఏసీపీ అందె శ్రీనివాస్‌రావు అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళవారం పేట్‌బషీరాబాద్‌లో వినాయక మండపాల వద్ద, శోభాయాత్ర సమయంలోను తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలపై సమావేశం ఏర్పాటు చేశారు. పేట్‌బషీరాబాద్, దుండిగల్, మేడ్చల్, శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బందితో పాటు సంక్షేమ సంఘాలు, వినాయక మండప నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. వినాయక మండపాలు, శోభాయాత్రల సమయంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద 24 గంటలూ ఒకరు లేదా ఇద్దరు తప్పనిసరిగా ఉండాలన్నారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు, అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, వాటిని రోడ్డు మధ్యలో ఏర్పాటు చేరాదన్నారు. శోభాయాత్ర సమయంలో డీజేలు, నృత్యాలు నిషేధమన్నారు. ఇతర మతాలకు చెందిన ప్రార్ధనా మందిరాల వద్ద సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐలు రవిచంద్ర, శ్రీకాంత్, భాస్కర్‌రెడ్డి, శంకరయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

నెక్నాంపూర్‌లో మట్టి వినాయకుల పంపిణీ

మణికొండ: హైదరాబాద్ నగరంతోపాటు శివారు ప్రాంతాలను ఆహ్లాద వాతావరణంతోపాటు నివాసిత నగరంగా తీర్చుదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హెచ్ఎండీఏ కమీషనర్ చిరంజీవులు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన గండిపేట మండలం నెక్నాంపూర్ చిన్నచెరువు వద్ద హెచ్ఎండీఏ తరపున ధృవాన్ష్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన మట్టివినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెచ్ఎండీఏ తరపున 30వేల మట్టివినాయకులను పంపిణీ చేస్తున్నామని కమీషనర్ తెలిపారు.



వినాయకులను పంపిణీ చేస్తున్న హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు

పనులు పూర్తికాకపోతే పెద్దచెరువులో నిమజ్జనం

నెక్నాంపూర్ కేంద్రంగా నిర్మాణంలో ఉన్న వినాయక సాగర్ పనులు ఈనెల 31వతేదీ వరకు పూర్తికాకపోతే పక్కనే ఉన్న పెద్ద చెరువులో వినాయకులను నిమజ్జనం చేయిస్తామని కమీషనర్ చిరంజీవులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మట్టివినాయకుల పంపిణీ అనంతరం వినాయక నిమజ్జనసాగర్ పనులను పరిశీలించారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు పూర్తి సహకారం

మాసబ్‌ట్యాంక్ : తట్టు, పొంగు వ్యాధి నివారణకు ఉద్దేశించిన మిజిల్స్– రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతానికి జీహెచ్ఎంసీ పూర్తిస్థాయిలో సహకరించనున్నట్లు కమిషనర్ డాక్టర్ బి.జనార్ధన్ రెడ్డి తెలిపారు. నగరంలోని 164 పాఠశాలలు ఎంఆర్ వ్యాక్సిన్ ఇప్పించేందుకు నిరాకరిస్తున్నందున ఈ విషయంపై జీహెచ్ఎంసీ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ..వ్యాక్సిన్ ఇవ్వడానికి నిరాకరిస్తున్న పాఠశాలల యాజమన్యాలు ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తట్టు వ్యాధి నివారణ కోసం 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ మిజిల్స్ రుబెల్లా టీకాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్లు అద్వైత కుమార్ సింగ్, భాస్కరాచారి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.గణేష్, రాష్ట్ర ఇమ్యునైజింగ్ అధికారి శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డా.పద్మజ తదితరులు హాజరయ్యారు.

ఆధునిక వైద్యానికి అనుగుణంగా నర్సింగ్ విద్య

బన్సీలాల్‌పేట్: వైద్య రంగంలో వస్తున్న ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నర్సింగ్ విద్యాబోధన జరగాలని రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అనుబంధంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర నర్సెస్ అసోసియేషన్ ప్రథమ ద్వైవార్షిక రాష్ట్ర స్థాయి సదస్సు మంగళవారం సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎంఈ డాక్టర్ కె. రమేష్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో వైద్యులతో పాటు నర్సులకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. నర్సింగ్ విద్యార్థులు కూడ వైద్యరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ శక్తిసామర్ధ్యలను మెరుగుపర్చుకొని వృత్తికి మరింత గౌరవాన్ని తీసుకురావాలన్నారు. రోగుల సంరక్షణలో నర్సింగ్ సిబ్బంది సేవలు అమోఘమన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ కృపా సంతోషం మాట్లాడుతూ ప్రభుత్వం నిజామాబాద్, మహబూబ్‌నగర్, సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాల్లో నాలుగు నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర నర్సింగ్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జయప్రద మాట్లాడుతూ వైద్యులతో పాటు రోగులకు 24గంటల పాటు నర్సులే సేవలు అందిస్తూ రోగి కోలుకునేలా చేస్తారన్నారు. కార్యక్రమంలో సిస్టర్ రోజమ్మజేఎంజే, డాక్టర్ విద్యుల్లత, డాక్టర్ కెటి శీబా, ఎం. రాజేశ్వరీ, కోశాధికారి కమలా, ప్రసన్నకుమారీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంఈ రమేష్ రెడ్డి

10 ఎకరాల్లో బీసీ భవన్

సాక్షి,సిటీబ్యూరో: రాజధాని హైదరాబాద్‌లో బీసీ భవన్ ఏర్పాటు చేయాలని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సచివాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పోలెబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్వర్యంలో ప్రతినిధులు బృందం రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలకు 10 ఎకరాల భూమి కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



ఈటలకు వినతిపత్రం సమర్పిస్తున్న బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ నేతలు

బీసీ హాస్టళ్లలో సీట్లు పెంచాలి

అంబర్‌పేట: దరఖాస్తు చేసుకున్న ప్రతి బీసీ విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జకృష్ణ, అన్నారు. జిల్లాలో అద్దెభవనాల్లో కొనసాగుతున్న బీసీ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. బీసీ హాస్టళ్లలో సీట్లు పెంచి, మెరుగైన వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం గోల్నాకలోని జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక ప్రైవేట్ ట్రస్ట్ హాస్టల్‌కు 10 ఎకరాల భూమి, రూ.10 కోట్లు కేటాయిస్తున్న ప్రభుత్వం బీసీ హాస్టళ్లకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. బీసీ హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా పరిధిలో మరిన్ని హాస్టళ్లు నిర్మించి పీజీ విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి మంజులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నర్సింహ్మాగౌడ్, కృష్ణ యాదవ్, రామకృష్ణ, చందర్, యాదవ్, అనంతయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

'చీర్యాల' స్వామి సేవలో బాబుమోహన్

కీసర: చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామిని మంగళవారం ఆందోల్ ఎమ్మెల్యే బాబుమోహన్ దర్శించుకున్నారు.ఉదయం దేవాలయానికి విచ్చేసిన బాబుమోహన్‌కు ఆలయ వేదపండితులు పూర్ణకుంభస్వాగతం పలికారు. గర్భాలయంలో కొలువైన శ్రీస్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం వేదపండితులు స్వామివారి ఆశ్వీరచనంతోపాటు , మహాప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త శ్రీహరిగౌడ్‌లు బాబుమోహన్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు ధరఖాస్తుల ఆహ్వానం

కీసరటౌన్ : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో పని చేస్తూ, 15 ఏళ్ల సర్వీస్ కల్గిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యా యలు, ఉపాధ్యాయుల నుంచి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఉషారాణి తెలిపారు. తగిన ఆధారాలతో సంబంధిత మండల విద్యా శాఖ అధికారికి, ఈ నెల 23 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అవార్డుల కమిటీ దరఖాస్తు లను పరిశీలించిన తర్వాత, గ్రహీతలను ఎంపిక చేస్తుందని, వీరికి సర్వేపల్లి రాధాకృష్టన్ జయంతి సందర్భంగా అవార్డులను ప్రదానం చేయనున్నట్లు డీఈఓ వెల్లడించారు.

లిఫ్ట్‌లో ఇరుక్కొని వ్యక్తి మృతి

బంజారాహిల్స్: లిఫ్ట్ మరమ్మతు చేస్తున్న మెకానిక్ ప్రమాదవశాత్తు అందులో ఇరు క్కొని మృతి చెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బోరబండ సైట్–2కు చెందిన జహంగీర్(35) జూబ్లీహిల్స్‌లోని ఓ కాంప్లెక్స్‌లో లిఫ్ట్ పాడై పోవడం తో మరమ్మతులు చేస్తున్నాడు. సోమ వారం రాత్రి పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ జారి రాడ్‌కు తల తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

కనకాచారి వర్ధంతి సదస్సు పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జవహర్‌నగర్ : సామ్రాజ్య వాద వ్యతిరేక పోరాట యోధుడు కామ్రేడ్ కన కాచారి 12వ వర్ధంతి సదస్సును విజయ వంతం చేయాలని దేశ భక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు చంద్రమౌళి కోరారు. ఈ మేరకు జవహర్‌నగర్‌లో కామ్రేడ్ కనకాచారి 12వ వర్ధంతి సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. చంద్రమౌళి మాట్లాడుతూ నేటి ద ళారి పాల కవర్గాలు జాతీయ దురంకారాన్ని, హిందుమతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజా ఉద్యమాలపై అనచివేతకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో పీడీఎం ప్రధాన కార్యదర్శి దేవేందర్, కోషాధికారి గణపతి, జిల్లా కమిటీ సభ్యులు బలరాం, పృధ్వీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి హాస్టల్ కార్యక్రమానికి తరలిన నేతలు

ఘట్‌కేసర్ టౌన్: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో నిర్మిం చనున్న రెడ్డి హాస్టల్ కాంప్లెక్స్‌కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన కార్యక్రమానికి టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోయపల్లి కొండల్‌రెడ్డి, అవుషాపూర్ ఉప సర్పంచ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలోని టీఆర్ఎస్ నాయకుల బృందం మంగళవారం తరలివెళ్లారు. టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, బాల్‌రాజు, నరేందర్‌రెడ్డి తదతరులు సీఎం కేసీఆర్ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్‌లోనే ఉంటా: చిన్నం

కీసర: తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నట్లు యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాగారం గ్రామ పంచాయతీ వార్డుసభ్యుడు చిన్నంరాజుసాయినా థ్‌గౌడ్ తెలిపారు. ఇటీవల సాయినాథ్‌గౌడ్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో మండల సీనియర్ కాంగ్రెస్ నేత గూడూరు ఆంజనేయులుగౌడ్ మంగళవారం సాయినాథ్‌తో సమావేశమై చర్చించారు.

నిరుద్యోగులకు శిక్షణపై అవగాహన

శామీర్‌పేట్: నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణతో పాటు వారి అనుభవంతో ఉద్యోగాలు ఇచ్చేందుకు అన్ని వర్గాల సంస్థలు కృషి చేయాలని అలియాబాద్ గ్రామసర్పంచి గాదే గౌరికుమారి అన్నారు. మంగళవారం మండలంలోని అలియాబాద్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్,మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో అలియాబాద్‌లో నిరుద్యోగులకు శిక్షణ, ఉపాదిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ఎం పీపీ హృదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సారు.. నా భూమి గుంజుకుంటున్నారు..!


అధికారులను వేడుకుంటున్న అంతమ్మ

శామీర్‌పేట్: 'సారు నా భూమి గుంజుకుం టున్నారు. మా భూములు మాకు ఇప్పిం చండి సారు' అంటూ తుర్కపల్లికి చెందిన ఓ వృద్ధురాలు కలెక్టర్ ఎం.వీ.రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డిని వేడుకుంది. వివరాలు...శామీర్‌పేట్ మండలం తుర్కపల్లిలోని బాలాజీ గార్డె న్‌లో మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కాగా కార్యక్రమంలో ప్రజలు తమ అభిప్రా యాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సభికులను కోరారు. దీంతో తుర్కపల్లికి చెందిన బూరుగు అంతమ్మ లేచి మైకవ ద్దకు చేరుకుని సారు తుర్కపల్లి బొందల గడ్డ పక్కన ఉన్న నా భూమిని గుంజు కుంటున్నారని బోరున విలపించారు. చాలా కాలం నుంచి తాము భూమినే నమ్ముకుని బతుకుతున్నామని.. ఇటీవల గ్రామస్తులు హరితహారం కార్య క్రమం నిర్వహించి మొక్కలు నాటారని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో సభలో ఉన్న తహసీల్దార్ ఆమెను తీసుకెళ్లి భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకుని విచారణ చేస్తానన్నారు.

చెక్‌పోస్టును పరిశీలించిన డీసీపీ

ఘట్‌కేసర్ : మండలంలోని కేపాల్ వద్ద పోలీసులు ఏర్పాటుచేసిన చెక్ పోస్టును మంగళవారం డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఏసీపీ సందీప్‌గోనే సందర్శించారు. కార్యక్రమంలో సీఐ ప్రకాష్,ఎస్సైలు చంద్రశేఖర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జిత బ్రహ్మోత్సవం	–230 ఖాళీ

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.9°/23.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

సమాచారం

నేడు బాబా రాందేవ్ విశాల్ జాగరణ్

రాంగోపాల్‌పేట: శ్రీ బాబా రాందేవ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని మహబూబ్ కళాశాల ఆవరణలో ఈ నెల 23న 56వ శ్రీ బాబా రాందేవ్ మహరాజ్ విశాల్ జాగరణ్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు గజ్జుబాయ్ కొలారియా తెలిపారు. బుధవారం రాత్రి 8.30 గంటల నుంచి తెల్లవారుజాము వరకు ఈ జాగరణ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

30న చాగంటి ఆధ్యాత్మిక ప్రవచనం

ఖైరతాబాద్: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్రపై ఈ నెల 30న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావుచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గంజిరాజమౌళి గుప్తా మంగళవారం తెలిపారు. రవీంద్రభారతిలో మధ్యాహ్నం 12.30కి ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు.

టీమాస్ ఫోరమ్ సభను విజయవంతం చేయండి

గన్‌ఫౌండ్రీ: కురుమగూడలో ఈ నెల 27న నిర్వహించే టీమాస్ ఫోరమ్ హైదరాబాద్ సౌత్ జిల్లా ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ధూల్‌పేట నాయీ బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు పిలుపునిచ్చారు. మంగళవారం గన్‌ఫౌండ్రీలో టీమాస్ ఫోరమ్ ఆవిర్భావ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు సీహెచ్ భాస్కర్, ఎం.రమేష్ మాట్లాడుతూ... నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం టీమాస్ ఫోరమ్ కృషి చేస్తుందన్నారు. ఈ నెల 27న జరిగే బహిరంగ సభకు నాయీబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో రావాలని కోరారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా ప్రతినిధులు శ్రీ.ధర్, సమ్మయ్య, విఠల్ పాల్గొన్నారు.

మెరీడియన్ స్కూల్లో 'ఇంపల్స్'

సాక్షి, సిటీబ్యూరో: విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలను, సృజనాత్మకతను వెలికితీసే లక్ష్యంతో కూకట్‌పల్లి మెరీడియన్ స్కూల్‌లో ఈనెల 19 ప్రారంభించిన 'ఇంపల్స్' కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొని కళలు, క్రీడల్లో తమ ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మూడు రోజు వేడుకల్లో భాగంగా మొదటి రోజు బాస్కెట్‌బాల్, టేబుల్‌టెన్నిస్ పోటీలను స్కూల్ ప్రిన్సిపాల్ రోషని విజయన్ ప్రారంభించారు. 23న వీధి నాటికలు, పద్య, పాటల పోటీలు, నృత్యం తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. 24న 'మోడల్ పార్లమెంట్'ను నిర్వహిస్తారు.

1న ఓయూ ఉద్యోగుల సామూహిక సెలవు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఉద్యోగులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టనున్నారు. మంగళవారం ఓయూ పాలన భవనంలో ఎన్‌జీఓఎస్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ.. కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని, ఎల్ఐసీ పింఛన్ విధానాన్ని రద్దు చేసి 2004 తర్వత ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికీ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పింఛన్ అసోసియేషన్ (టీఎస్‌సీపీఎస్ఏ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జరిగే ఆందోళనలో ఓయూ ఉద్యోగులు పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఓయూ ఉద్యోగ సంఘ నాయకులు జ్ఞానేశ్వర్, శంకరయ్య, వినోద్‌కుమార్, శంకర్, వెంకటేశ్వర్లు, రుక్కయ్య, బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్

డ్రైవర్ల జేఏసీ డిమాండ్

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆటో డ్రైవర్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో మంగళవారం ఆయన జేఏసీ ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండా ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ ఆటో డ్రైవర్లను దోపిడీ చేస్తున్న ఫైనాన్షియర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ఆటో డ్రైవర్లకు బ్యాంక్ రుణాలు ఇప్పించడంతో పాటు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కె.లక్ష్మీనర్సయ్య, వంశీకష్ణ, సలీం, మహ్మద్ అజీముద్దీన్ మీర్జా, రఫతుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ ప్రతినిధులు

నగరంలో నేడు

- **ఇంటర్ స్కూల్ ఆర్ట్ అండ్ కల్చరల్ ఫెస్ట్**
  ఉదయం 8.30 గంటలు
  ఎంఎల్‌జెడ్ హైస్కూల్, హయత్‌నగర్
- **డాక్టర్ భార్గవ సంతాప సభ**
  ఉదయం 10 గంటలు
  లమకాన్, బంజారాహిల్స్
- **సావిత్రి బాయి పూలే విగ్రహావిష్కరణ సభ**
  మధ్యాహ్నం 3 గంటలు
  సహారా ఎస్టేట్స్, ఎల్బీనగర్
  అతిథి: మంత్రి జోగు రామన్న
- **గో ఎకో గ్రీన్ గణేశా**
  సాయంత్రం 5 గంటలు
  సాయిప్రియ కాలనీ, సికింద్రాబాద్



- **టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలు**
  సాయంత్రం 5 గంటలు
  త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి
  అతిథి: మాజీ గవర్నర్ కె.రోశయ్య




- **శ్రమణకం చారిత్రాత్మక నాటకం**
  సాయంత్రం 5.45 గంటలు
  త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి
- **'జల్ హైతో కల్ హై' స్క్రీనింగ్**
  రాత్రి 7.30 గంటలు
  ఫీనిక్స్ ఎరీనా, హైటెక్‌సిటీ

గీతం దూర విద్యకు జాతీయ స్థాయి గుర్తింపు



సాక్షి, సిటీబ్యూరో: గీతం విశ్వవిద్యాలయానికి చెందిన దూర విద్యా కేంద్రం (సీడీఎల్)కు జాతీయ స్థాయిలో 12 సంస్థల్లో ఒకటిగా గుర్తింపు లభించిందని వర్సిటీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దూర విద్య కోసం విద్యార్థులు అత్యధికంగా ఇష్టపడే విద్యాసంస్థలపై కెరీర్ కనెక్ట్ పేరిట నిర్వహించిన సర్వేలో తమ సంస్థ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ వివరాలను కెరీర్ కనెక్ట్–2017 సంచికలో పేర్కొన్నారన్నారు. సర్వేలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఆయా విద్యాసంస్థలకు స్టార్ రేటింగ్ ఇచ్చారని..ఇందులో గీతం సీడీఎల్‌కు 5 స్టార్లకుగాను 4.5 స్టార్లతో దక్షిణ భారతదేశంలోనే విద్యార్థులు అత్యంత ఇష్టపడే విద్యాసంస్థగా రేటింగ్ పొందిందన్నారు. సంస్థకు విశిష్ట గుర్తింపు లభించడంపై గీతం అధ్యక్షుడు ఎంవీవీఎస్ మూర్తి అధ్యాపకులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారన్నారు.

'రాయల్ రేవా' వార్షికోత్సవ ఆఫర్



మాసబ్‌ట్యాంక్: రాయల్ రేవా హోటల్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 24న నిర్వహించనుంది. వేడుకల్లో భాగంగా కస్టమర్లకు సరికొత్త ఆఫర్ ప్రకటించింది. ఐదేళ్లుగా వినియోగదారులు మన్ననలు పొందుతున్న రాయల్ రేవా నగర వాసులకు మరింత చేరువయ్యేందుకు 25 శాతం డిస్కౌంట్ ఇస్తోంది. ఎంతో నాణ్యమైన, రుచికరమైన వంటకాలతో లంచ్, డిన్నర్ సమయాల్లో కస్టమర్లకు 25 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 77999 99640, 77999 66664, 040–66677888లో సంప్రదించాలన్నారు.

Tasty కబాబ్స్



ప్యారడైజ్ సరికొత్త రుచులతో కబాబ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'హాట్ అండ్ జ్యూసీ కబాబ్ ఫెస్టివల్' పేరుతో ఏర్పాటు చేసిన ఇందులో 22 రకాల కబాబ్స్ నోరూరిస్తున్నాయి. నగరంలోని అన్ని ప్యారడైజ్ ఔట్‌లెట్లలో సెప్టెంబర్ 30 వరకు ఇవి లభిస్తాయని చెఫ్ విజయ్ ఆనంద్ బక్షి తెలిపారు. - రాంగోపాల్‌పేట్

నేడే నేత్రోత్సవం



ఖైరతాబాద్: శ్రీ చండీకుమార అనంత మహాగణపతిగా భక్తులకు దర్శనమివ్వనున్న ఖైరతాబాద్ గణపతికి బుధవారం కన్నులు తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 4:30 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శిల్పి రాజేంద్రన్ తెలిపారు. ఈ కార్యక్రమంతో మహాగణపతి తయారీ పనులు పూర్తవుతాయని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సింగరి సుదర్శన్ చెప్పారు.

చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest
Brought to you by Waffy
Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు. 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017 | SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగిరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్ మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎలొకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్), స్విమ్మింగ్, స్కేటింగ్.

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాల కోసం... (ఉ.10గం.ల నుంచి సా. 6 గం.ల మధ్య సంప్రదించగలరు)

www.arenaoneschoolfest.com వెబ్‌సైట్లో సంప్రదించవచ్చు.
Sakshi Office, Road No.1, Banjara Hills, Hyderabad-34.
9505551099/9705199924/040-23256134కు కాల్ చేయవచ్చు.



సాగరం.. వెలుగుల హారం

జలం.. మధ్యలో తథాగతుడు.. చుట్టూ వెలుగుల దివ్వెలు.. కాంతుల్లో వెలుగులీనిన హుస్సేన్‌సాగర్ తీరం దృశ్యం మంగళవారం రాత్రి 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

ఫొటో: గడిగె బాలస్వామి



ఫ్రెషర్స్ హంగామా

రామంతాపూర్‌లోని మేఘ మహిళా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు నాగోల్ చౌరస్తాలోని నిమంత్రణ్ ప్యాలెస్‌లో మంగళవారం సందడిగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మేఘ, ఓమేగా విద్యాసంస్థల అధినేత నాగం మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కసిరెడ్డి మాలతిరెడ్డి, విద్యాసంస్థల కార్యదర్శి సీతారామ్‌రెడ్డి, మేఘ కళాశాల ప్రిన్సిపల్ డా.సావిత్రి, ఓమేగా కళాశాల ప్రిన్సిపల్ శేషాద్రి, లావణ్య, ఆనంద్ పాల్గొన్నారు.
- లింగోజిగూడ



మాట్లాడుతున్న నాగం మోహన్‌రెడ్డి

సాక్షి కూకట్‌పల్లి

హైదరాబాద్

బుధవారం | ఆగస్టు | 23 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

కూకట్‌పల్లి: 97053 48167; బాలానగర్: 92905 93520
మూసాపేట: 90100 14344; కేపీహెచ్‌బీ కాలనీ: 97058 57777
మలేసియా టౌన్‌షిప్: 90101 13337; ఆల్విన్‌కాలనీ: 90102 02317
మోతీనగర్: 99083 62320; భాగ్యనగర్ కాలనీ: 90100 13692
జగద్గిరిగుట్ట 95055 07588; ఓల్డ్ బోయిన్‌పల్లి 9705347205

న్యూస్ బాక్స్

అభివృద్ధి పనులపై మంత్రి కేటీఆర్‌కు వినతి



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని ఐటీ, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు కార్పొరేటర్ సబిహా బేగం వినతిపత్రం అందజేశారు. బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో విన్నవించారు. డివిజన్ పరిధిలోని సున్నం చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఐడీపీఎల్ నుంచి సైబర్ సిటీ వరకు 100 అడుగుల రోడ్డు, రాజీవ్‌గాంధీ నగర్‌లోని ముస్లింల శ్మశాన వాటికను మోడల్ శ్మశాన వాటికగా, సఫ్దార్‌నగర్ నాలా వెడల్పు, అల్లాపూర్ ప్రధాన రోడ్డు వెడల్పు చేయాలని కోరినట్లు కార్పొరేటర్ సబిహా బేగం తెలిపారు. పనులను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆమె చెప్పారు.

శరవేగంగా ఓపెన్ నాలాలో పూడికతీత పనులు



నాలా పూడికతీత పనులను పరిశీలిస్తున్న తూము శ్రావణ్‌కుమార్

మోతీనగర్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మూసాపేట డివిజన్‌లో పలు కాలనీల ఇళ్ల మధ్య ఉన్నటువంటి ఓపెన్ నాలా పూడికతీత పనులు శర వేగంగా చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ సూచించారు డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో చేపట్టిన పూడికతీత పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మోతీనగర్ పరిసర ప్రాంతాల్లోని స్నేహపురి కాలనీ, బబ్బుగూడ, కబీర్‌నగర్, అవంతినగర్ తోట ఇళ్ల మధ్యనున్న చెత్తాచెదారాన్ని తొలగించి వర్షపు నీరు, మురుగు నీరు సక్రమంగా వెళ్లే విధంగా పూడిక తీత పనులు చేపట్టామన్నారు. తీసిన మట్టిని వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఏఈ గంగాధర్, వర్క్ఇన్‌స్పెక్టర్ శ్రావణ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ సత్యనారాయణ, వార్డు కమిటీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి, పుష్పలత, స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.నారాయణ రెడ్డి, నాయకులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

జరభద్రం.. రహదారులు ఛిద్రం

ఇటీవల కురిసిన వర్షాలకు తోడు అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పైపులైన్ల నిర్మాణంతో ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ప్రధాన రహదారులతోపాటు బస్తీలు, కాలనీల్లోని ఇంటర్నల్ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న రహదారులు వరద ఉధృతికి కోతకు గురై మరింత ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారులు, స్థానికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

–ఓల్డ్ బోయిన్‌పల్లి



హరిజన బస్తీలో..



ఎల్‌బీనగర్ కోయబస్తీలో రోడ్డు దుస్థితి



ఆంజయ్యనగర్‌లో...

ఓల్డ్ బోయిన్‌పల్లి చౌరస్తా, మల్లికార్జున నగర్, ఆర్ఆర్‌నగర్, లక్ష్మీనర్సింహకాలనీ, భవానీ నగర్, గంగపుత్ర సంఘం, హరిజనబస్తీ, ముస్లీం బస్తీ, హస్మత్‌పేట, ఆంజయ్యనగర్ తదితర ప్రాంతాల్లోని రహదారులు అధ్వానంగా మారాయి. గోతులమయంగా మారిన ఈ రోడ్లపై ప్రమాదాలు నిత్యకృత్యమైపోయాయి. జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ప్రాంత రహదారులు ఛిద్రమయ్యాయని స్థానికులు అంటున్నారు.

ఇష్టానుసారంగా తవ్వకాలు..

డ్రైయినేజీ పైపులైన్ల నిర్మాణం సమయంలో ఇస్టానుసారంగా రహదారులను తవ్వి వదిలేయడంతో ప్రమాదకరంగా మారాయి. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కాంట్రాక్టర్ల రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వుతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్లను ఆధునీకరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్‌టీసీ కార్మికుల పనిభారాన్ని తగ్గించాలి



రిలే దీక్షలో కూర్చున్న కార్మిక నేతలు

మూసాపేట: బ్యారేజ్ కార్మికుల పనిభారాన్ని తగ్గించి వారిపై వేధింపులు నిలిపివేయాలని ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ అశోక్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి ఆర్‌టీసీ డిపో ముందు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. 2017లో రావల్సిన పే స్కేలులో అలసత్వం జరుగుతోందని, అద్దె బస్సులను పూర్తిగా రద్దు చేసి అన్ని కేటగిరిలో ప్రమోషన్లు, నూతన రిక్రూట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా కండక్టర్స్ అందరికి రాత్రి 9 గంటల లోపు డ్యూటీలను బుకింగ్ చేయాలని, కార్మికులపై అధికారుల వేధింపులు మానుకోవాలన్నారు. దీక్షలో రాజేందర్, లక్ష్మయ్య, సుధాకర్, శ్రీనివాస్, సాయిలు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ బల్బులు ప్రారంభం



ఎల్‌ఈడీ లైట్లను ప్రారంభిస్తున్న దొడ్ల వెంకటేష్

ఆల్విన్‌కాలనీ: సాయినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎల్‌ఈడీ బల్బులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. గతంలో ఏర్పాటు చేసిన బల్బుల ద్వారా కరెంటు బిల్లులు అధికంగా వచ్చేవని, ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటుతో విద్యుత్ ఆదా అవుతుందని కార్పొరేటర్ చెప్పారు. కాలనీ అధ్యక్షుడు నాగార్జున, నాయకులు రామ్మకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, రాజేష్, రఘు, శ్రీనివాస్, జానయ్య పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరసన



నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. 2016 జనవరి 1వ తేదీ నుంచి అమలు కావాల్సిన యూజీసీ 7వ వేతన సవరణను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏఐఎఫ్‌యూసీటీఓ పిలుపుమేరకు టీజీసీటీఏల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్ ప్రసాద్, టీజీసీటీఏ రాష్ట్ర అసోసియేషన్ సెక్రటరీ విజయ్‌కుమార్, అధ్యాపకులు వాణి, భాస్కరరావు, పద్మ, లత తదితరులు పాల్గొన్నారు.

రూ.200 కోసం దంపతుల మధ్య గొడవ

క్షణికావేషంలో భార్య ఆత్మహత్య

బాలానగర్: రెండు వందల రూపాయల దగ్గర దంపతులు గొడవపడి క్షణికావేశానికిలోనై భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సీఐ పెండ్యాల భిక్షపతి రావు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయకనగర్‌లో నివాసముండే రాజు ఫైనాన్స్ డబ్బులు చెల్లించేందుకై తన భార్య లత (24)కు సోమవారం రాత్రి కొంత నగదు ఇచ్చి బయటకు వెళ్లాడు. అయితే ఆమె డబ్బులు కట్టేటప్పుడు దానిలో నుంచి 200 రూపాయలు తక్కువగా ఉండటంతో అంతే మొత్తం చెల్లించింది. భర్త 200 రూపాయలు ఏమి చేశావని భార్యను దూషించటంతో క్షణికావేశానికిలోనై పెట్రోలు పోసుకుంది. స్థానికులు గమనించి గాంధీ ఆసుపత్రికి తరలించగా వైద్యం పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



Complete Community



App Talk

హైలైట్స్...

రైళ్లకు సంబంధించిన ప్రత్యక్ష సమాచారాన్ని అందించే అప్లికేషన్ హైలైట్స్(హైదరాబాద్ లైవ్ ట్రెయిన్ ఎంక్వైయిరీ సిస్టమ్). నగరంలో ఎంఎంటీఎస్ రైలు ఏ స్టేషన్‌కు ఎప్పుడు వస్తుంది? గమ్యస్థానానికి చేరేందుకు ఎంత సమయం పడుతుందో.. కూడా ఇట్టే తెలుసుకునే సదుపాయం దీని సొంతం. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లకు రాకపోకలు సాగించే రైళ్ల వివరాలను సవివరంగా అందించడం దీని ప్రత్యేకత. జనరల్ ఇన్ఫోతో భద్రతకు భరోసానిచ్చే ఈ అప్లికేషన్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషలలో వివరాలు తెలుపుతుంది.

ఆప్షన్లివే...

1.ఎంఎంటీఎస్ లైవ్ రన్నింగ్ స్టేటస్..

ఎంఎంటీఎస్ రాకపోకలకు సంబంధించిన లైవ్ సమాచారం ఇందులో ఉంటుంది. ఎక్కాల్సిన, దిగాల్సిన స్టేషన్ల వివరాల్ని ఎంటర్ చేస్తే చాలు ఎన్ని నిమిషాల్లో రైలొస్తుంది. గమ్యానికి చేరేందుకు ఎంత సమయం పడుతుందో అక్కడ కనిపిస్తుంది. ఎంఎంటీఎస్ రూట్ మ్యాప్, చార్జీలు ఇతర వివరాలు కూడా ఇందులో తెలుసుకోవచ్చు.

2.ఎక్స్‌ప్రెస్/ప్యాసింజర్ లైవ్ స్టేటస్..

నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్లైన సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లకు సంబంధించిన సమస్త సమాచారం ఈ ఆప్షన్‌లో పొందుపరిచారు. ఆయా స్టేషన్ల నుంచి రాకపోకలు సాగించే రైళ్ల వివరాలను.. అవి ఆగే ప్లాట్ ఫామ్ నెంబర్‌తో సహా ఇందులో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతాయి.



3.జనరల్ ఇన్ఫో...

రైళ్ల సమాచారం, పోలీస్, ఫైర్, జనరల్ ఇన్ఫర్మేషన్, ఆస్పత్రులు, క్యాబ్స్ ఇలా వివిధ విభాగాలుంటాయి. వాటిపై క్లిక్ చేస్తే చాలు సంబంధిత విభాగానికి ఫోన్ వెళుతుంది.

డౌన్‌లోడ్ ఇలా: గూగుల్ ప్లే స్టోర్‌లో HYLITES అని టైప్ చేస్తే డౌన్‌లోడ్ అవుతుంది.

Information

సంగీతంలో శిక్షణ

మోతీనగర్: పీఆర్‌నగర్‌లోని శ్రీ శారద సంగీత విద్యాలయంలో శాస్త్రీయ సంగీతం, గాత్రం, వయోలిన్, లలిత సంగీతం, అన్నమాచార్య కీర్తనలు, రామదాసు కీర్తనలు, పురందరదాసు, సదాశివబ్రహ్మేంద్ర, జయదేవ, నారాయణ తీర్థ మొదలగు కీర్తనలు నేర్పిస్తున్నారు. అంతేకాకుండా సంప్రదాయ కీర్తనలు, భక్తి గీతాలలో శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం వివిధ విశ్వ విద్యాలయాలు నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ సైతం అందజేస్తారు. డిప్లమా, బీఏ మ్యూజిక్ కోర్సులకు శిక్షణ ఇస్తారు. ఇతర వివరాలకు 7569489966 నంబర్లో సంప్రదించగలరు.

రక్తదాన శిబిరం

బాలానగర్: శోభనా థియేటర్ సమీపంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ పెండ్యాల భిక్షపతిరావు మాట్లాడుతూ.. పోలీసు అధికారిగా పనిచేస్తూనే ఇతరుల పరోపకారానికి పాటుపడిన శ్రీరాజ బహద్దూర్ కొత్వాల్ వేంకటరామారెడ్డి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్.రమేష్ రెడ్డి, నాయకులు ఆవుల రవీందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బి.కృష్ణారెడ్డి, విష్ణురెడ్డి, సులోచనా రెడ్డి, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వారాంతపు సంత

మోతీనగర్/బాలానగర్: గాయత్రినగర్‌లో ప్రతి బుధవారం వారంతాపు సంత నిర్వహిస్తారు. ఈ సంతలో వివిధ రకాల తాజా కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు లభిస్తాయి. సమీప ప్రాంతాలైన శంకర్‌పల్లి, తాండూరు, చేవేళ్ల, మొహినాబాద్, వికారాబాద్, గజ్వేల్, మెదక్, సంగారెడ్డిలతో పాటు పలు ప్రాంత రైతులు పండించిన కూరగాయలు, పండ్లును సరసమైన ధరలకే విక్రయిస్తారు. అదేవిధంగా బాలానగర్‌లోని నవజీవన్‌నగర్ పోలీస్‌క్వార్టర్స్ సమీపంలో బుధవారం సాయంత్రం సంత నిర్వహిస్తారు.



కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కేజీ రూపాయలలో టమాటా 43, వంకాయ 25, బెండకాయ 23, పచ్చిమిరపకాయ 23, బజ్జీ మిర్చి 33, కాకరకాయ 18, బీరకాయ 18, క్యాబేజి 17, ఫ్రెంచిబీన్స్ 35, క్యారెట్ 41, క్యాలీఫ్లవర్ 18, దొండకాయ 25, ఎఫ్.బీన్స్ 43, సీ.బీన్స్ 23, బీట్‌రూట్ 23, క్యాప్సికమ్ 31, బంగాళదుంప 15, కీరా 13, దోస 18, సొరకాయ 13, పొట్లకాయ 13, కందగడ్డ 19, జి.ఆనియన్ 38, డి.ఆనియన్ 25, జి.మ్యాంగో 8-10, అరటి 8-09, చామ 25, ర్యాడిష్ 3-4, ఎస్.పొటాటో -33, గుమ్మడికాయ 11.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కూకట్‌పల్లి: ఆదిత్యానగర్, శ్రీరామ్‌నగర్, తులసినగర్, ఇందిరాహిల్స్, సాయిప్రశాంత్‌నగర్, హెచ్ఎంటీ జలవాయువిహార్ కాలనీ, అడ్డగుట్ట, గౌతమ్‌నగర్, శ్రీనివాస కాలనీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖాధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

దుర్గామాత ఫీడర్ పరిధిలో ...

సీబీసీఐడీ కాలనీ, కల్వరిటెంపుల్ మెయిన్‌రోడ్డు ప్రాంతం టు జేఎన్‌టీయూ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, ధర్మారెడ్డి ఫేజ్ 2 కాలనీల్లో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

పబ్లిక్ డిమాండ్

‘నీరు’పయోగంగా వాటర్ ట్యాంక్‌లు



బాలానగర్: బాలానగర్‌లోని కౌండిన్య నగర్ (ఓల్డ్ విలేజ్)లో నిరుపయోగంగా వాటర్ ట్యాంక్‌లు ఉన్నాయి. అవి మూలనపడి అనేక సంవత్సరాలు అవుతోంది. వెంటనే వాటిని తొలగించాలి. వాటర్ ట్యాంక్‌లు రోడ్డు వెంబడి మూల మలుపు మీద ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని. ట్యాంకులను తొలగించినట్లయితే రోడ్డు విశాలం అవుతుంది.

– కె. వెంకటేష్, బాలానగర్

(బాలానగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

పట్టపగలే వెలుగులు





మోతీనగర్: ప్రభుత్వం నిరంతరం విద్యుత్ ఆదా కోసం ప్రయత్నాలు చేస్తుంటే సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంతో అల్లాపూర్ డివిజన్ ఫ్రెండ్స్ కాలనీలో పట్టపగలే వీధి లైట్లు వెలుగుతున్నాయి. విద్యుత్ సిబ్బంది నిత్యం లైట్లను ఆపే క్రమంలో సమయాన్ని పాటించాలి.

– మహ్మద్ జైనాలుబుద్దిన్, అల్లాపూర్ నివాసి

(అల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

విద్యుత్‌వైర్లపై చెట్టు కొమ్మలు





ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్, సంజయ్‌పురి కాలనీ మధ్య ఉన్న రోడ్డులో హైటెన్షన్ విద్యుత్ వైరుపై వేప చెట్టు కొమ్మలు వాలి ప్రమాదకరంగా మారింది. గాలులకు ఎప్పుడు వైరు తెగిపడుతాయో అని భయాందోళ చెందుతున్నారు. వేప చెట్టు కొమ్మలను తొలగించి ప్రమాదాన్ని నివారించాలి.

– లక్ష్మమ్మ యాదవ్, పాపిరెడ్డి నగర్

(కూకట్‌పల్లి డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

ప్రమాదం.. పట్టించుకోండి





కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ కాలనీలోని రోడ్డు నంబర్ 3 వినాయక ఆలయం వద్ద రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్ ప్రమాదకరంగా తెరిచి ఉంది. అంతే కాకుండా పిచ్చిమొక్కలు చుట్టూ మొలిచాయి. మొక్కల కొమ్మలు ఫ్యూజు బాక్సులలోని విద్యుత్ తీగలను తాకుతూ చుట్టుకున్నాయి. విద్యుత్ శాఖాధికారులు తక్షణమే స్పందించి ప్రమాదం నివారించాలి.

– పవన్‌కుమార్, బాలాజీనగర్ డివిజన్ వార్డు కమిటీ సభ్యుడు

(బాలాజీనగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను

మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.

వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు


వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు

బాలానగర్: ప్రభుత్వమే నిజాంపాలన విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని మేడ్చల్ బీజేపీ అధ్యక్షుడు మాధవరం కాంతారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలానగర్ తహసీల్దార్ గౌరీ వత్సలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో భిన్న రాజకీయ పరిస్థితులు ఉండేవని, నియంత నిజాం ప్రజల మనోభావాలకు భిన్నంగా వ్యవహరిస్తూ వారిని అణగదొక్కే విధానాలు అమలు చేశాడన్నారు. విమోచనదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవాన్ని 17 సెప్టెంబర్‌నే నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమర వీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, నిజాం నియంతృత్వాన్ని ఎదిరించి తెలంగాణ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల స్థలాలను స్ఫూర్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో జిల్లా ఉపాధ్యక్షుడు జి.శ్రీకర్‌రావు, ఎస్.బలరామరాజు, కార్యదర్శులు వీరమళ్ల కేశవరావు, సరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రవికుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

బాలానగర్: ప్రముఖ సినీనటుడు, కేంద్ర మాజీ మంత్రి కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలు బాలానగర్‌లో అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి ఆసుపత్రిలో పాలు, బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అభిమాన సంఘం అధ్యక్షుడు పులిరాజు గౌడ్, శ్రావణ్‌కుమార్, శివ, పవన్, సుమన్, అశోకాచారి ఉన్నారు.

ప్రతి చిన్నారికి మీజిల్స్-రూబెల్లా టీకాలను వేయించండి

కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి


వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి

కూకట్‌పల్లి: ప్రతి చిన్నారి భవిష్యత్ ఆరోగ్యకరంగా ఉండేందుకు మీజిల్స్-రూబెల్లా టీకాలను వేయించాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి సూచించారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీలోని రోడ్ నంబర్ 2లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మీజిల్స్-రూబెల్లా టీకాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అన్ని రకాల ప్రభుత్వ ఆసుపత్రులలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు చిన్నారులకు ఈ వ్యాక్సినేషన్ ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కమిటీ మెంబర్ తులసిరెడ్డి, నాయకులు దాసరి రమేష్, ఎం.శ్రీను, కోటేశ్వరరావు, మోహన్‌రావు, స్వరూపా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారంలో యూనియన్ సభ్యులు

కూకట్‌పల్లి: రాష్ట్ర ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్-1104 ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీలోని డివిజన్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సెప్టెంబర్‌లో జరిగే ఎన్నికలలో 'ఒన్ కంపెనీ-ఒన్ యూనియన్' నినాదంలో భాగంగా 1104 ఎంప్లాయిస్ యూనియన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాంతీయ అధ్యక్షుడు రామ్మోహన్, కార్యదర్శి శంకర్‌రావు, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులకు ఇళ్ల కోసం వినతి


మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలో వివిధ దినపత్రికలు, చానెళ్లలో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వం ఇళ్లను కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్ర పురపాలక శాఖమంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. బాలానగర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రత్యేకంగా విలేకరుల పరిస్థితిని వివరించటంతో పాటు వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గచ్చిబౌలి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు నిరంతరం వైద్యసేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నెహ్రూనగర్‌కు చెందిన ఎండీ.జాఫర్ (60), రామకృష్ణ నగర్‌కు చెందిన సూర్యబాయి, వెంకటేశ్వరనగర్‌కు చెందిన గిరిజ (23), హాఫీజ్‌పేట్‌కు చెందిన శర్మకు 60వేల చెక్కులను అందజేశారు. టీఆర్ఎస్ నాయకులు నల్లా సంజీవరెడ్డి, నార్నె శ్రీనివాస్, భాస్కర్ రావు, చంద్రకాంత్, బాల్‌రాజ్, రాజేందర్, కాశీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి అదృశ్యం

మియాపూర్: పనికి వెళ్లి తిరిగి రాకుండా ఓ యువతి, ఇంట్లో చెప్పకుండా వెళ్లిన ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. హాఫీజ్‌పేట్‌లో నివాసముంటున్న శారద(20) కేర్ టేకర్‌గా కసరోస్ అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తోంది. పనికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, బంధువులు, స్నేహితుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. తండ్రి జగనాథ్ మంగళవారం మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా దీప్తీ శ్రీనగర్‌లో నివాసముంటున్న గృహిణి సత్యవతి (23) ఇంట్లో ఎవరికి చెప్పాపెట్టకుండా వెళ్లి పోయింది. మళ్లీ తిరిగి రాకపోవడంతో తల్లి అనంతలక్ష్మి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రెండు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కోదండరాంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

మూసాపేట: టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాంపై హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని జేఏసీ నేతలు అన్నారు. మంగళవారం మూసాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ వృత్తిలో ఉన్న కోదండరాం అన్ని సంఘాల ఆమోద యోగ్యంతోనే జేఏసీ చైర్మన్ అయ్యారని, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ ఉద్యమం గల్లీ నుంచి ఢిల్లీ వరకు చేరిందని వారు గుర్తుచేశారు. హోంమంత్రి అసభ్య పదజాలంతో విమర్శించడం తగదన్నారు. నాయకులు విద్యావెంకట్, అంబటి శ్రీనివాస్, ఆర్‌కే దయాసాగర్, రాజేశ్ కన్నా, మధుసాగర్, గౌతం, మురళీ తదితరులు ఉన్నారు.

వైద్య విద్యార్థులందరూ ఒకే గొడుగు కిందకు


ఆరోగ్య కాంగ్రెస్‌లో విద్యార్థుల ఆవిష్కరణలు

కేపీహెచ్‌బికాలనీ: భవిష్యత్తులో విశ్వవ్యాప్తంగా వైద్య, ఆరోగ్యం, ఔషధం విద్యార్థులను ఒకే గొడుకు కిందకు తీసురావడమే లక్ష్యమని ప్రపంచ ఆరోగ్య కాంగ్రెస్ నిర్వాహకులు చెప్పారు. జేఎన్‌టీయూహెచ్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య కాంగ్రెస్-2017 మంగళవారంతో ముగిసింది. వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన వైద్య, ఆరోగ్య, ఔషధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఒక్కచోటకు చేరి వారి ఆలోచనలు, ఆవిష్కరణలను పంచుకున్నారు. ప్రపంచంలోనే మొదటిసారిగా నిర్వహించిన ఆరోగ్య కాంగ్రెస్‌లో ప్రపంచ ఆరోగ్య పరిణామాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వినూత్నమైన పరిశోధనలపై దృష్టిసారించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక రోగాలను నయం చేయడంలో మూలకణాల గుర్తింపుతో పాటు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో పరిశోధనలదే కీలకపాత్రని ప్రముఖ శాస్త్రవేత్త విలియం క్యాస్టో పేర్కొన్నారు. మంగళవారం విద్యార్థుల ఆవిష్కరణలకు సంబంధించిన పలు ప్రదర్శనలు నిర్వహించారు. అందులో భాగంగా రెండు విభిన్న ఔషధానడుమ ప్రభావం, దాని తీవ్రత అనిమియాపై జిడోబుడిన ఔషధ ప్రభావం అనే అంశాలపై పరిశోధన పత్రాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో మిస్ ఇండియా, డెంటల్ సర్జన్ శివాంగితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

మీదిగుంట చెరువు పరిశీలన

మియాపూర్: మియాపూర్ బొల్లారం రోడ్డులోని మీదిగుంట చెరువును కార్పొరేటర్ మేక రమేష్, డీసీ వెంకన్నలు మంగళవారం పరిశీలించారు. చెరువులు కబ్జాలకు గురి కాకుండా చూడాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులను కోరారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు కబ్జాలు కాకుండా ఆ ప్రాంతంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.

వైద్యసేవలు: అల్వాల్, మల్కాజిగిరి, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో బుధవారం గర్భిణుల నమోదు, చికిత్సలు, సాధారణ చికిత్సలు హోమియో వైద్యం నిర్వహిస్తారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

సాక్షి
హైదరాబాద్
బుధవారం | ఆగస్టు | 23 | 2017

మల్కాజిగిరి



పోస్టల్ ఉద్యోగుల నిరసన



మల్కాజిగిరి పోస్టాఫీస్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మల్కాజిగిరి: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ తెలంగాణ సర్కిల్ పిలుపులో భాగంగా మంగళవారం మల్కాజిగిరి ప్రధాన పోస్టాఫీస్ ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి యూనియన్ నాయకులు మసూద్ హుస్సేన్, లక్ష్మినారాయణ, రామ్మోహన్‌లు మాట్లాడుతూ జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్స్) కమిటీ సిఫారసులు అమలు చేయాలన్నారు. ఎనిమిది గంటల డ్యూటీ కల్పించాలని, ఢిల్లీ, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి సమ్మె ప్రారంభమైందని సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు కొనసాగిస్తామన్నారు.కార్యక్రమంలో డాక్‌సేవక్స్ సునీల్, ఇబ్రహీం, వెంకట్, గోపాల్, హరీష్, ముసాల్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, సిద్ధిరాములు పాల్గొన్నారు.

నేడు గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం

గౌతంనగర్: మల్కాజిగిరిలోని ఐసిఐసిఐ బ్యాంక్ సమీపంలో భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు సమితి మల్కాజిగిరి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్ తెలిపారు. సాయంత్రం 4–30 గంటలకు కార్యాలయం ప్రారంభంతో పాటు ఉత్సవాల నిర్వహణ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవత్‌రావులతో పాటు పలువురు సమితి ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్కాజిగిరి భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ నాయకులు, వివిధ పార్టీల నేతలతో పాటు మండప నిర్వాహకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

ఎల్ఈడీ వీధి దీపాలు ప్రారంభం



ఎల్ఈడీ దీపాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా

మౌలాలి: తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా అన్నారు. మంగళవారం మౌలాలిలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆమె ఎల్ఈడీ వీధి దీపాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ లైట్లను వాడడం వలన విద్యుత్ ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో సర్కిల్ విద్యుత్ విభాగం డీఈ.చారి, ఏఈ రేష్మరెడ్డి, వార్డు కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల శ్రమదానం



రోడ్డు మరమ్మతు పనుల్లో పాల్గొన్న నాయకులు

యాప్రాల్: రిసాలబజార్ నుంచి కౌకూర్ వెళ్లే రోడ్డు గుంతలమయమవడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయంపై స్థానిక బీజేపీ నాయకులు జోనల్ కమిషనర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆయన రోడ్డు మరమ్మతులకు ఆదేశించారు. ఇందులో భాగంగా స్థానిక బీజేపీ నాయకులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పనుల్లో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో సందీప్, యశ్వంత్, అనిల్‌సింగ్, అరవింద్, అజయ్, సాజిద్, ఐజాజ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానమే



మాసబ్‌ట్యాంక్: రక్తదానం చేయడం మరొకరికి ప్రాణ దానం చేయడమే అని కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు అన్నారు. యంగ్ డైనమస్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్‌రావునగర్ బచ్‌పన్ స్కూల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్తదానం వల్ల కొందరి ప్రాణాలు నిలబెట్టిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో అఫ్జల్‌గంజ్ సీఐ ప్రవీణ్ కుమార్, డాక్టర్ రెడ్డి, ఆరోహి, రఘు, యంగ్ డైనమస్ క్లబ్ అధ్యక్షులు టి. గిరిధర్ గౌడ్, కార్యదర్శి డాక్టర్ రాజీవ్‌లు పాల్గొన్నారు.

శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

మౌలాలి: ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మౌలాలి డివిజన్ సంతోషిమాతనగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా, సర్కిల్ ఉప కమిషనర్ వేణుగోపాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రతను పాటించాలని, మంచినీరు కాచి తాగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేందర్, ఎంటమాలజీ సిబ్బంది విజయ్‌కుమార్, నాయకులు మాజీ కౌన్సిలర్ అయ్యూబ్ అలీ, మసూద్, జోగు శ్రీనివాస్, ఆసర్ల శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

కార్పొరేటర్ శిరీషారెడ్డి

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ శిరీషారెడ్డి తెలిపారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉత్తంనగర్ కాలనీలో నాలాను పరిశీలించారు. ఈ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ వేయాలని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్ స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఆర్.జితేందర్ రెడ్డి, డీఈ నాగేంద్రకుమార్, ఏఈ శ్రీనివాస్, నాయకులు వెంకన్న, శ్రీరాములు యాదవ్, పి.వి.సత్యనారాయణ, నాగేష్, కాలనీవాసులు రాఘవేంద్రరావు, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తంనగర్ కాలనీలో ఓపెన్‌నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శిరీషారెడ్డి, సర్కిల్ అధికారులు

విద్యార్థి దశ నుంచే రాణించాలి

- లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మన్ డా.సదానందం
- పాఠశాలలో ఇన్వెస్టీచర్ సెమినార్ వేడుకలు

అల్వాల్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే అన్ని రంగాలలో రాణించాలని లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కే. సదానందం అన్నారు. ఓల్డ్ అల్వాల్‌లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ''ఇన్వెస్టీచర్'' సెర్మనీ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదానందం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకుంటే పైకి ఎదగటానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులచే ఎన్నుకోబడిన పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ గ్రూపు లీడర్లకు బ్యాడ్జ్‌లను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షివిలీరాయ్, లక్ష్మిలతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో వేడుకల్లో విద్యార్థులు

బస్‌బే నిర్మాణ పనుల పరిశీలన



మల్కాజ్‌గిరి చౌరస్తాలో బస్‌బే పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్లు శిరీషారెడ్డి, జగదీష్‌గౌడ్


మల్కాజిగిరి: మల్కాజిగిరి చౌరస్తాలో జరుగుతున్న బస్‌బే నిర్మాణ పనులను కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, శిరీషారెడ్డిలు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ సుందరీకరణలో భాగంగా ప్రభుత్వం పలు చౌరస్తాలను అభివృద్ధి చేయడానికి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా మల్కాజిగిరి చౌరస్తాలో బస్‌బే నిర్మాణం జరుగుతున్నదన్నారు. ప్రస్తుతం ఉన్న బస్‌షెల్టర్‌ను వెనుకకు మార్చి ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీసీ వేణుగోపాల్, ఈఈ అనిల్‌రాజ్, డీఈ నాగేంద్ర,ఏఈలు శ్రీనివాస్,దివ్యజ్యోతి, నాయకులు పరశురామిరెడ్డి, జితేందర్‌రెడ్డి, వెంకన్న, సురేష్‌యాదవ్,సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి: డీఈ

మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని పూలపల్లి బాలయ్య కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం సర్కిల్ డీఈ సువర్ణ, ఏఈ సృజనలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పనులను పూర్తి చేయాలన్నారు.

బల్‌రామ్‌నగర్‌లో చోరీ

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ ఠాణా సఫిల్‌గూడ పరిధిలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగులకొట్టి చోరీకి పాల్పడ్డారు. నేరేడ్‌మెట్ సీఐ జగదీష్‌చందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...సఫిల్‌గూడ పరిధిలోని బల్‌రామ్‌నగర్‌లో రిటైర్డ్ ఉద్యోగి చెన్నకేశవులు, రత్నకుమారి దంపతులు నివాసం ఉంటున్నారు. నాలుగు రోజుల క్రితం బంధువులను పరామర్శించేందుకు దంపతులు తెనాలి వెళ్లారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులకొట్టి, బీరువాలోని 6 తులాల బంగారు నగలు, రూ.40వేల నగదుతోపాటు రెండు సెల్‌ఫోన్లను అపహరించుకుపోయారు. మంగళవారం ఉదయం పనిమనిషి ఇంటి తాళం పగులకొట్టిన విషయం గుర్తించి యజమానులకు,పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.



చిందరవందరంగా పడేసిన దుస్తులు

మట్టి గణపతులు మేలు

కార్పొరేటర్ శ్రీదేవి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

నేరేడ్‌మెట్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కటికనేని శ్రీదేవి ఉత్సవ కమిటీలకు సూచించారు. మంగళవారం నేరేడ్‌మెట్ కాలనీవాసులకు ఆమె మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జీకే. హన్మంతరావు, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోసగించిన భార్య, ప్రియుడి బంధువుల అరెస్ట్

మల్కాజిగిరి: భర్తను మోసగించి మరో వివాహం చేసుకున్న భార్య, ఆమె ప్రియుడిని, వారికి సహకరించిన మరో ఇద్దరిని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ జేమ్స్ బాబు కథనం ప్రకారం.. ఉప్పరిగూడకు చెందిన లకన్, భవాని(26) భార్యభర్తలు. వీరికి 2013లో వివాహమైంది. కాగా సీతాఫల్ మండికి చెందిన భవాని బంధువు రాహుల్(24)తో సాన్నిహిత్యం పెంచుకున్నది. గత నెల 28వ తేదీ భవానీ కనిపించకపోవడంతో లకన్ మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈ నెల 20వ తేదీ రాహుల్,భవానీలిద్దరూ యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నారు. వారి వివాహానికి సహకరించిన రాహుల్ తల్లి అనిత, తమ్ముడు వికాస్, రాహుల్, భవానీలను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

భార్యను మోసగించిన కేసులో భర్త అరెస్ట్

మల్కాజిగిరి: భార్యను మోసగించి ప్రియురాలిని వివాహం చేసుకున్న ఘటనలో ఇద్దరిని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు.ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం.. గౌతంనగర్‌కు చెందిన ఓ యువతి (29)కి,తుకారాంగేట్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి వి.సుధాకర్(29) ఇద్దరూ ఒకే చోట పనిచేసే వారు. ఈ క్రమంలో వీరి పరిచయం ప్రేమగా మారింది. వీరి పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో, సుధాకర్ సంవత్సరం క్రితం తుకారాంగేట్‌కు చెందిన నవీన అనే యువతిని వివాహం చేసుకున్నాడు. ఈ నెల 20వతేదీ గౌతంనగర్‌కు చెందిన యువతి అదృశ్యం కావడంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో సుధాకర్, యువతి పెళ్లి చేసుకున్నట్లుగా గుర్తించారు. దీనిపై సుధాకర్ మొదటి భార్య నవీన ఫిర్యాదు చేయడంతో ఇద్దరినీ మంగళవారం అరెస్ట్ చేశారు.

సాక్షి మేడ్చల్

హైదరాబాద్
బుధవారం | ఆగస్టు | 23 | 2017



సాక్షి మీ సేవలో... మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206;

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్యసేవలు

ఘట్‌కేసర్ టౌన్ : ఘట్‌కేసర్ క్లస్టర్ కీసర మండలంలోని రాజీవ్‌గృకల్ప, ఆహ్మద్ గూడలో బుధవారం 104 వైద్యసేవలు అందిం చనున్నట్లు జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం

ఘట్‌కేసర్ : జాతీయ సేవ పథకం ద్వారా విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని పొందడానికి అవకాశం ఉందని రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కోట వెంకటేష్ అన్నారు. మండలంలోని అనురాగ్ విద్యాసంస్థల్లో మంగళవారం నూతన ఎన్‌ఎస్‌ఎస్ విభాగాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాల కంటే సమాజంలోనే ఎక్కువ విజ్ఞానం ఉందన్నారు. సమాజాన్ని దగ్గరగా చూసి అక్కడి సమస్యలపై అవగాహన కల్గించుకోవడానికి ఎన్‌ఎస్‌ఎస్ దోహదపడు తుందన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సమ్ములాల్, అనురాగ్ విద్యాసంస్థల ప్రోగ్రాం అధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్ల ఐక్యత అవసరం

ఘట్‌కేసర్: ఫొటోగ్రాపర్లంతా ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని ఫొటోగ్రాఫర్ల సంఘం మండలాధ్యక్షుడు మీసాల సత్యం అన్నారు. మండలంలోని ఘణాపూర్‌లో మంగళవారం ఫొటో గ్రాఫర్ల మండల సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, వెంకటేష్, ఉదయ్,విజయ్, శేఖర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి, జ్ఞాన్ కుమార్,వినోద్, రవీందర్‌రెడ్డి, రహీం, అరవింద్‌తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ధర్నా పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న తపస్ నాయకులు

మేడ్చల్: సెప్టెంబర్ 1 న ఉపాధ్యాయులు తలపెట్టిన సాముహిక సెలవులు, ధర్నా కార్యక్రమ పోస్టర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నాయకులు మంగళవారం గిర్మాపూర్ పాఠశాలలో విడుదల చేశారు. ధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలని జిల్లా తపస్ అధ్యక్షుడు గడప నవీన్ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

'కాళేశ్వరం'తో చెరువులకు శోభ

శామీర్‌పేట్ : మేడ్చల్‌లోని అన్ని చెరువులు నింపుతామని ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట్‌లోని తుర్కపల్లిలో గల బా లాజీ ఫంక్షన్ హాల్లో మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మేడ్చల్, శామీ ర్‌పేట్ మండల ప్రజాప్రాయ సేకరణకార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమానికి కలెక్టర్ ఎంవీ రెడ్డి, అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కాళేశ్వరం నుంచి శామీర్‌పేట్ పెద్ద చెరువుతో పాటు మిగితా గ్రామాల్లోని అన్ని చెరువులకు నీళ్లఅందించే భాగంలో వచ్చే లాభాలు, సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు సేకరించి నివేదిక తయారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్రంలోని 13 జిల్లాలోని 18.26 లక్షల ఎకరాల భూమిని సాగులోనికి తెచ్చేందుకు గోదావరి, ప్రాణహిత నదుల సంగమం కేంద్రం దిగువన కాళేశ్వరం దగ్గర మేడిగడ్డ గ్రామం వద్ద ఆనకట్టను, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కుఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించేందుకు మేడిగడ్డ, ఎల్లం పల్లి మధ్యలో మరో రెండు ఆనకట్టలను(ఒకటి సుందిళ్ల, మరొకటి





కాళేశ్వరం ప్రాజెక్ట్‌నిర్మాణం పై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న కలెక్టర్ ఎంవీరెడ్డి, మేడ్చల్‌ఎమ్మెల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డి,హాజరైన రైతులు

అన్నారం) వద్ద ఆనకట్టలను నిర్మాణాలు చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాదించామన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం 7 లింకులుగా విభజించామన్నారు. సాగునీటి అవసరాల నిమిత్తం నీటిని మళ్లించడం కొరకు గ్రావిటీ కాలువలు, సొరంగాలు ఎత్తిపోతలు జలాశయాల వ్యవస్థను తగిన సామర్థ్యంతో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థలో వరుసగా 1531 కిలో మీటర్లు, 203 కిలోమీటర్లు, 98 కిలోమీటర్లు పొడవుతో కాలువలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రతిపాదనకు చిన్న చిన్న మార్పులను సూచిస్తూ సంపూర్ణ మద్దతు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్ ఎంవీ రెడ్డి మాట్లాడుతూ రైతుల కష్టనష్టాలను పరిగణలోనికి తీసుకుని రైతులు, మత్స్యకారులు, వివిధ కులాల పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతరలు వారి పూర్తి స్థాయి అభిప్రాయాలు తీసుకుని పూర్తి నివేదిక పంపిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు మద్దతు తెలిపిన శామీర్‌పేట్, మేడ్చల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కార్యక్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎస్‌సీ,కొండపోచమ్మ ప్రాజెక్ట్ ఈఈ వేణు,మండల ప్రతేక అధికారి కౌటిల్యారెడ్డి, ఇరిగేషన్ ఈఈ భీం ప్రసాద్, ఆర్డీఓ హన్మంతరెడ్డి, జేసీ ధర్మారెడ్డి,పంచాయతీ రాజ్ అధికారి సురేశ్‌మోహన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కవిత, ఎంపీపీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, రైతు సేవాసహకార సంఘం చైర్మన్‌వంగపెంటారెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఏడీఏ(వ్యవసాయశాఖ)శోభారాణి,జడ్పీటీసీ బాలేష్, తుర్కపల్లి సర్పంచి నీరుడి క్రిష్ణ, ఎంపీటీసీ జహంగీర్,వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు, రైతుసంఘాల నాయకులు, మత్స్య సంఘం నాయకులు, వివిధ కుల వృత్తుల వారు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవులతోనే మనిషి మనుగడ

ఘట్‌కేసర్‌టౌన్ : మనిషి మనుగడకు అడవులే ప్రధానమని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఓఆర్ఆర్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల పీఏల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంచడానికి ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపడుతోందని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కలను అందజేస్తున్నామని, వాటిని కుటుంబ సభ్యుల్లా పెంచాలని సూచించారు. ఎమ్మెల్యే, మంత్రుల పీఏల ఆధ్వర్యంలో మొక్కలను నాట డం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన



భారీ మొక్కను నాటుతున్న ఎమ్మెల్సీ ప్రభాకర్

కార్యదర్శి కొండల్‌రెడ్డి, కందుల కుమార్‌ముదిరాజ్ మంత్రులు, ఎమ్మెల్యేల పీఏలు సంపత్‌కుమార్, సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజి రెడ్డి, శ్రావణ్, రాఘవేంద్ర, పీఎన్ నాయుడు, ప్రకాష్, వంశీ, రాజేష్, సుభాన్‌రెడ్డి పాల్గొన్నారు.

'మల్లారెడ్డి'లో ఉషారుగా ఫ్రెషర్స్ డే

మేడ్చల్ రూరల్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల 16 వ్యస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డేను మంగళవారం ఘనంగా ని ర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఫ్యాషన్ షో ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి , డీన్ ధనుంజయ, ఆచార్యులు రాజేశ్వరన్, రమణమూర్తి



ఫ్రెషర్స్ డే లో విద్యార్థినుల నృత్యాలు

తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ కోసం ఇంటర్వ్యూ

ఘట్‌కేసర్ టౌన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందే నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శోభ తెలిపారు. పది ఆ పై చదివిన 18–26 సంవత్సరాలలోపు వారు అర్హులని, శిక్షణా కాలంలో ఉచిత వసతితో పాటు, భోజనం, యూనిఫాంలను అందజేస్తారన్నారు.

ఘనంగా కాంగ్రెస్ మండలాద్యక్షుడి జన్మదినం

ఘట్‌కేసర్‌టౌన్: కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ గైడెన్స్ సెంటర్‌లోని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు చాక్‌లెట్లను అంద జేశారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మైనారిటీ సెల్ మండలాధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూమ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎంపాల సుధాక ర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మె రుగు నరేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్, దేవేందర్ ముదిరాజ్, బండ్ల గూ డ నాగేష్‌గౌడ్, నరేందర్ రమేష్, అ క్బర్, అబుబుద్దీన్, బబ్లు పాల్గొన్నారు.



చైల్డ్ గైడెన్స్ సెంటర్‌లో నోట్‌బుక్స్‌ను అందజేస్తున్న మహేష్‌గౌడ్

కనకాచారి వర్ధంతి సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జవహర్‌నగర్ : సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధుడు కామ్రేడ్ కనకాచారి 12వ వర్ధంతి సదస్సును విజయవంతం చేయాలని దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం (పీడీఎం) హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు చంద్రమౌళి కోరారు. ఈ మేరకు జవహర్‌నగర్‌లో కామ్రేడ్ కనకాచారి 12వ వర్ధంతి సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. చంద్రమౌళి మాట్లాడుతూ నేటి ద ళారి పాలకవర్గాలు జాతీయ దురంకారాన్ని, హిందుమతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజాఉద్యమాలపై అనచివేతకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో పీడీఎం ప్రధాన కార్యదర్శి దేవేందర్, కోశాధికారి గణపతి, జిల్లా కమిటీ సభ్యులు బలరాం, పృథ్వీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి హాస్టల్ కార్యక్రమానికి తరలిన నేతలు

ఘట్‌కేసర్ టౌన్: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో నిర్మించనున్న రెడ్డి హాస్టల్ కాంప్లెక్స్‌కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన కార్యక్రమానికి టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోయపల్లి కొండల్‌రెడ్డి, అవుషాపూర్ ఉప సర్పంచ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలోని టీఆర్ఎస్ నాయకుల బృందం మంగళవారం తరలివెళ్లారు. టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, బాల్‌రాజు, నరేందర్‌రెడ్డి తదతరులు సీఎం కేసీఆర్ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్‌లోనే ఉంటా: చిన్నం

కీసర: తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నట్లు యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాగారం గ్రామ పంచాయతీ వార్డుసభ్యుడు చిన్నంరాజుసాయినాథ్‌గౌడ్ తెలిపారు. ఇటీవల సాయినాథ్‌గౌడ్ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో మండల సీనియర్ కాంగ్రెస్ నేత గూడూరు ఆంజనేయులుగౌడ్ మంగళవారం సాయినాథ్‌తో సమావేశమై చర్చించారు.

నిరుద్యోగులకు శిక్షణపై అవగాహన

శామీర్‌పేట్: నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణతో పాటు వారి అనుభవంతో ఉద్యోగాలు ఇచ్చేందుకు అన్ని వర్గాల సంస్థలు కృషి చేయాలని అలియాబాద్ గ్రామసర్పంచి గాదె గౌరికుమారి అన్నారు. మంగళవారం మండలంలోని అలియాబాద్‌లో జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్,మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో అలియాబాద్‌లో నిరుద్యోగులకు శిక్షణ, ఉపాదిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ హృదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సారు.. నా భూమి గుంజుకుంటున్నారు..!



అధికారులను వేడుకుంటున్న అంతమ్మ

శామీర్‌పేట్: 'సారు నా భూమి గుంజుకుంటున్నారు. మా భూములు మాకు ఇప్పించండి సారు' అంటూ తుర్కపల్లికి చెందిన ఓ వృద్ధురాలు కలెక్టర్ ఎం.వీ.రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్దిసుధీర్‌రెడ్డిని వేడుకుంది. వివరాలు...శామీర్‌పేట్ మండలం తుర్కపల్లిలోని బాలాజీ గార్డెన్‌లో మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కాగా కార్యక్రమంలో ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సభికులను కోరారు. దీంతో తుర్కపల్లికి చెందిన బూరుగు అంతమ్మ లేచి మైక్‌వద్దకు చేరుకుని సారు తుర్కపల్లి బొందల గడ్డ పక్కన ఉన్న నా భూమిని గుంజుకుంటున్నారని బోరున విలపించారు. చాలా కాలం నుంచి తాము భూమినే నమ్ముకుని బతుకుతున్నామని.. ఇటీవల గ్రామస్తులు హరితహారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో సభలో ఉన్న తహసీల్దార్ ఆమెను తీసుకెళ్లి భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకుని విచారణ చేస్తున్నారు.

చెక్‌పోస్టును పరిశీలించిన డీసీపీ

ఘట్‌కేసర్ : మండలంలోని కేపాల్ వద్ద పోలీసులు ఏర్పాటుచేసిన చెక్‌పోస్టును మంగళవారం డీసీపీ ఉమామహేశ్వరశర్మ, ఏసీపీ సందీప్‌గోనే సందర్శించారు. కార్యక్రమంలో సీఐ ప్రకాష్,ఎస్సైలు చంద్రశేఖర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న చిన్నారులకు '1098' రక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న జ్యోత్స్న

ఘట్‌కేసర్ టౌన్ : ఆపదలో ఉన్న చిన్నారులను రక్షించడానికి టోల్‌ఫ్రీ నంబర్ 1098కు విధిగా సమాచారం ఇవ్వాలని చైల్డ్‌లైన్ సభ్యులు జ్యోత్స్న, స్వామి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని మండల మహిళ సమాఖ్య భవనంలో గ్రామసమాఖ్యల అధ్యక్షులకు చైల్డ్‌లైన్ సేవలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మటమాట్లాడుతూ ఇంటి నుంచి పారిపోయిన, తప్పిపోయిన, అనాథ పిల్లలు, వదిలి వేయబడిన పిల్లలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు కనిపించిన వెంటనే మాకు సమాచారం అందించాలన్నారు. ప్రమాదాల్లో ఉన్న, ఇబ్బందులు పడుతున్న చిన్నారులను ఇరుగు, పొరుగు వారిచే, బడిలో లైంగిక వేధింపులు, అసభ్య ప్రవర్తన, బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్న విషయాలపై సమాచారం అందిస్తే వారికి సహాయ మందిస్తామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. వివరాలను డాన్ బోస్కో నవజీవన పునరావాస కేంద్రం 040-27035302, 040-27033112, 7331121098 నంబర్లకు తెలియాజేయాలన్నారు. కార్యక్రమంలో ఇంధిర క్రాంతి పథం ఏపీఎం తార్యానాయక్ మండలంలోని గ్రామ సమాఖ్యల అధ్యక్షులు పాల్గొన్నారు.

యోగాలో విద్యార్థుల ప్రతిభ



రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన బాలికలు

మేడ్చల్ : బోడుప్పల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. మేడ్చల్ బాలికోన్నత పాఠశాలకు చెందిన సుచిత్ర బంగారు పథకాన్ని సాధించింది. సుచిత్ర తో పాటు లక్ష్మీ ప్రసన్న, శైలజ, మనీల లు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మేడ్చల్ : మండలంలోని ఘనాపూర్‌లో అస్వస్థతకు గురైన లక్ష్మారెడ్డి ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40 వేల చెక్కును మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంగళవారం తన నివాసంలో బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశం నారాయణగౌడ్ పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పర్యవేక్షణ

శామీర్‌పేట్ : శామీర్‌పేట్ పెద్ద చెరువులో ప్రతి సంవత్సరం నిర్వహించే వి నాయక నిమజ్జనానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని శామీర్‌పేట్ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ అన్నారు. వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పురస్కరించుకుని మంగళవారం శామీర్‌పేట్ పెద్ద చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను ఎంపీపీ పర్యవేక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, సీఐ భాస్కర్‌రెడ్డి, ఆర్అండ్ బీ జేఈ కరుణాకర్, ఆర్ఐ సందీప్‌రెడ్డి, ఏఈ ఇరిగేషన్‌నర్సయ్య, విద్యుత్ ఏఈమోషి తదితరులు పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్లను పంచాయతీ సెక్రెటరీలుగా గుర్తించాలి

జవహర్‌నగర్ : గ్రామ పంచాయతీ ఉద్యోగులను క్రమబద్ధీకరించి అర్హులైన బిల్‌కలెక్టర్లను పంచాయతీ సెక్రెటరీలుగా గుర్తించాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సామునూరు శ్రీధర్‌వర్మ కోరారు. ఈ మేరకు పంచాయతీ ఉద్యోగుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ కేపీ వివేకానందలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీహరి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, హుస్సేన్, రవీందర్‌రెడ్డి, తారకేశ్వరరావు, రవీందర్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

'ఏకపక్షంగా రైతు సమావేశం'

శామీర్‌పేట్ : రైతులకు సరైన సమాచారం అందించకుండా పర్యావరణంపై సమావేశం ఎలా నిర్వహిస్తారని న తెలంగాణ రైతు సంఘం మేడ్చల్‌జిల్లా నాయకులు ప్రశ్నించారు. శామీర్‌పేట్ మండలం తుర్కపల్లిలో నిర్వహించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రజాభిప్రాయం అనే చర్చ విషయం తమకు తెలియకుండా నిర్వహిస్తున్నారని మంగళవారం తెలంగాణ రైతు సంఘం మేడ్చల్‌జిల్లా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు క్రిష్ణమూర్తి, ఏఐవైఎఫ్‌జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మల్లేష్, రైతులు క్రిష్ణ, చంద్రయ్య, దయాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

ఘట్‌కేసర్ : మండలంలోని జోడిమెట్లలో పలు క్రీడల్లో విజేతలుగా నిలిచి షీల్డులను తీసుకువచ్చిన శ్రీసాయి వాణి గ్రామర్ స్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అంజన్‌రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు మంగళవారం అభినందించారు.

డిపోలో కార్మికుల నిరసన దీక్ష

మేడ్చల్ : మేడ్చల్ ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ యూనియన్ కార్మికులు మంగళవారం ఒక రోజు దీక్షలు చేశారు. సిద్దిక్ పాషా,వేణుగోపాల్, నారయణ, హరిశంకర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞాన్'లో వర్కుషాపు

ఘట్‌కేసర్ : మండలంలోని కొండాపూర్ విజ్ఞాన్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వర్కుషాపును నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రావు, హెచ్ఓడీ నర్మద, పీసీబీ ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

కీసర మండల రెడ్డి సంక్షేమ సంఘం అడ్‌హాక్ కమిటీ

కీసర : మండల రెడ్డి సంక్షేమ సంఘం అడ్‌హాక్‌కమిటీని మంగళవారం ఎంపిక చేశారు.స్థానిక జీపీఆర్‌ఫంక్షన్‌హాల్‌లో రెడ్డిసంక్షేమ సంఘం ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అప్పమ్మగారి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా పన్నాల బుచ్చిరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డిలు, కన్వీనర్‌గా రామిడి విజయ్‌రెడ్డి, కోకన్వీనర్లు గా కొండల్‌రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, సభ్యులుగా తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, హ నుమంత్‌రెడ్డి, శివరాంరెడ్డి, మధుసుదన్‌రెడ్డి,రాంరెడ్డి, నరేందర్‌రెడ్డిల ను ఎంపికచేశారు. కాగా అడ్‌హాక్‌కమి టీ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో రెడ్డి సంక్షేమ సంఘాల నూ తన కమిటీలను ఏర్పాటుచేస్తామ న్నారు.

31న గిరిజన సభ వాల్ పోస్టర్ విడుదల

మేడ్చల్ : ఈనెల 31న మేడ్చల్‌లో నిర్వహించే గిరిజన సభ వాల్‌పోస్టర్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి గిరిజన నాయకులతో కలిసి మంగళవారం ఆయన నివాసంలో విడుదల చేశారు. నాయకులు జయరాంనాయక్, రాజునాయక్ చంద్రశేఖర్‌నాయక్, దుర్గాప్రసాద్‌నాయక్ ,ఆకాష్‌నాయక్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.


మట్టి గణపతే మహా గణపతి

మేడ్చల్ : వినాయక నవరాత్రుల సందర్బంగా అందరూ పర్యావరణ హితం కోరి మట్టి గణపతులనే వాడి పూజలు చేయాలని కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్ట్ అధికారి రాధిక అన్నారు. పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పట్టణంలోని ఎల్లమ్మ పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతుల తయారిపై వర్క్ షాపు నిర్వహించారు.

మరిన్ని జోన్ వార్తలు
14, 18 పేజీల్లో

సాక్షి
హైదరాబాద్
బుధవారం | ఆగస్టు | 23 | 2017

కుత్బుల్లాపూర్





నేడు పలు పథకాలపై కలెక్టర్ సమీక్ష

దుండిగల్: కుత్బుల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండల స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.అరుణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి పలు పథకాలపై సమీక్ష నిర్వహించనున్నారని, ముఖ్యంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, స్వచ్ఛ భారత్ మిషన్, హరితహారం, డంపింగ్ యార్డు, వైకుంఠ ధామం అభివృద్ధి పనులపై సమీక్షిస్తారని, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకోం..



ఆటోడ్రైవర్లకు సూచనలు ఇస్తున్న సీఐ రవిచంద్ర

కుత్బుల్లాపూర్: ఆటోవాలాలు ఇష్టానుసారంగా నిబంధనలను అతిక్రమించరాదని పేట్‌బషీరాబాద్ సీఐ రవిచంద్ర అన్నారు. దూలపల్లి ఆటో డ్రైవర్లతో మంగళవారం ట్రాఫిక్ రూల్స్ విషయంపై చర్చించారు. పరిమితికి మించి ఆటోలు ప్రయాణికులను ఎక్కించుకోరాదని, ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రధాన రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డదిడ్డంగా ఆటోలను నిలపరాదని సూచించారు. ఎవరైనా రూల్స్‌ను అతిక్రమిస్తే ఊరుకునే సమస్యే లేదని హెచ్చరించారు. ఎస్సై శ్రీనాథ్, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు..

దుండిగల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా ప్రగతినగర్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ పవిత్ర ఓ ప్రకటనలో తెలిపారు. కోకకోలా కంపెనీ, బౌరంపేట ఇందిరమ్మ కాలనీ, ప్రగతినగర్ కమాన్ నుంచి గండిమైసమ్మ చౌరస్తాకు వెళ్లే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

జగద్గిరిగుట్ట: మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భగత్‌సింగ్‌నగర్, బీఎస్‌నగర్, అంబేడ్కర్ విగ్రహం ప్రాంతం, దుర్గనగర్, చంద్రనగర్, ఓల్డ్ చింతల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

















హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

బ్యాంక్‌ల బంద్‌తో ఇబ్బందులు

దేశ వ్యాప్తంగా ఒక రోజు తలపెట్టిన బ్యాంక్‌ల బంద్‌తో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. కనీసం ఎలక్ట్రానిక్ విధానంలో క్యాష్ డిపాజిట్‌లకు అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు మరింత ఎక్కువయ్యాయి. బంద్ విషయం తెలియక పలువురు బ్యాంక్‌ల వద్ద పడిగాపులు కాశారు. బ్యాంక్‌ల వద్ద నోటీసు బోర్డులో బంద్ సమాచారం లేకపోవడంతో ఖాతాదారులు అయోమయానికి గురయ్యారు. యథా విధిగా ఏటీఎంలు పని చేయకపోవడంతో ఖాతాదారులు మండిపడ్డారు.

- కుత్బుల్లాపూర్



బంద్ విషయం తెలియక టీఎస్ఐఐసీ కాలనీ ఎస్‌బీహెచ్ బ్యాంక్ వద్ద పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులు..



కొంపల్లిలో మూతపడిన ఓ జాతీయ బ్యాంక్



షాపూర్‌నగర్లో పని చేయని ఏటీఎం, క్యాష్ డిపాజిట్ యంత్రాలు



పేట్‌బషీరాబాద్ ఆంధ్రాబ్యాంక్ బ్రాంచ్‌లో పనిచేయని ఏటీఎంలు

మట్టి గణపతులనే పూజించాలి

సుభాష్‌నగర్: వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణానికి మేలు చేయాలని సూరారం నార్త్ సిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కోలా వెంకటేశ్ ముదిరాజ్ అన్నారు. ఈ నెల 25న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మంగళవారం నార్త్ సిటీ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు 400 మట్టి గణపతులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. వినాయక చవితిని పురస్కరించుకుని తమ పాఠశాల తరపున పర్యావరణానికి హానీ కలగని మట్టి విగ్రహాలను అందజేస్తున్నామన్నారు. విగ్రహాల నిమజ్జనాలను చెరువుల్లో కాకుండా వారి వారి ఇళ్ల సమీపంలో ఉన్న చెట్ల వద్ద నిమజ్జనం చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఇలా చేయడం ద్వారా చెరువులు పూడిక ఏర్పడకుండా చెట్టుకు బలం చేకూరుతుందన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

సుభాష్‌నగర్: పేద మున్నూరు కాపు విద్యార్థులకు తమ సంఘం అన్ని విధాలా ఆదుకుంటుందని ప్రొఫెసర్ వెంకట్‌రావు, గంప చంద్రమోహన్ అన్నారు. మంగళవారం సూరారంలోని మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థి ట్రస్ట్ వసతి గృహం వారు నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సగ్గిడి కృష్ణ, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, లక్ష్మణ్, బర్మా ప్రవీణ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి చేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

నాటిన ప్రతి మొక్కకు రక్షణ



మొక్కలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన ముళ్లకంచె

సుభాష్‌నగర్: హరితహారంలో భాగంగా ఇటీవల దూలపల్లి లో మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను కాపాడేందుకు గ్రామ సర్పంచ్ చింతల లక్ష్మి వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. గ్రామంలో కొన్ని మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయగా, మరికొన్నింటిని కాపాడేందుకు ఫాక్స్‌సాగర్, లింగయ్య చెరువుల వద్ద ఏపుగా పెరిగిన ముళ్ల చెట్ల కొమ్మలను తొలగించి నాటిన మొక్కలకు రక్షణ కంచెగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మొక్కలకు రక్షణగా ఉండడమే కాకుండా చెరువుల వద్ద పిచ్చి మొక్కలు తొలగించినట్లవుతోందని సర్పంచ్ చింతల లక్ష్మి తెలిపారు. గ్రామంలో అన్ని ప్రాంతాల్లో ఇదే విధంగా రక్షణ కంచె ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో దొంగతనం

జగద్గిరిగుట్ట: అంగన్‌వాడీ కేంద్రంలో దొంగతనం జరిగిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సోమవారం బాచుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం తాళం పగులగొట్టిన దుండగులు వంట పాత్రలు, కుక్కర్లు, బియ్యం, నూనె పప్పులు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం అంగన్‌వాడీ కార్యకర్త మనిమాల సెంటర్‌కు వచ్చి చూడగా తాళం పగుల గొట్టి ఉండడమే కాక గదిలోని సామాన్లు అన్ని కనిపించలేదు. దీంతో ఆమె బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ ఆగం పాండు, ఈవో మౌలానాలు అంగన్‌వాడీ సెంటర్‌కు చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



అంగన్‌వాడీ కార్యకర్తను వివరాలు అడిగి తెలుసుకున్న సర్పంచ్ ఆగం పాండు

శ్రీనివాస్‌నగర్ నూతన కమిటీ ఎన్నిక



కార్పొరేటర్ జగన్‌ను కలిసిన నూతన కమిటీ సభ్యులు

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్‌నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా టి.భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా మురళీగౌడ్, జాయింట్ సెక్రటరీలుగా ఎం.క్రిష్ణ, ప్రకాశ్, ఉపాధ్యక్షులు ఎన్ .ప్రభాకర్, గోవర్ధన్, ఎస్‌కే ఖయ్యూం, కోశాధికారిగా ఎండీ ఖాలీల్, సలహాదారులుగా రాజలింగం గౌడ్, ఎ.నర్సయ్య, మంగీలాల్, కమిటీ సభ్యులుగా ఎం.జానయ్య, వి.రాజు, టి.క్రిష్ణ, కె. విష్ణు, గోరక్‌ప్రసాద్, హరికిషన్ రాజు, నర్సింగ్‌గౌడ్‌లు ఎన్నియ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ జగన్ కలిశారు.

దుండిగల్ ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం



ఎంపీడీవో అరుణకు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న దుండిగల్ వార్డు సభ్యులు

దుండిగల్: గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు దుండిగల్ ఉప సర్పంచ్ లక్ష్మిబాయి హాజరు కావడం లేదని, నాలుగేళ్లుగా పలు సమావేశాల్లోనూ పాల్గొనడం లేదని వార్డు సభ్యులు ఆరోపించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి, ఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీవో కె.అరుణలను వేర్వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. అభివృద్ధి పనుల్లో పాల్గొనని ఉప సర్పంచ్ లక్ష్మిబాయి పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. గ్రామంలో మొత్తం 16 మంది వార్డు సభ్యులు ఉండగా లక్ష్మిబాయి మినహా మిగతా 15 మంది అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేయడం గమనార్హం.

ఇంగ్లిష్

అనబెల్లీ: క్రియేషన్: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.11.00, రా.7.45; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.11.00, రా.10.35; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.30, మ.2.10, సా.4.55, రా.7.40, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.30, మ.2.25, రా.7.40, 10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.30, మ.2.20, సా.4.40, రా.8.00, 10.00; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.30, రా.8.00; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.20, మ.1.55, సా.5.30, రా.7.25, 9.50; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.45, రా.8.15, 10.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.35, మ.2.05, సా.5.25, రా.7.40, 11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.10, మ.3.05, రా.8.00, 10.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.10.45, మ.1.00, 3.15, సా.5.30, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.10, మ.1.40, సా.5.00, రా.10.50; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.35, 2.45, సా.4.50, రా.7.45, 10.45; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్) ఉ.11.30, సా.6.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, సా.4.30;

హిందీ

బరెల్లీకీ బర్ఫీ:
ఆసియన్ ఎమ్ క్యూబ్ ఉ.11.00, సా.4.50; బిగ్ సినిమాస్ ఉ.10.40, సా.4.40; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.40, మ.3.50, రా.10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.20, సా.4.55, రా.10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.55, రా.7.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, సా.4.55, రా.10.50; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00; ఐనాక్స్ (బంజారా హిల్స్) ఉ.10.40, రా.7.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.55, రా.7.15; మిరాజ్ శాలిని శివాని మ.1.35, రా.10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, మ.2.40, రా.7.55; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ ఉ.11.55, మ.2.40, సా.5.25, రా.10.50; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.11.45, రా.11.00; పద్మావతి సినీప్లెక్స్ ఉ.11.30, మ.2.30; టివోలీ సినిమా ఉ.11.00, సా.4.40;


అనబెల్లీ: క్రియేషన్:
శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15;

సలామ్ జిందగీ:
కుమార్ (కాచిగూడ) ఉ.11.30; యాకుత్ మహల్ 12.00, 3.00, 6.30, 9.30;

పార్టీషన్:1947:
ఆసియన్ సినీస్క్వేర్ సా.5.00, రా.10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.50; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.00; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.25; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.35, రా.8.20; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.30;

ఘర్ దమాస్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) రా.10.20; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.30, 9.30; రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; యాదగిరి 11.30, 2.30, 6.15, 9.15;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:



ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.45, మ.1.40, సా.4.35, రా.7.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.45, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.30, 10.40; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.30, మ.2.00, సా.4.30, రా.10.50; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, సా.4.50, రా.10.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.40; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.00, సా.4.30, రా.10.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.05, రా.7.20, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.30, రా.7.50, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.55, మ.3.40, సా.6.50, రా.10.00; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.4.15, రా.10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.50, సా.4.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ మ.2.15, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.40, రా.7.30, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, సా.4.05, రా.7.20, 10.40; షమ సినిమా (చింతల్) సా.6.00, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) సా.6.15; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.15, రా.9.15;

జురాసిక్ అవతార్:
కుమార్ (కాచిగూడ) మ.2.30, సా.6.15, రా9.15;

జబ్ హ్యారీ మెట్ సెజల్:



బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.4.20; సినీపొలీస్ (అత్తాపూర్) మ.2.10; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.2.05; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.2.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) రా.10.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.05, మ.3.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.30, రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.45; పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.40; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.2.00, రా.7.50;

ముబారకన్:
సినీపొలీస్ (అత్తాపూర్) సా.6.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.4.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) సా.6.00, రా.9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.10; షమ సినిమా (చింతల్) ఉ.11.45, మ.2.45; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.30;

ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అపార అవకాశాలు



మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి



హాజరైన విద్యార్థులు

దుండిగల్: ఐటీ, పారిశ్రామిక రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సియంట్ ఫౌండర్ బి.వి.ఆర్.మోహన్‌రెడ్డి అన్నారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మిట్ మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోహన్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఔత్సాహిక విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవచ్చన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పి.భాస్కరారెడ్డి పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకు అండగా ఉంటా



ఎమ్మెల్సీ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

దుండిగల్: తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని, వారికి ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు తమ స్వలాభాల కోసం పేద ప్రజలతో ఆటలాడుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కాగా డి.పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 168లో 34.24 ఎకరాల విస్తీర్ణంలో 30 సంవత్సరాల క్రితం 600 ప్లాట్లను కొనుగోలు చేశామని, 90 శాతం నిర్మాణాలు పూర్తయ్యాయని, విద్యుత్ కనెక్షన్‌లు, మంచినీటి సదుపాయం, రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు ఉన్నాయని, ఇంటి పన్నులను సైతం చెల్లిస్తున్నామని, అయితే ప్రస్తుతం అది ప్రభుత్వం భూమిగా స్థానిక రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. మిగిలిన పది శాతం ప్లాట్లలో నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని ఎమ్మెల్సీ రాజు దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై ఆయన పైవిధంగా స్పందించారు. గతంలో ప్రజాప్రతినిధులు స్థానికులను తప్పుదోవ పట్టించారని, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటారన్నారు. ఈ విషయాన్ని ఇటీవల మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ప్రత్యేక జీవో తీసుకువచ్చి క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తానన్నారు.

దోమల నివారణపై అవగాహన కార్యక్రమాలు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: 'ఫ్రైడే – డ్రై డే'అన్న నినాదంతో మలేరియా సిబ్బంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వెంకటేశ్వర నగర్ సత్‌జ్ఞాన్ స్కూల్‌లో నార్త్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంతో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రతి ఇంట్లో ఫ్రైడే రోజు నీటి నిల్వలను శుభ్రం చేసుకోవాలని, దీని ద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని తెలిపారు. ఎంటమాలజీ ఏఈ వెంకటేష్, కరస్పాండెంట్ మల్లేషం యాదవ్, వార్డు సభ్యుడు ఇమ్మడి నర్సింహ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లను కలిసిన వెంకటాద్రి నగర్ వాసులు..

కాలనీలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ శాంతిశ్రీలను వెంకటాద్రి నగర్ నూతన సంక్షేమ సంఘం నేతలు కలిసి విన్నవించారు. రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి పైపులైన్లు వేయించాలని కోరారు. కార్యక్రమంలో లింగయ్య, వెంకటేష్, రాజేందర్‌రెడ్డి, లక్ష్మి ఉన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్లు, క్లర్కులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది తమకు వేతనాలను పెంచాలని ఎమ్మెల్యే వివేకానంద్, డీపీఓ సురేష్ మోహన్‌లకు వినతి పత్రాలు అందజేశారు. శ్రీధర్ వర్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓటర్ల నమోదుపై ఇంటింటి సర్వే



ఎస్‌ఆర్‌నాయక్ నగర్‌లో ఇంటింటికి తిరుగుతున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్: ఓటర్‌కార్డు నమోదు, చిరునామా మార్పుల విషయంపై జీహెచ్‌ఎంసీ సర్కిల్ అధికారులు ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టారు. మంగళవారం ఎస్‌ఆర్‌నాయక్ నగర్‌లో బిల్ కలెక్టర్ జంగయ్య ఆధ్వర్యంలో పలు ఓటర్లను జియో ట్యాగింగ్ చేశారు. ఈ విషయంపై సుభాష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుబ్బల లక్ష్మినారాయణ పలు విషయాలపై ఫిర్యాదు చేశారు. గతంలో ఇంటింటికి తిరిగి చాలా ఓటర్లను తొలగించారని, ఈ దఫా అలా కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కోరారు. ఓటర్లు ఉండే ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు కేటాయించరాదని, ఈ విషయంపై తాము గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ల నమోదు, జియో ట్యాగింగ్ చేయాలని కోరారు.

ఆదర్శ్ బ్యాంకు ఖాతాదారులకు ప్రమాద బీమా



చెక్కు అందజేస్తున్న బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బంది

సూరారం: ఆదర్శ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రమాద బీమా సౌకర్యాన్ని ఖాతాదారులకు వర్తింపజేస్తోంది. బ్యాంక్‌లో ఖాతాలతో పాటు రూపే డెబిట్ కార్డు కలిగి ఉన్న వారు ప్రమాదంలో చనిపోతే వారికి ప్రమాదభీమాను అందజేస్తున్నారు. ఎస్‌ఆర్ నగర్ బ్రాంచ్‌లో 2016లో జె.శ్రీనివాస్‌రావు అనే వ్యక్తి ఖాతా ప్రారంభించాడు. అతనికి రూపే డెబిట్ కార్డు కూడా అందించారు. అయితే 2017, మే 10 వ తేదిన శ్రీనివాస్‌రావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రూపే డెబిట్ కార్డు ఉండడంతో ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం రూ. 1 లక్ష ప్రమాద బీమా వర్తింపజేశారు. ఈ క్రమంలో మృతుని భార్య లక్ష్మిప్రసన్నకు మంగళవారం షాపూర్‌నగర్‌లోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్లు రూ.లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ మదన గోపాలస్వామి, డైరెక్లర్లు, బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్నారు.

ఓర్వలేక తప్పుదోవ పట్టిస్తున్నారు..

జగద్గిరిగుట్ట: శ్రీరామ్‌నగర్ బీ శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానాల సంయుక్త కమిటీ అధ్యక్షుడిగా అంజనేయులు యాదవ్ కొనసాగుతారని కమిటీ సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో కమిటీ సభ్యులు పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా బస్తీ, దేవాలయాల అభివృద్ధికి తీవ్రంగా కృషి చేశామన్నారు. బస్తీ అభివృద్ధిని చూసి కొంత మంది ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. శ్రీరామ్‌నగర్ ఏ కమిటీ వారిని బీ కమిటీ వారిగా ప్రకటిస్తున్నారని అన్నారు. నర్రావెంకటేశ్, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్ అనే వ్యక్తులు శ్రీరాంనగర్ బీ కి చెందిన వారు కానే కారని అన్నారు. త్వరలోనే బస్తీ కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి వారిపై పోలీసులకు ,అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

అడ్డా కూలీలపై జీఎస్‌టీ ఎత్తివేయాలి

సూరారం: కూలీలపై జీఎస్‌టీ ప్రభావం పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మాజీ ఇన్‌కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ వి.ప్రసాద్ శాస్త్రి అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్ లోని జీడిమెట్ల హమాలీ కార్మికుల అడ్డా వద్ద ఏఐటియుసి కార్యదర్శి స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అసంఘటిత కార్మికులపై జీఎస్‌టి విధించడం అన్యాయని, వారి నుండి ఎలా వసూలు చేస్తారన్నారు.

సాక్షి ఉప్పల్

హైదరాబాద్

బుధవారం | ఆగస్టు | 23 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

న్యూస్ బాక్స్

బోరు మరమ్మతు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్‌లో మంగళవారం చేపట్టిన బోరు మరమ్మతు పనులను కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పరిశీలించారు. కాలనీలోని బోరు చెడిపోవడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు, స్పందించిన ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతు పనులు చేయించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బుద్వేల్‌కు తరలివెళ్లిన టీఆర్ఎస్ శ్రేణులు

ఏఎస్‌రావునగర్: సంఘ సంస్కర్త రాజ బహద్దూర్ కొత్వాల్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌లో జరిగిన సీఎం కేసీఆర్ సభకు మంగళవారం డివిజన్ నుంచి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున తరలివెళ్లారు. రాధిక చౌరస్తాలో వాహనాలకు కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కాసం మహిపాల్‌రెడ్డి, శేర్‌మణెమ్మ, మణిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, సురేందర్, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

జోనల్ లెవల్ టోర్నమెంట్స్ ప్రారంభం



కుషాయిగూడ: మల్కాజిగిరి–మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కాప్రా, కీసర జోనల్ లెవల్ టోర్నమెంట్ మంగళవారం కుషాయిగూడ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. అండర్ 14, 17 విభాగాల్లో జరిగే ఈ పోటీల్లో 26 పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించి గెలుపొందిన జట్లలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాంరెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జ్యోతి, రమేష్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట నారాయణ, వెంకులు, నాగరాజు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

విజయవంతంగా వన్ కె ఉమెన్ ప్లాంటేషన్



కార్యక్రమంలో వేణుగోపాలచారి, శ్రీనివాస్, పావనీరెడ్డి

ఏఎస్‌రావునగర్: హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎన్ఎస్ఐసీలో నిర్వహించిన వన్ కె ఉమెన్ ప్లాంటేషన్ కమ్ వాక్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ ఎన్ఎస్ఐసీ ప్రాంగణంలో ఔషధ మొక్కలు నాటారు. తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక సలహాదారులు సముద్రాల వేణుగోపాలచారి, ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన వన కే వాక్‌ను కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి ప్రారంభించారు. ఎన్ఎస్ఐసీ నుంచి ఈసీఐఎల్ చౌరస్తా, తిరిగి కమలానగర్ మీదుగా రాధిక చౌరస్తా నుంచి ఎన్ఎస్ఐసీ వరకు కొనసాగింది. ఎన్ఎస్ఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ భోగ విష్ణుమూర్తి మాట్లాడుతూ..ఎన్ఎస్ఐసీ ప్రాంగణంలో ఔషధ మొక్కలు నాటి మంచి ఆక్సిజన్ జోన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. మహిళ సంఘాల ప్రతినిధులు, వార్డు కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఏఎస్‌రావునగర్: గణేష్ ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డివిజన్ అధ్యక్షుడు నితిన్‌కుమార కోరారు. మంగళవారం కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన్‌లో డివిజన్ ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. డివిజన్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ టీకాలు తప్పని సరి



విద్యార్థికి వ్యాక్సిన వేస్తున్న సిబ్బంది



సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్‌లో..

నాచారం: 9 నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ మీజెల్స్, రూబెల్లా టీకాలు వేయించాలని జీహెచ్ఎంసీ కోఆప్షన్ సభ్యురాలు , నాచారం సెయింట్ పీటర్స్ స్కూల్ రెక్టార్ డా. విద్యాస్రవంతి అన్నారు. నాచారంలోని సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు మంగళవారం మీజెల్స్, రూబెల్లా టీకాలు వేయించారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి పల్లవి, ప్రిన్స్‌పల్ సోను ఇరాని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జేజీఆర్ హైస్కూల్‌లో..

బోడుప్పల్: బోడుప్పల్ బృందావన్ కాలనీలోని జేజీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గంగరాజు మాట్లాడుతూ..పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న మీజిల్ (తట్టు) రుబెల్లాను శాశ్వతంగా నిర్మూలించేందుకు ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు.

ఘనంగా వెంకటరామారెడ్డి జయంతి



నివాళులర్పిస్తున్న సుడుగు మహేంద్రారెడ్డి

ఏఎస్‌రావునగర్: ప్రముఖ సంఘ సంస్కర్త రాజ బహద్దూర్ కొత్వాల్ వెంకట రామారెడ్డి జయంతి వేడుకలను మంగళవారం నేతాజీనగర్ చౌరస్తాలో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల్ చిత్ర పటానికి సంస్థ నాయకులు సుడుగు మహేంద్రారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, మధుకర్ రెడ్డి, పీసరి మల్లారెడ్డి, వెంకట్రామిరెడ్డి, మహేందర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్: చిలుకానగర్ చౌరస్తాలో వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గోపు సరస్వతి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గోపు సదానంద్, వార్డు సభ్యులు మోహన్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సత్యరాజ్‌గౌడ్, ప్రసాద్, మహమూద్, సుదాకర్, నర్సింగ్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.



Complete Community



హైలైట్స్...

రైళ్లకు సంబంధించిన ప్రత్యక్ష సమాచారాన్ని అందించే అప్లికేషన్ హైలైట్స్(హైదరాబాద్ లైవ్ ట్రెయిన్ ఎంక్వైయిరీ సిస్టమ్). నగరంలో ఎంఎంటీఎస్ రైలు ఏ స్టేషన్‌కు ఎప్పుడు వస్తుంది? గమ్యస్థానానికి చేరేందుకు ఎంత సమయం పడుతుందో.. కూడా ఇట్టే తెలుసుకునే సదుపాయం దీని సొంతం. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లకు రాకపోకలు సాగించే రైళ్ల వివరాలను సవివరంగా అందించడం దీని ప్రత్యేకత. జనరల్ ఇన్ఫోతో భద్రతకు భరోసానిచ్చే ఈ అప్లికేషన్ తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషలలో వివరాలు తెలుపుతుంది.

ఆప్షన్లివే...

1.ఎంఎంటీఎస్ లైవ్ రన్నింగ్ స్టేటస్..
ఎంఎంటీఎస్ రాకపోకలకు సంబంధించిన లైవ్‌సమాచారం ఇందులో ఉంటుంది. ఎక్కాల్సిన, దిగాల్సిన స్టేషన్ల వివరాల్ని ఎంటర్ చేస్తే చాలు ఎన్ని నిమిషాల్లో రైలొస్తుంది. గమ్యానికి చేరేందుకు ఎంత సమయం పడుతుందో అక్కడ కనిపిస్తుంది. ఎంఎంటీఎస్ రూట్ మ్యాప్, చార్జీలు ఇతర వివరాలు కూడా ఇందులో తెలుసుకోవచ్చు.

2.ఎక్స్‌ప్రెస్/ప్యాసింజర్ లైవ్ స్టేటస్..
నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్లైన సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లకు సంబంధించిన సమస్త సమాచారం ఈ ఆప్షన్‌లో పొందుపరిచారు. ఆయా స్టేషన్ల నుంచి రాకపోకలు సాగించే రైళ్ల వివరాలను.. అవి ఆగే ప్లాట్‌ఫామ్ నెంబర్‌తో సహా ఇందులో ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతాయి.

3.జనరల్ ఇన్ఫో...



రైళ్ల సమాచారం, పోలీస్, ఫైర్, ఆర్పీఎఫ్, జీఆర్పీ, జనరల్ ఇన్ఫర్మేషన్, ఆస్పత్రులు, క్యాబ్స్ ఇలా వివిధ విభాగాలుంటాయి. వాటిపై క్లిక్ చేస్తే చాలు సంబంధిత విభాగానికి ఫోన్ వెళుతుంది.

డౌన్‌లోడ్ ఇలా: గూగుల్ ప్లే స్టోర్‌లో HYLITES అని టైప్ చేస్తే డౌన్‌లోడ్ అవుతుంది.

ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఫోన్ నంబర్లు

ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు: 9490617156
డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కొమురయ్య: 8331013213

ఎస్సైలు

వెంకటేశ్వర్లు (అడ్మిన్): 94906 17457
ఆంజనేయులు (సెక్టార్-1): 94910 39129
స్వామి (సెక్టార్-2): 94910 39098
సుధీర్‌కష్ణ (సెక్టార్-3): 94910 39093
అనంతచారి (సెక్టార్-4): 83329 81143
కష్ణయ్య (సెక్టార్-5): 98660 73000, 8332981137
దేవేందర్ (క్రైం): 83329 82110
పెట్రోలింగ్ మొబైల్ వాహనం-1: 83339 93448
పెట్రోలింగ్ మొబైల్ వాహనం-2: 83339 93449
పెట్రోలింగ్ ఐటీ మొబైల్ వ్యాన్: 83339 93503

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఉప్పల్: శాంతినగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శాంతినగర్, సత్యనగర్, విజయపురి కాలనీ, హనుమసాయినగర్, సూర్యానగర్‌కాలనీల్లో బుధవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. బోడుప్పల్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫీడర్ పరిధిలోని ఉప్పల్ చౌరస్తా నుంచి ఏషియన్ థియేటర్ వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాజు తెలిపారు.



బోరు బావులను మూసేయండి.. చిన్నారులను కాపాడండి

ఉప్పల్: ఈ మధ్య కాలంలో చిన్నారులు బోరు బావుల్లో పడి ప్రాణాలు కోల్పోవడాన్ని గమనించిన చిన్నారులు తమకు తోచిన విధంగా బోరు బావులను మూసేయండి..చిన్నారులకు కాపాడండి అంటూ ఈ విధంగా ప్రచారం చేస్తున్నారు. వలంటరీ ఆర్గనైజేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ ప్రచారానికి పలువురి నుంచి ప్రశంసలు వస్తున్నాయి.

(సురేష్ నాయక్, కాప్రా డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)



మురుగునీరే..మినరల్ వాటర్‌గా..





రామంతాపూర్: రామంతాపూర్‌లోని కేసీఆర్‌నగర్, శ్రీనగర్ కాలనీ, వాసవీనగర్, గోకులేనగర్, వెంకట్ రెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా కొంతమంది అక్రమ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. ఈ ప్లాంట్లన్నీ మురుగు కాలువల పక్కనే ఏర్పాటుచేసి మురుగనీటిని మినరల్ వాటర్‌గా క్యాన్లలో నింపి స్థానిక దుకాణాల్లో విక్రయిస్తు నీటి వ్యాపారం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని అక్రమ నీటి ప్లాంట్లను తొలగించాలి.

– శ్రీనివాస్‌యాదవ్, రామంతాపూర్
(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

కుక్కలు బాబోయ్

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మంగళవారం ఆ కాలనీలో వాచ్‌మెన్‌గా పని చేసే కృష్ణయ్య కుమార్తె పల్లవి రోడ్డుపై నడుచుకుంటూ వస్తుండగా కుక్కలు వెంబడించి గాయపర్చాయి. వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి ఇంజక్షన్ వేయించుకుంది. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి కాపాడాలి.






– సూర్యనారాయణ, శ్రీసాయినగర్ కాలనీ
(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్‌లో గ్రూప్‌లో పోస్టు చేశారు)

పబ్లిక్ డిమాండ్ మా గోడు పట్టదా?







బోడుప్పల్: చెంగిచర్ల ప్రధాన రహదారిలో ఓపెన్ డ్రైనేజీ కాల్వ ఉండటంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. డ్రైనేజీ మురుగుతో దుర్వాసనతోపాటు రోడ్డు పక్కనే ఉండటంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టి కాలనీవాసులకు మురుగు సమస్య లేకుండా చూడాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు.

– శేఖర్‌గుప్తా, చెంగిచర్ల బృందావన్ కాలనీ అధ్యక్షుడు
(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48172 నంబర్‌లో సంప్రదించండి.

హైదరాబాద్ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

ఆర్టీసీ కార్మికుల నిరాహార దీక్ష


నిరాహార దీక్షలో కూర్చున్న కార్మికులు

మేడిపల్లి: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారించడంలో రాష్ట్ర సర్కార్ పూర్తి స్థాయిలో విఫలమైందని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఏనుగు మనోరంజన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో ఎదుట ఒక్క రోజు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మనోరంజన్‌రెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ మాట్లాడుతూ.. 2017 ఏప్రిల్ 1 నుంచి రావాల్సిన పే స్కేల్‌ను వెంటనే అమలుచేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మేడిపల్లి మండల కార్యదర్శి కొప్పు రంగారెడ్డి, ఎంప్లాయిస్ అధ్యక్షుడు కాంతాయ్య, బాలకృష్ణ, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో...

ఏఎస్‌రావునగర్: రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థను ప్రభుత్వంలో వీలినం చేయాలని, ఏప్రిల్ 1 నుంచి రావల్సిన పే స్కేల్‌ను 30 శాతం ఐఆర్‌తో కలిపి ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటీయుసీ) ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో ఎదుట నిరాహారదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షలో యూనియన్ నాయకులు వీఎస్ బోస్, డిపో అధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి, కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రాజేష్, వీఎస్ఎస్. రాజు, దిఎస్. రావు, కొమరయ్య, పాండు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఉప్పల్: చిలుకానగర్ వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వెంకన్న, ఎల్లయ్య, అధ్యక్షుడిగా ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా గోపాల్, హాజి, కార్యదర్శిగా శివ, సహాయ కార్యదర్శిగా సుధాకర్, చిన్నా, నారాయణ, అర్గనైజన్ సెక్రటరీలుగా వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ తదితరులను ఎన్నుకున్నారు.

కృతజ్ఞతలు

హబ్సిగూడ: తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ద్వారా బ్రాహ్మణులకు హెల్త్ స్కీమ్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్‌కు భాగ్యనగర భారతీయ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనివాసాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఒత్తిడులకు లోనయ్యే బ్రాహ్మణుల కోసం రూ.1000 చెల్లిస్తే కుటుంబంలోని నలుగురికి రూ.4లక్షల ఇన్సూరెన్స్‌ను ప్రకటించడం అభినందనీయమన్నారు.

రక్తదానం మరెందరికో ప్రాణదానం



మాసబ్‌ట్యాంక్ : రక్త దానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడమే అని కాచిగూడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చంద్రశేఖర్ రావు అన్నారు. యంగ్ డైనమస్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్‌రావునగర్ బచ్‌పన్ స్కూల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్త దానం మరెందరికో ప్రాణదానం అవుతుందన్నారు. కార్యక్రమంలో అఫ్జల్‌గంజ్ సీఐ ప్రవీణ్ కుమార్, డాక్టర్ రెడ్డి, ఆరోహి, రఘు, యంగ్ డైనమస్ క్లబ్ అధ్యక్షులు టి. గిరిధర్ గౌడ్, కార్యదర్శి డాక్టర్ రాజీవ్‌లు పాల్గొన్నారు.

పరామర్శ


దత్తును పరామర్శిస్తున్న రామారావు

ఏఎస్‌రావునగర్: ఇటీవల అనారోగ్యానికి గురైన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎవిఆర్. దుత్తను మంగళవారం పలువురు నాయకులు పరామర్శించారు. కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు లితిన్‌కుమార్, టీఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి రమేష్‌చారి, మల్క రమాదేవి, వెంకటేశ్వర్లు, కామేశ్వరీ, దశరథ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఒకే కుటుంబం.. ఒకే పోలింగ్ స్టేషన్

ఎలక్షన్ సర్వే ప్రారంభం


ఇంటిటి సర్వే చేస్తున్న బీఎల్‌వోలు

ఉప్పల్: భర్త ఒక పోలింగ్ స్టేషన్ భార్య ఓటు మరో పోలింగ్ స్టేషన్ తల్లిదండ్రులది మరో పోలింగ్‌స్టేషన్ ఇలా ఎన్నికల రోజు కుటుంబంలోని సభ్యులంతా ఒక్కొక్కరు ఒక్కో దిశగా వెళ్తూ మరికొందరు దూరాభారాన్ని భరించలేక ఓటు హక్కు వినియోగించుకోలేక పోయేది. ఇప్పుడు ఇలాంటి ఇబ్బందులకు తావు ఇవ్వకుండా ఒకే కుటుంబం..ఒకే పోలింగ్ స్టేషన్‌లో వచ్చేటట్లు మున్సిపల్ అధికారులు పథకం ప్రకారం సర్వే చేస్తున్నారు. అందులో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలో ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటరు లిస్టులో అనేక రకాల సవరణలు చేయనున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ యాదగిరిరావు తెలిపారు. ఉప్పల్‌లో 190 పోలింగ్ బూతులు, కాప్రా సర్కిల్ పరిధిలో 257 పోలింగ్ బూత్‌ల్లో ఓటరు నమోదు ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 476363 ఓటర్లు ఉన్నారని, 447 మంది ఆపరేటర్లు, బీఎల్‌వోలు, డీఈవోలు, సూపర్‌వైజర్లు ప్రతి ఓటరును కలుస్తారని తెలిపారు. కార్యక్రమలలో పేర్లు, ఇంటి నెంబర్లు సవరణతో పాటు కొత్తగా 18 ఏళ్లు నిండిన వారు కూడా ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేసుకోవచ్చునన్నారు. ఆపరేటర్లు ఇంటి వద్దకే వచ్చి ఓటరు లీస్టు ప్రకారం పరిశీలించి సవరణలు చేస్తారని అందుకు అధికారులతో సహకరించాలని కోరారు. ఒకే కుటుంబం, ఒకే పోలింగ్ స్టేషన్ నిబంధనలతో ఈ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు.

రెడ్డి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి


సభకు వెళ్తున్న భేతి సుభాష్‌రెడ్డి, తదితరులు

హబ్సిగూడ: ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కులస్తుల విద్యార్థులను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించాలని ఉప్పల్ నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బద్వేల్‌లో జరుగుతున్న తెలంగాణ రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలకు రెడ్డి కులస్తులతో కలిసి హబ్సిగూడ నుంచి బయలుదేరి వెళ్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ రెడ్డి కులస్తుల కోసం పది ఎకరాల భూమి, రూ.10 కోట్లు ప్రకటించి నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ పరిణామమన్నారు. మేకల అనలారెడ్డి, నియోజకవర్గ సీనియర్ టీఆర్ఎస్ నాయకులు హన్మంత్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సత్తిరెడ్డి, రఘుపతిరెడ్డి, జంగారెడ్డి, బాల్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

40 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు


ఆపరేషన్లు నిర్వహించుకున్న నిరుపేదలు

ఉప్పల్: వివిధ రకాల కంటి జబ్బులతో బాధపడుతున్న నిరుపేదలకు ఆదివారం చిలుకానగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో గుర్తించిన 40 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేశారు. లయన్స్ క్లబ్ సౌజన్యంతో సాదూరాం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆపరేషన్లు విజయవంతం కావడంతో నిర్వాహకులకు రోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గోపు సరస్వతి మాట్లాడుతూ.. ఈ ఆదివారం కూడా కంటి జబ్బులకు ఉచిత వైద్య శిబిరం ద్వారా మందులు అందజేస్తామని అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. సదానంద్, భాస్కర్‌రెడ్డి, మోహన్, సత్యరాజ్‌గౌడ్, భాస్కర్, సుధాకర్ పాల్గొన్నారు.

రాహెల్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ విజేతలు వీరే


రామకృష్ణారావు చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న విజేతలు

ఏఎస్‌రావునగర్: రాహెల్ ఓపెన్ టెన్నిస్ అండర్ 10 విభాగంలో విజేత అనన్య వారణాసి విజయం సాధించింది. అణుపురం గ్రౌండ్‌లో అణుపురం టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన టోర్నమెంట్‌లో అండర్ 10 విభాగంలో అనన్య వారణాసి విన్నర్‌గా, కృతిక రన్నర్‌గా నిలిచారు. అండర్ 12 విభాగంలో సుస్మీతరెడ్డి విన్నర్‌గా, మోనిషా రన్నర్, అండర్ 14 విభాగంలో సంజన విన్నర్‌గా శ్రేయ రన్నర్‌గా నిలిచారు. విజేతలకు రంగారెడ్డి జిల్లా బాల్ బ్యాండ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణారావు చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. వీరిలో అనన్య ఆర్ఆర్‌సీలోని ది స్కూల్ ఆఫ్ పవర్ టెన్నిస్‌లో శిక్షణ పొందుతుంది.

రోడ్డు పనులు ప్రారంభం


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్


ఏఎస్‌రావునగర్: కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా–నేతాజీనగర్, కాప్రా చెరువు మధ్య బీటీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించారు. గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని పూర్తిగా పాడైన రోడ్లుతో పాటు పలు ప్రాంతాల్లో కొత్త రోడ్లు వేస్తున్నట్లు స్వర్ణరాజ్ తెలిపారు. ప్రధాన రహదారుల్లో విద్యుత్ దీపాలు, చెరువు ప్రాంగణంలో బారికేడ్లు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

నియామకం


భాస్కర్‌ను సన్మానిస్తున్న అశోక్‌నగర్ కాలనీవాసులు

మల్లాపూర్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమతి మల్లాపూర్ కన్వీనర్‌గా కటార్ల భాస్కర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ..ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరిపే విధంగా మండప నిర్వాహకులకు త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌గౌడ్, అంజి, జావిద్, శేఖర్, శంకర్‌పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న సిల్క్ అండ్ కాటన్ ఎగ్జిబిషన్


సందర్శకులతో కిటకిటలాడుతున్న ఎగ్జిబిషన్

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సిల్క్ అండ్ కాటన్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ సందర్శకులతో కిటకిటలాడుతుంది. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు అక్బర్ మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్‌లో ఉప్పాడ, చందేరి సిల్క్ శారీస్, కలమ్‌కారి, వెంకటగిరి సిల్క్ శారీస్, రాజస్థాన్ కాటన్ శారీస్, డిజైనర్ సూట్స్, డిజైనర్ బ్లౌజస్, డిజైనర్ టాప్స్, జైపూర్ బెడ్ షీట్స్, జైపూర్ లాక్ బ్యాంగిల్స్ తదితర వస్తువులు సరసమైన ధరలకు లభిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని వివరించారు.